

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM





శ్రీహరికోట నుంచి నింగికి దూసుకెళుతున్న పిఎస్ఎల్వి సి-57 రాకెట్

రోదసిలో కొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో

విజయవంతంగా స్థిర కక్ష్యలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్వి సి-57 రాకెట్

చంద్రుడిని చుట్టేసి, సూర్యుడిని పలుకరిస్తున్న భారత్ అంతరిక్ష విజయపరంపర

ఇక 125 రోజుల ప్రయాణం: ఇస్రో చైర్మన్ సోమనాథ్

దేశమంతా వెల్లిరిసిన ఆనందోత్సాహాలు

# 'ఆదిత్య' సక్సెస్



షార్‌లో ఆదిత్య ఎల్1 విజయం అనంతరం మాట్లాడుతున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులు రెడ్డి / శ్రీహరికోట**

టిక్ టిక్ టిక్.. ఈ సారి 63 నిమిషాలకు పైగా పిఎస్ఎల్వి సి-57 రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లడానికి సమయం పట్టింది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 59వ ప్రయోగం. గతంలో ఎప్పుడూ ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఈ రాకెట్ ఇంత సమయం తీసుకోలేదు. అంతరిక్షంలోకి ఒక ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడం ఇంత సుదీర్ఘ సమయం తీసుకోవడం ఈ సారి విశేషం. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం ఉదయం 11.50 గంటలకు సూర్య కిరణాలతో ఎండ మండుతున్న సమయాన సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. 1475 కిలోల బరువు ఉన్న ఆదిత్య ఎల్1లో ఏడు అత్యంత ఆధునిక శక్తివంతమైన ఉపకరణాలు ఉన్నాయి. ఈ ఉపకరణాల బరువు 244 కిలోలు. సూర్యుడిపై పరిశోధనల కోసం మొట్టమొదటిసారి ఇస్రో ఆదిత్య ఎల్1ను ప్రయోగించింది. ఇప్పటికి మంగళయాన్, చంద్రయాన్‌లతో ఘన విజయాలు సాధించిన మన శాస్త్రవేత్తలు ముచ్చటగా మూడో గ్రహంపై పరిశోధన చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి సి57 పేరుతో నిర్మించిన రాకెట్ ద్వారా ఆదిత్య ఎల్1ను భూమికి దగ్గర దూరం 235 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 19 వేల 530 కిలోమీటర్ల దూరంలోని దీర్ఘ వృత్తాకార కక్ష్యలో 63 నిమిషాల 60 సెకన్ల వ్యవధిలో ప్రవేశపెట్టారు. ఇక అక్కడి నుంచి రెండు మూడు రైజింగ్ ఆపరేషన్ల ద్వారా సూర్యుడి వైపు ఆదిత్య ఎల్1ను మళ్లిస్తారు. సెకనుకు11 కిలోమీటర్ల వేగంతో భూమికి 15లక్షల కిలోమీటర్ల ≫2

## 'ఒకే ఎన్నిక' కమిటీలో 8 మంది



**చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్**

**సభ్యులలో అమిత్‌షా, అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, ఎన్‌కె సింగ్, హారీష్ సాల్వే, సుభాష్ కాశ్యప్, సంజయ్ కొఠారి,**

**ప్రభుత్వానికి సత్వర నివేదిక ఇచ్చే అవకాశం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కింద ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకునేందుకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటుచేసిన ఎన్డీయే కూటమి ఇపుడు సాధ్యాసాధ్యాల మదింపుకోసం ఏర్పాటుచేసిన కమిటీలో సభ్యులనుకూడాప్రకటించింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా వ్యవహారిస్తారు. కాగా కమిటీలో ఎనిమిదిమందిని నియమించారు. కేంద్ర హోంమంత్రి ఆధిర్‌రంజన్‌షా, లోక్‌సభప్రతిపక్షనాయకుడు ఆదిర్‌రంజన్‌చౌదరి, మాజీ కేంద్ర మంత్రి గులాంనబీ ఆజాద్, ఎన్‌కెసింగ్; న్యాయనిపుణుడు హారీశ్‌సాల్వే, సుభాష్;సంజయ్‌కొఠారిలు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ నివేదికను పార్లమెంటు ప్రత్యేక స మావేశాలలోపు ఇవ్వాలా లేక సమగ్ర పరిశీలన, అధ్యయనం తర్వాత ఇవ్వాలా అన్నది నిర్ధారణకాలేదు. కమిటీ నివేదిక అందించేందుకు నిర్దిష్టమైన గడువు తేదీని కూడా ఏదీ ప్రకటించలేదు. అయితే ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు మాత్రం వన్‌నేషన్; వన్‌ఎలక్షన్ బిల్లుప్రవేశపెట్టేందుకేనని ప్రతిపక్షాలు విమర్శలుచేస్తున్నాయి. కాగా కేంద్రం ఏర్పాటుచేసిన ఈకమిటీ ఏకకాలంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన రాజ్యాంగసవరణలపైనా కేంద్రానికి సిఫారసులుచేస్తుంది. అయితే ఈసవరణలు రాష్ట్రాల ఆమోదం కూడా పొందాల్సి ఉంటుంది. కమిటీ వెంటనే రంగంలోకి దిగిపరిశీలనచేస్తుందని, ప్రభుత్వానికి సాధ్యమైనంత సత్వరనివేదిక అందిస్తుందని చెపుతున్నారు. కమిటీలో విభిన్నరంగాలవారున్నారు. రాజకీయ నేతలే కాకుండా ఆర్థికసంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కెసింగ్; మాజీ లోక్‌సభ సెక్రటరీ జనరల్ సుభాష్ సికశ్యప్, మాజీ సివిసి సంజయ్‌కొఠారిలుకూడా ఉన్నారు. ఈకమిటీలో లోక్‌సభాపక్షనేత ఉన్నం ≫2

# నదుల అనుసంధానమే లక్ష్యం



● గోదావరి-కృష్ణ-పెన్నా నదుల కలయికపై కీలక చర్యలు ● అన్ని ప్రాంతాల్లో సాగులోకి ఆయకట్టు ● సీమప్రాంత ఇరిగేషన్ ప్రాజెక్టులు ముమ్మరం: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు2, ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి-,కృష్ణా-పెన్నా నదులను అనుసంధానం ప్రతిపాదనపై ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్ర సాగు,మంచినీటి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం కార్యచరణ చేపడుతుంది.ఇప్పటి వరకు జరిగిన పూర్వరంగంపై సిఎం జగన్ అధికారులనుంచి నివేదికలను అందించాలని ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో విస్తారంగా ఆయకట్టు సాగులోకి రావాలన్నదే ప్రభుత్వ కీలక లక్ష్యం.ఆ దిశలోనే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని భావిస్తోంది.ఇందులో భాగంగా నదుల అనుసంధానంపై వచ్చిన ప్రతిపాదనలను ప్రణాళికాయుతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే దిశలో కార్యాచరణను రూపొందించింది. కొన్ని సాగునీటి ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కార్యాచరణ అమలులో ఉంది. ఆ విషయంలో పనులు అత్యంత వేగవంతంగా జరగాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తుంది.ఆ దిశలో పనులు సత్వరంజరగాలని సిఎం జగన్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు.2025 నాటికి అందుబాటులోకి వచ్చే విధంగా పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.గోదావరి,కృష్ణా నదుల అనుసంధానం మాదిరిగానే ఇతర నదులు అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరి నది మిగుల జలాలు వృధా సముద్రంలో కలిసిపోకుండా సద్వినియోగం చేసుకునే క్రమంలో కృష్ణా,పెన్నా నదులతో గోదారమ్మను అనుసంధానం చేయాలనే ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంది.ఈ ప్రతిపాదన ద్వారా గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సాగు,మంచినీటి కరువు ఏరుగని ప్రాంతంగా చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కార్యరంగం సిద్ధం చేసారు,.ప్రభుత్వ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాల్లో ఏటువంటి పోరపాట్లుకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఎపి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఆదేశించారు.

పలుఅంశాలపై మార్గదర్శకాలు జారీచేసారు. ఆయా అభివృద్ధి సంక్షేమ పనులు,సాగునీటి ప్రాజెక్టులు తదితర కీలకంశాలపై ఆయన అధికారులనుంచి సమాచారాన్ని స్వీకరించారు.అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులనుచూసి విపక్షనేత చంద్రబాబు ఓర్వలేక పోతున్నారన్నారు. అటువంటి వారు సంక్షేమ పథకాల విషయంలో ఎటువంటి చిన్న పోరపాటు జరిగినా, అవినీతి, అన్యాయం జరిగిపోయిందంటూ అనేక విధాలుగా మాట్లాడి విషప్రచారం చేస్తారన్నారు. వ్యవసాయం తదితరంశాలపై అధికారులకు సూచనలను ఇస్తూ పురుగు మందులు, ఎరువులు సరఫరా, దుకాణాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్వాలిటీ పరీక్షలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం అమలు చేసే పథకాలన్ని ప్రజలకు అందుబాటులోకి రావాలన్నారు. వాటి ప్రయోజనం వారికి అందాలన్నారు. ప్రభుత్వమిచ్చిన వాగ్దానాన్ని అధికారులు అమలు చేయటమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చి తిరిగి అధికారంలోకి రావటమే ఒర మైలురాయిగా నిలవాలన్నారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నేరవేరాలంటే ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన వాగ్దానాలన్ని నేరవేరాలన్నారు. నిధుల వినియోగం ప్రణాళికాబద్దంగా జరగాలన్నారు.ప్రతి పథకం విజయవంతంగా అమలు కావటానికి వీలుగా నిధులు వెచ్చించాలన్నారు. అందుకు అనుగుణంగా నిధులు సంతృప్తికరంగా సమకూర్చుకోవాలన్నారు. నిధులను ఇక్కడ కొంత అక్కడ కొంత వ్యయం ≫2

## ముగ్గురు టీచర్లకు జాతీయ అవార్డులు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఉత్తమ టీచర్లుగా అవార్డులు లభించాయి.కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఈ ఏడాది దేశవ్యాప్తంగా 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన అయిదుగురు ఉపాధ్యాయులున్నారు.వారిలో ఏపీకి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు అవార్డులు లభించాయి. విశాఖపట్టణంలోని శివాజీపాలెం జీవీఎంసీ స్కూల్‌కు చెందిన మురహరరావు ఉమాగాంధీ,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొండాయపాలెం మున్సిపల్ స్కూల్‌కు చెందిన మేకల భాస్కరరావు,అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాసాపేట ఎస్ఆర్ఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన శెట్టెం ఆంజనేయులున్నారు.ఉత్తమ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం రూ.50వేల నగదు. జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేస్తోంది.ఈ నెల 5వ తేదిన న్యూఢిల్లీలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన చేతుల మీదుగా పురస్కారాలను అందిస్తారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకొనున్న ముగ్గురు ఉపాధ్యాయులు తమ ప్రతిభను గుర్తింపునిచ్చిన కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు ధన్యవాదాలు తెలిపారు. బోధనా విధానాల్లో తాము సృజనాత్మక విధానాలను అమలు చేస్తున్నామన్నారు.ఇందుకు తగిన గుర్తింపు ఇప్పుడు లభించిందన్నారు.

లండన్ వెళ్లిన సిఎం జగన్ 6లో

# రాజకీయ గాలి మారింది



## ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం

## 'యువగళం' గ్రాండ్ సక్సెస్: చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ గాలి మారిందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి గెలుపు ఖాయమని.. జగన్ పనైపోయిందని ఇంక ఇంటికేనని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జోస్యం చెప్పారు. జిల్లా కేంద్రమైన కాకినాడలోతెలుగుదేశం పార్టీ జోన్-2 సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సభకు హాజరైన ప్రతినిధులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా అనూహ్య స్పందన వస్తుందన్నారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బ్రహ్మాండంగా విజయవంతం అయ్యాయని తెలిపారు.

ఏ ఎన్నికలుజరిగినా టిడిపి అభ్యర్థులే గెలుస్తున్నారన్నారు. 108 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు మనమే గెలిచామన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లోకూడా టిడిపి గెలించిందన్నారు. 30ఏళ్ల నుంచి గెలవని చోట కూడా గెలిచిందన్నారు. ప్రజల్లో మార్పు ప్రారంభం అయ్యిందన్నారు. టిడిపి జైత్రయాత్ర మొదలైందన్నారు. దళితులు, బీసీలు పెద్దఎత్తున మనకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రాజకీయ గాలి ఏ విధంగా ఉందో రాష్ట్రంలో స్పష్టంగా అర్థం అవుతోందన్నారు. టిడిపివిజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. మనకు 23 సీట్లు వస్తే హేళన చేశారన్నారు. ఇప్పుడు దేవుడి స్క్రిప్ట్ మారిందన్నారు. రేపు ఏ ఎన్నికలు పెట్టినా గెలిచేది టిడిపియే నన్నారు. రాష్ట్రాన్ని రివర్స్‌లో నడిపించి సర్వనాశం చేశారన్నారు. రాష్ట్రంలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు, ఎవరూ సంతోషంగా లేరన్నారు. నా రాజకీయ జీవితంలో ఇంత నీచమైన పాలన ఎప్పుడూచూడలేదన్నారు. రాష్ట్రంలో నిత్యావసరాలు మండిపోతున్నాయని, కంది పప్పు కిలో రూ.200 అయ్యిందని, ఇసుక, మద్యం, విద్యుత్ చార్జీలతో ప్రజల రక్తాన్ని తాగుతున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ≫2



శనివారం తిరుమల వైంకుంఠం క్యూకాంప్లెక్స్‌లో భక్తుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న చైర్మన్ కరుణాకర్ రెడ్డి

# తిరుమల సౌకర్యాలలో కొత్త సంస్కరణలు


### సామాన్య భక్తునిలా ఆకస్మిక తనిఖీలు జరిపిన చైర్మన్ భూమన

### యాత్రికులకు ఎలాంటి సమస్యలు రానివ్వమని హామీ

**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో నిరీక్షించే భక్తులకు సమయానికి అన్నప్రసాదాలు అందడంలేదనే,పాలు,తాగునీరు ఇవ్వడంలేదనే గత కొంతకాలంగా వస్తున్న ఫిర్యాదులపై టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సామాన్యభక్తుడిలా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కంపార్టుమెంట్లలో వేచివున్న భక్తులతో ఆప్యాయంగా పలకరించి మాటామాటా కలిపి వారి నుంచి సౌకర్యాల కల్పన, సదుపాయాలపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు. టిటిడి చైర్మన్‌గా రెండవసారి బాధ్యతలు చేపట్టిన భూమన కరుణాకర్‌రెడ్డి సామాన్యభక్తులకే నా ప్రాధాన్యం అనే హామీని అక్షరాలా నిజంచేసేలా శనివారం రాత్రి తిరుమలలో వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోనికి ప్రవేశించారు. అక్కడ ఎలాంటి సిఫార్సులు, టోకెన్లులేకుండా తిరుమలేశుని దర్శనానికి వచ్చిన సామాన్యభక్తులు వేచివుండే కంపార్టుమెంట్లలో భక్తులతో మాట్లాడారు. ఎన్ని గంటలకు కంపార్టుమెంట్లకు వచ్చారు? అప్పటి నుంచి వారికి అందుతున్న ఆహారం, తాగునీరు కాఫీ,టీ వంటి సకాలంలో ఇచ్చారా, లేదా అని ఆరాతీశారు. అన్నప్రసాదాలను భక్తులకు సరిపోయేంత అందించాలని సిబ్బందికి సూచించారు. శనివారంకావడం రద్దీపెరగడంతో సామాన్య భక్తుడిలా చైర్మన్ స్వయంగా రంగంలోకి దిగడంతో అధికారులు ఆశ్చర్యపోయారు. ≫2

# 100 మీటర్లు నడిచిన ప్రజ్ఞాన్

## చంద్రునిపై ముందుకు సాగుతున్న రోవర్




**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** చంద్రయాన్-3లోని ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు తమ అద్భుత పనితీరును కనబరుస్తూనే ఉన్నాయి. ల్యాండర్ నుంచి రోవర్ దిగిన తర్వాత దాని అడుగులు నిదానంగా పడినప్పటికీ ఇప్పటికి 100 మీటర్ల దూరం ప్రయాణించినట్లు శనివారం ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. రోవర్ ఏ విధంగా ఎక్కడెక్కడ తిరిగిందన్నది కూడా ఫొటో రూపంలో విడుదల చేశారు. ప్రజ్ఞాన్ రోవర్ మరో మూడురోజుల పాటు జాబిల్లి మీద పరిశోధనలు చేసే అవకాశం ఉంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దీని గురించి మాట్లాడుతూ ఒక లూనార్ డే పూర్తయిన తర్వాత తాము విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను పనిచేయకుండా ఆదేశిస్తామని చెప్పారు. చంద్రుడిపై మళ్లీ సూర్య కిరణాలు వచ్చిన తర్వాత కూడా రోవర్, ల్యాండర్‌లు పనిచేసినట్లయితే అది ఇస్రోకు బోనస్ అవుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఎందుకంటే 14 రోజుల చీకటి తర్వాత అక్కడ మళ్లీ వెలుగు రావడం ఖాయం. అయితే అప్పటిదాకా పనిచేయకుండా ఉన్న ఈరెండు ఆతర్వాత పనిచేయడం అసాధ్యంగా పేర్కొంటున్నారు.

వర్షంతో భారత్-పాక్ మ్యాచ్ రద్దు 6లో



ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న సిఎం వైఎస్ జగన్

# తండ్రికి తనయుడి నివాళులు

**వేంపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** ఇడుపులపాయలోని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం నివాళులర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా మధ్యాహ్నం సమయంలో వైఎస్ఆర్ ఘాట్ వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి సిఎం చేరుకున్నారు. సిఎం సతీమణి వైఎస్ భారతి, తల్లి విజయమ్మ, తదితరులు వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ప్రార్థనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖనం, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, సుధీర్‌బాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుధ, జెడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఏపీఎస్ఆర్‌టిసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఐరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మన్ పి.శివప్రసాద్‌రెడ్డి, తదితరులు వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. జిల్లా కలెక్టరు వి.విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్, జేసీ గణేష్‌కుమార్, ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ట్రైనీ కలెక్టరు మౌర్య భరద్వాజ్, ఆర్డీవో వెంకటేశులు, డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కమిటీలో 8 మంది

≫ దున కాంగ్రెస్ పార్టీ తన మిత్రుల పార్టీలతో సంప్రదింపులు జరిపి ఆ తర్వాతనే అధ్యయనంలో పాల్గొంటుందని తేల్చారు. కేవలం పార్లమెంటు, అసెంబ్లీఎన్నికలే కాకుండా మున్సిపాలిటీలు, పంచాయితీల ఎన్నికలు కూడా ఏకకాలంలో నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలపై పరిశీలనచేస్తుందని గజిట్‌నోటిఫికేషన్‌లో వెల్లడి అయింది. హంగ్ సభ ఉన్నా, అవిశ్వాస తీర్మానం నడిపినా, పార్టీలు ఫిరాయించినా ఇలాంటి సంఘటనలకు ఆస్కారం ఉన్నా ఏకకాలం ఎన్నికలకు వీటిని రద్దుచేయవచ్చా అన్నది కూడా పరిశీలనచేస్తున్నారు. అంతేకాకుండా మొత్తం అన్ని ఎన్నికలకు కలిపి ఒకే ఓటరు గుర్తింపుకార్డు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. 1967వరకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించారు. నాలుగుపర్యాయాలు ఇలాగే ఎన్నికలు జరిగాయి. కొన్ని అసెంబ్లీలు ముందస్తుగా 1968-69లో రద్దుకావడంతో వేరువేరు ఎన్నికలు అనివార్యం అయ్యాయి. లోక్‌సభ కూడా మొదటిసారిగా 1970లో రద్దయి మధ్యంతర ఎన్నికలకు వచ్చింది. 1971లో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అన్న విధానంపై కమ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యదర్శి స్పందిస్తూ బిజెపికిఒకే దేశం ఒకే రాజకీయ పార్టీ అన్న ఆసక్తితో తహతహలాడుతోందని, ప్రతిపక్షం ఒకే వేదికపైకి ఇండియా బ్యానర్‌కిందకు రావడంతో ఆపార్టీకి కలవరంమొదలయిందని పేర్కొన్నారు.

# నదుల అనుసంధానమే లక్ష్యం

≫ దేయటం వలన ప్రయోజనం ఉండదన్నారు. ప్రభుత్వ ప్రణాళిక ఖచ్చితంగా అధికారుల వద్ద ఉండాలంటున్నామన్నారు. ఎందుకంటున్నామంటే, ప్రజల మధ్య తిరిగి వారి విజ్ఞప్తులకు అనుగుణంగా ప్రణాళిక రచన జరిగిందన్నారు. ప్రణాళికలోని ప్రతి వాగ్దానం వెనుక క్షేత్రస్థాయిలో స్వయం పరిశీలనతో రూపొందించిందన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రతి సంక్షేమ పథకం అమలుకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. తనకు జిల్లా కలెక్టరులే రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఏ అభివృద్ధి కార్యక్రమైనా విజయవంతం కావాలంటే గ్రాస్‌రూట్ లెవెల్‌లో ఆ పథకం సక్రమంగా అమలు కావాలన్నారు. ఆ దిశలో కలెక్టర్లు ఆలోచన సాగాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి సంబంధించి తక్షణ పరిష్కారానికి ఆయా జిల్లా కలెక్టరులకు రూ.కోటిని కేటాయించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఏ పనిచేపట్టినా అది ప్రయోజనకరంగా సాగాలన్నారు. అందుకు అధికారులు బాధ్యతగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. మంత్రులు తమశాఖలో పరిధిలో ఏమీ జరుగుతుంది. అధికారుల వ్యవహార సరళి, ఆయా పథకాల అమలుపై సమగ్ర అవగాహన కలిగివుండాలని ఆదేశించారు. అధికారులు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరువస్తుందని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. ఆ ప్రభుత్వం రూ.వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టిందన్నారు. తద్వారా ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను అధిగమించడం అత్యవసరమన్నారు. ఆ దిశలో గత కొన్నినెలలుగా దృష్టి పెట్టామన్నారు. అధికారులు అనవసర వ్యయాన్ని తగ్గించడానికి అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువగా నిధులు తెచ్చుకోవాలన్నారు. అందుకోసం ఢిల్లీలోని అధికారుల సేవలను వినియోగించేకోవాలన్నారు. తమ ప్రభుత్వం ఏమి చేసినా ప్రజలకు సంతృప్తకరమైన స్థాయిలో చేస్తుందనేది నిర్వివాదాంశం కావాలన్నారు. సంతృప్తస్థాయిలో ప్రభుత్వ విధానాలను అమలు చేయాల్సి వుందన్నారు.

# 'ఆదిత్య' సక్సెస్

≫ దూరంలో ఉన్న భూమి, సూర్యుడి మధ్య లోని లాగ్రాంజ్-1పాయింట్ వద్ద హాలో కక్ష్యలో ఆదిత్య ఎల్1ను చేరుస్తారు. ఇందుకు 125 రోజులు అవసరమవుతుందని ప్రయోగ విజయానంతరం ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి అంతరిక్షంలోని నిర్దేశిత కక్ష్యలో క్షేమంగా ఆదిత్య ఎల్1 చేరిందని, ఇది తమకు ఒక ప్రత్యేకమైన ప్రయోగమని ఆయన చెప్పారు. శ్రీహరికోటలో శనివారం మధ్యాహ్నం ఆదిత్య ఎల్1 విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలో విడిపోయిన తర్వాత మిషన్ కంట్రోల్ సెంటర్‌లోని శాస్త్రవేత్తలు చప్పట్లతో మోతమోగించారు. అసలు మొదటి, రెండవ, మూడవ దశలు విడిపోయినప్పుడు కూడా ఈ సారి జయజయధ్వానాలు వినిపించాయి. చంద్రయాన్ ప్రపంచ రికార్డు తర్వాత సూర్య పరిశోధనల కోసం చేసిన ఈ ప్రయోగం ప్రాథమికంగా విజయవంతం కావడంతో శాస్త్రవేత్తల ఆనందానికి హద్దుల్లేకుండాపోయాయి. సోమనాథ్‌ను కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ వెన్నుతట్టి అభినందించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు ఎఎస్ కిరణ్‌కుమార్, కె.రాధాకృష్ణన్, ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు అక్కడే ఉండి ప్రయోగాన్ని వీక్షించారు.

**నాలుగో దశ ఉత్కంఠ భరితం**

పిఎస్‌ఎల్‌వి రాకెట్ నిర్మాణంలో నాలుగు దశలు ఉంటాయి. ఆదిత్యఎల్1 ప్రయోగం తర్వాత మొదటి మూడు దశలు తక్కువ సమయంలోనే విజయవంతంగా ముగిసిపోయాయి. 10 నిమిషాల కన్నా ముందే ఈ మూడు దశలు క్షేమంగా విడిపోయాయి. అనంతరం నాలుగోదశ మొదలైంది. ఈ సారి రెండుమార్లు మిషన్‌ను కటాఫ్ ఆన్‌లు చేయడం వల్ల నాలుగో దశ ప్రయాణం కొంత ఆలస్యమైంది. ఇస్రో శాస్త్రవేత్తలు ముందుగానే ఈ విధంగా డిజైన్ చేశారు. అయితే గంటకు పైగా నాలుగో దశ నడవడం ఉత్కంఠకు దారితీసింది. రాకెట్ ప్రయోగానికి కొంతముందు నుంచి మిషన్ కంట్రోల్ సెంటర్‌ను చేరుకున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇతర శాస్త్రవేత్తలు గంటన్నరకు పైగా ఒకేచోట రాకెట్ పయనాన్ని కంప్యూటర్ల తెరలపై వీక్షించారు. శ్రీహరికోటలో ఒకవైపు సోమనాథ్‌కు సన్మానాలు, సత్కారాలు జరుగుతుంటే మరోవైపు ఆదిత్య ఎల్1 విజయం తర్వాత ఆయనకు అభినందనల జల్లులు కురుస్తున్నాయి.

**సూర్య పరిశోధనల కోసమే**

అంతరిక్షంలో అతిపెద్దదైన సూర్య గ్రహంపై పరిశోధనల కోసమే ఇస్రో ఆదిత్య ఎల్1ను రూపొందించి ప్రయోగించింది. బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో దీన్ని రూపొందించారు. ఎప్పటినుంచో సూర్యుడిపై పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని పంపించాలనుకున్న శాస్త్రవేత్తల కలలు ఇప్పటికి నిజమయ్యాయి. 2008లో మొదటి చంద్రయాన్, 2013లో మంగళయాన్, 2019లో చంద్రయాన్-2ను ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఏడాది జూలైలో చంద్రయాన్-3ని, సెప్టెంబర్‌లో ఆదిత్య ఎల్1ను ప్రయోగించారు. రెండు నెలలు తిరగక ముందే సూర్య చంద్రుల పరిశోధనలకు ఇస్రో ఉపగ్రహాలను ప్రయోగించడం విశేషం. ప్రస్తుతం అంతరిక్షంలో ప్రవేశించిన ఆదిత్య ఎల్1 క్షేమంగా ఉందని, ఇక దాని సుదీర్ఘ ప్రయాణమే మిగిలి ఉందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది.



ఇంద్రకీలాద్రిపై తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళసై

# కనకదుర్గమ్మను దర్శించిన తెలంగాణ గవర్నర్ తమిళిసై

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందర్యరాజన్ శనివారం విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు గవర్నర్ డాక్టర్ తమిళసై హైదారాబాద్‌నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానిక చేరుకున్నారు. అక్కడ నుంచి గవర్నర్ డాక్టర్ తమిళసై తన షెడ్యూల్‌ను అనుసరించి నీరుకొండకు వెళ్తూ మార్గమధ్యంలో ఇంద్రకీలాద్రిపై వెంచేసియున్న బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. గవర్నర్ డాక్టర్ తమిళసైకు దుర్గామల్లేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ భ్రమరాంబ,వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం గవర్నర్ డాక్టర్ తమిళిసైకి పండితులు వేదాశీర్వచనం అందించారు. దేవస్థానం తరుపున ఆమెకు ఈవో భ్రమరాంబ అమ్మవారి ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ డాక్టర్ తమిళసై మీడియాతో క్లుప్తంగా మాట్లాడుతూ బెజవాడ కనకదుర్గమ్మను సందర్శించుకోవడం తాను మహాభాగ్యంగా భావిస్తున్నానన్నారు. ఆమె కరుణా కటాక్షాలు ప్రజందరి మీద ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణం ఎంతో ఆధ్యాత్మిక. అలౌకికానుభూతిని కలిగించే దిశలోఉందన్నారు. కనకదుర్గ అమ్మవారిని ఆదిత్య-ఎల్1 విజయవంతం కావాలని కోరుకున్నట్లు గవర్నర్ డాక్టర్ తమిళసై తెలిపారు. దేశం ఇంతగా సాంకేతిక ప్రగతిని సాధించడం అపూర్వమన్నారు. ఇదంతా దైవానుగ్రహం వల్లనే జరుగుతుందన్నారు.

# రాజకీయ గాలి మారింది

≫ వారిపై కేసులు, వేధింపులు, కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారన్నారు. ప్రశాంతమైన కోనసీమంలో కూడా అరాచకాలు సృష్టించారన్నారు. పోలీసు వ్యవస్థ నీర్వీర్యం అయ్యిందన్నారు. ఇవన్నీ ప్రజల్లో చర్చ జరగాలని, మనం బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారంటీ అనే కార్యక్రమం మొదలు పెట్టామన్నారు. 45 రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బాదుడే బాదుడుతో ప్రజలపై పడిన భారాన్ని వారికి వివరిస్తూనే మనం వస్తే ఏం కలిగే లబ్ధికూడా వారికి చెప్పాలన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ భారీగా పెంచామని, రూ.200 రూపాయల పెన్షన్‌ను రూ.2వేలు చేశామన్నారు. ఉద్యోగులకు 42శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామన్నారు. రైతన్నల కోసం లక్షన్నర రుణమాఫీ చేశామన్నారు. ఒకే దఫాలో రూ.50వేలు మాఫీ చేశామని, రైతులకు రాయితీలు ఇచ్చామని, అన్న క్యాంటీన్‌లు పెట్టామని, పెళ్లికానుక అందించామన్నారు. ఆ పథకాలు అన్ని జగన్ రాగానే రద్దు చేశారన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇవన్నీ గ్రామాల్లో చరి ంచాలని, మనం చేసే పనులు, జగన్ చేసిన నష్టం మళ్లీ మనం వచ్చిన తర్వాత అమలు చేసే పథకాల గురించి ప్రజలకువివరించాలన్నారు. అన్నీ ఆలోచించి మహాశక్తి కార్యక్రమం ప్రకటించామన్నారు. మహాశక్తిలో భాగంగా తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. చెప్పిన మాటపై నిలబడే పార్టీ టిడిపి పార్టీ అని అన్నారు. మద్యపాన నిషేదం అని నాడు మాటలు చెప్పిన జగన్ ఇప్పుడు ఏం చేస్తున్నాడని మనం ఇలా మాట మర్చామని ఎద్దేవా చేశారు.

**విద్యుత్ చార్జీల బాదుడుపై చంద్రబాబు సెటైర్లు..**

రజనీకాంత్ కొద్ది రోజుల క్రితం ఒక సభలో చెప్పిన తాజా డైలాగ్‌ను ప్రస్తావిస్తూ విద్యుత్ బాదుడుపై సెటైర్లు ఈ రోజు చెబుతున్నానని కోతలు లేనిచోటు లేదని.. బిల్లులపై ప్రభుత్వాన్ని తిట్టని నోరు లేదని, ఈ రెండు జరగని ఊరే లేదన్నారు. అర్థమైందా సైకో జగన్ రెడ్డి! అంటూ కామెంట్స్ చేశారు. మద్య నిషేదం అన్నాడు.. మద్యంరేట్లుపెంచి జగన్ దోచుకుంటున్నాడు. జగన్‌ను మళ్లీనమ్మితే రూ.400 విద్యుత్ బిల్లు రూ.4వేలు అవుతుందన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
**DrawDate on:02/09/23**

| DAY - SINGAM SERIES Dr No:202 | DAY - KUIL SERIES Dr No:202 |
|---|---|
| 1st Prize Rs.100000/- 586243 | 1st Prize Rs.100000/- 251739 |
| 2nd Prize Rs.7000/- 09503 | 2nd Prize Rs.7000/- 56296 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 30280 41991 49689 51734 52923 | 00195 35465 36392 38196 38239 |
| 61602 62838 71034 77983 85183 | 54591 64842 67274 72865 79028 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1051 3359 3425 3622 4672 4853 4904 | 2079 3637 3935 4067 4769 5755 6570 |
| 6952 8375 8795 | 7210 7783 8601 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0811 1454 1594 3381 7127 7669 8111 | 1074 1104 2746 3403 5915 8143 8332 |
| 8968 9225 9787 | 8369 8419 9132 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0151 1283 3027 4238 6234 7278 8508 | 0001 1369 3186 4812 6594 7718 8949 |
| 0458 1312 3134 4391 6281 7403 8566 | 0253 1697 3309 4836 6747 7779 8984 |
| 0534 1351 3175 4416 6373 7679 8899 | 0293 1821 3317 4896 6838 7936 9171 |
| 0582 1421 3180 4556 6398 7692 8982 | 0334 1831 3576 4943 6899 8112 9299 |
| 0606 1530 3184 4649 6442 7827 9365 | 0344 2172 3683 5077 6929 8235 9323 |
| 0644 1744 3238 4658 6450 7956 9525 | 0400 2261 3787 5134 6986 8263 9415 |
| 0667 1976 3265 4837 6529 7977 9621 | 0464 2332 3851 5344 7075 8281 9540 |
| 0691 2077 3304 5222 6590 8001 9789 | 0627 2338 3955 5687 7090 8288 9565 |
| 0729 2079 3329 5280 6845 8050 9897 | 0643 2339 4429 5949 7161 8420 9912 |
| 0787 2081 3477 5286 7035 8055 9954 | 0650 2429 4450 5977 7221 8463 9922 |
| 0823 2082 3543 5322 7065 8091 | 0848 2493 4547 6022 7558 8514 |
| 0895 2161 3558 5383 7150 8102 | 1031 2580 4576 6352 7576 8545 |
| 1048 2579 3797 5438 7161 8306 | 1160 2604 4695 6361 7579 8590 |
| 1177 2708 3844 5532 7179 8426 | 1200 2798 4712 6386 7585 8748 |
| 1208 2919 3888 6010 7223 8503 | 1228 2854 4717 6473 7714 8861 |

**ROSA DEAR DIAMOND SATURDAY**
**DrawDate on:02/09/23**

| DAY - ROSA SERIES Dr No:202 | DAY - DEAR SERIES Dr No:202 |
|---|---|
| 1st Prize Rs.100000/- 348410 | 1st Prize Rs.100000/- 887992 |
| 2nd Prize Rs.7000/- 33496 | 2nd Prize Rs.7000/- 14800 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10669 18828 25702 31848 41164 | 05115 17460 20675 32913 46217 |
| 56115 66089 78869 88502 98549 | 50277 65067 65176 87758 94976 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0502 0806 1178 2028 2423 3434 4949 | 0142 1102 1980 2857 2924 3438 3495 |
| 7590 8995 9398 | 3536 7955 8011 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2761 3906 4263 6221 6430 7756 7920 | 1354 1818 3338 3872 4154 5207 6028 |
| 8154 8185 8545 | 6828 7092 7427 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0062 1568 3253 4011 5322 6820 8870 | 0136 1275 2630 4184 6618 7954 9200 |
| 0114 1592 3265 4218 5360 7113 8980 | 0233 1283 2750 4280 6739 7995 9335 |
| 0186 1839 3328 4354 5430 7286 9058 | 0374 1328 2814 4435 6800 8231 9381 |
| 0416 1899 3454 4512 5570 7304 9105 | 0435 1351 2926 4478 6998 8302 9382 |
| 0467 1903 3481 4541 5906 7876 9193 | 0600 1566 3026 4753 7008 8407 9754 |
| 0491 1964 3658 4671 5963 7926 9294 | 0631 1697 3033 4795 7023 8424 9803 |
| 0501 1997 3684 4811 6069 8037 9403 | 0671 1726 3239 4956 7061 8467 9856 |
| 0592 2002 3689 4872 6093 8092 9590 | 0702 1855 3466 5239 7083 8520 9909 |
| 0872 2078 3694 4970 6118 8118 9710 | 0880 1897 3734 5261 7120 8622 9964 |
| 1034 2475 3716 5082 6137 8372 9989 | 0959 2014 3771 5346 7268 8665 9985 |
| 1238 2840 3761 5116 6196 8482 | 0994 2099 3818 5371 7452 8695 |
| 1436 2856 3803 5137 6366 8608 | 1034 2110 3986 5628 7728 8709 |
| 1458 3109 3827 5181 6557 8831 | 1176 2268 3993 5697 7852 8825 |
| 1541 3113 3851 5217 6714 8849 | 1215 2411 4128 6104 7907 8949 |
| 1555 3147 3983 5312 6754 8859 | 1218 2607 4177 6221 7926 9167 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
**DrawDate on:02/09/23**

| DAY - THANGAM SERIES Dr No:202 | DAY - VAIRAM SERIES Dr No:61 |
|---|---|
| 1st Prize Rs.100000/- 932100 | 1st Prize Rs.50000/- 513927 |
| 2nd Prize Rs.7000/- 20580 | 2nd Prize Rs.7000/- 48127 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00509 04483 07651 12367 18314 | 05399 09955 13519 17730 35595 |
| 29362 37356 43191 59373 81831 | 47026 57929 73791 92658 93507 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0018 1665 2280 3443 3533 3636 5908 | 1734 1946 2265 3702 3874 4832 5370 |
| 6466 7689 9846 | 7199 7335 8312 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0119 1903 2628 4086 4951 5709 6951 | 2507 3911 4449 4541 5198 5895 6426 |
| 7034 7873 8005 | 6629 7532 9787 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1377 2972 4318 5963 7637 9252 | 0011 2417 4675 5903 7189 7827 8927 |
| 0157 1552 3071 4339 6160 7710 9325 | 0029 2429 4694 5944 7213 7850 9088 |
| 0267 1689 3106 4342 6410 7727 9420 | 0068 2496 4709 6117 7239 7865 9107 |
| 0300 1797 3184 4433 6716 7751 9470 | 0168 2532 4818 6129 7254 7917 9136 |
| 0412 1982 3219 4441 6927 7773 9533 | 0240 2666 5060 6251 7325 7966 9304 |
| 0422 1983 3241 4656 6977 8106 9606 | 0289 2704 5083 6395 7366 8131 9423 |
| 0456 2156 3272 4818 7016 8199 9829 | 0604 3149 5091 6540 7367 8144 9601 |
| 0605 2240 3614 5161 7118 8220 9909 | 1160 3326 5193 6576 7375 8299 9696 |
| 0678 2423 3662 5177 7159 8222 9912 | 1191 3638 5289 6687 7534 8347 9713 |
| 0735 2436 3673 5312 7245 8341 9924 | 1297 4086 5398 6694 7573 8395 9932 |
| 0785 2454 3675 5316 7313 8353 | 1574 4104 5589 6731 7603 8497 |
| 0804 2601 3771 5554 7461 8516 | 1866 4107 5615 6797 7611 8552 |
| 0941 2825 4012 5658 7471 8845 | 2001 4442 5632 6836 7654 8715 |
| 0943 2936 4062 5769 7537 8948 | 2124 4651 5775 7108 7758 8908 |
| 1373 2942 4103 5855 7551 9097 | 2215 4672 5841 7173 7812 8918 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
**DrawDate on:02/09/23**

| DAY - NALLANERAM SERIES Dr No:202 | DAY - MANI SERIES Dr No:61 |
|---|---|
| 1st Prize Rs.50000/- 199942 | 1st Prize Rs.50000/- 719716 |
| 2nd Prize Rs.7000/- 91364 | 2nd Prize Rs.7000/- 71306 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06041 19562 28480 32520 38860 | 06896 16557 24190 31792 51493 |
| 72640 84462 85787 94983 97143 | 56558 62087 73615 85895 98040 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1811 2790 4455 5888 6461 7694 8889 | 0586 3088 3189 4736 5154 5321 6013 |
| 9045 9108 9392 | 6846 8127 8440 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0497 1009 3941 5447 7451 7592 8604 | 0780 3174 3384 4135 5590 7544 7601 |
| 8736 8780 8901 | 7781 9144 9729 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0126 1259 2679 4279 6487 7878 8869 | 0016 1533 3455 5150 7048 8217 9382 |
| 0148 1368 2725 4348 6670 7892 8957 | 0077 1544 3469 5294 7110 8291 9596 |
| 0174 1397 2906 4450 6850 7893 9007 | 0087 1692 3513 5373 7209 8369 9597 |
| 0275 1488 3061 4489 6954 7909 9071 | 0110 1843 3521 5626 7258 8383 9606 |
| 0415 1522 3282 4594 6970 7977 9147 | 0371 2069 3600 5956 7413 8468 9614 |
| 0509 1574 3369 4729 6995 7990 9200 | 0430 2183 3608 6270 7553 8500 9735 |
| 0814 1725 3620 5322 7052 8018 9727 | 0756 2254 3919 6330 7652 8838 9736 |
| 0870 1837 3682 5342 7069 8091 9818 | 0773 2423 4130 6475 7728 8987 9899 |
| 0921 1869 3699 5606 7189 8094 9953 | 0832 2585 4296 6489 7783 9026 9995 |
| 0922 1873 3856 5612 7205 8188 9974 | 0993 2589 4439 6714 7929 9029 9997 |
| 0953 1950 4046 5815 7585 8199 | 1050 2617 4506 6752 7947 9061 |
| 1000 2192 4077 5943 7772 8388 | 1347 2659 4890 6969 7970 9195 |
| 1124 2267 4174 6038 7781 8402 | 1424 2717 4936 6984 8010 9210 |
| 1141 2297 4180 6044 7792 8576 | 1453 3036 4951 6986 8155 9287 |
| 1211 2538 4242 6164 7863 8844 | 1455 3262 5062 7016 8190 9341 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
**DrawDate on:02/09/23**

| DAY - KUMARAN SERIES Dr No:202 | DAY - VISHNU SERIES Dr No:202 |
|---|---|
| 1st Prize Rs.50000/- 529103 | 1st Prize Rs.50000/- 638934 |
| 2nd Prize Rs.7000/- 72829 | 2nd Prize Rs.7000/- 35310 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02597 18990 23485 36991 52537 | 12382 13100 13467 31930 59057 |
| 72023 87665 88377 89083 89296 | 64884 69644 80290 85014 88739 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1615 2027 2081 2558 4628 5679 8331 | 0737 0768 2515 2771 4587 4624 7666 |
| 9573 9964 9989 | 7886 9777 9883 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1019 3385 5528 6659 7148 7592 7753 | 0347 1176 2512 2687 4583 5080 6417 |
| 8817 9733 9856 | 8060 8125 9420 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0150 1493 2979 5158 6087 7129 8427 | 0050 1552 3333 4984 7040 8227 9343 |
| 0333 1553 3004 5274 6148 7153 8530 | 0093 1597 3608 4995 7092 8289 9533 |
| 0348 1597 3301 5323 6286 7195 8813 | 0153 1606 3719 5022 7128 8385 9571 |
| 0444 1647 3513 5386 6309 7270 8881 | 0330 1690 3746 5051 7147 8624 9587 |
| 0446 1765 3646 5460 6319 7416 8905 | 0336 1820 3901 5074 7175 8691 9609 |
| 0499 2188 3691 5592 6324 7574 9154 | 0404 1971 4121 5335 7263 8748 9646 |
| 0663 2221 3971 5628 6340 7636 9450 | 0546 2023 4253 5445 7376 8752 9707 |
| 0667 2223 3999 5641 6341 7708 9753 | 0565 2098 4273 5808 7507 8770 9826 |
| 0711 2609 4088 5755 6694 7856 9775 | 0618 2108 4373 6005 7546 8782 9854 |
| 0842 2650 4331 5874 6779 7925 9951 | 1128 2411 4383 6076 7570 8798 9938 |
| 0905 2682 4384 5906 6858 7926 | 1160 2490 4618 6127 7772 8859 |
| 1317 2735 4566 5919 6945 7970 | 1167 2520 4759 6225 7806 8877 |
| 1371 2747 4743 5923 6978 8026 | 1312 3041 4912 6339 7881 9069 |
| 1421 2913 5053 5940 7023 8227 | 1330 3229 4954 6498 8136 9112 |
| 1439 2956 5142 6015 7121 8414 | 1355 3241 4973 6890 8201 9264 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
**DrawDate on:02/09/23**

| SWARNALAXMI SERIES Dr No:202 | DAY - LION SERIES Dr No:61 |
|---|---|
| 1st Prize Rs.50000/- 347748 | 1st Prize Rs.50000/- 135167 |
| 2nd Prize Rs.7000/- 69252 | 2nd Prize Rs.7000/- 68149 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14522 36132 36416 47405 58529 | 13302 24519 35491 46519 68408 |
| 69642 71240 71712 82289 93415 | 68600 79196 92140 92543 92914 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2396 2507 3468 5418 5705 6050 6181 | 0401 1084 1108 1261 1867 2528 6358 |
| 8668 8831 9408 | 7793 7964 9417 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0213 1270 1420 2135 2287 3353 3442 | 0157 0524 1843 2509 3879 5452 7866 |
| 7301 7744 9049 | 8024 8033 9392 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0049 1700 3632 4548 6258 7632 9215 | 0095 2336 3928 5175 6840 8321 9404 |
| 0296 1840 3656 4837 6288 7667 9285 | 0265 2348 3969 5228 6886 8355 9484 |
| 0303 1853 3658 4853 6306 7671 9371 | 0281 2750 4050 5316 6961 8366 9507 |
| 0405 2442 3686 4930 6528 7774 9541 | 0372 2757 4053 5355 6976 8413 9668 |
| 0460 2486 3723 5021 6560 7934 9653 | 0499 2772 4484 5496 7261 8453 9778 |
| 0479 2699 3738 5053 6664 7957 9701 | 0707 2821 4530 5531 7331 8512 9785 |
| 0494 2728 3838 5172 6678 7979 9743 | 0721 2825 4532 5597 7468 8519 9822 |
| 0526 2776 3967 5234 6697 8212 9759 | 0963 2881 4628 5719 7579 8545 9889 |
| 0597 2835 4023 5240 6730 8248 9873 | 0969 3004 4648 6055 7657 8577 9890 |
| 0651 2924 4067 5267 6731 8433 9891 | 1004 3011 4753 6634 7759 8847 9899 |
| 0749 3094 4107 5296 6764 8483 | 1053 3073 4855 6670 7863 9057 |
| 1015 3224 4236 5419 6839 8843 | 1133 3663 4886 6722 7907 9066 |
| 1319 3346 4269 5580 7217 8995 | 1422 3757 4930 6741 7921 9193 |
| 1514 3364 4314 5673 7410 9009 | 1611 3863 5009 6757 8143 9194 |
| 1649 3409 4414 6235 7431 9020 | 2164 3881 5076 6786 8204 9235 |



వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్

## నివాళులర్పించిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల

**వేంపల్లె, సెప్టెంబరు 2, ప్రభాతవార్త :** తెలుగు ప్రజల గుండెల్లో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం వేంపల్లె మండలంలోని ఇడుపులపాయకు ఆమె వచ్చారు. తల్లి విజయమ్మతో కలిసి వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరన్నారు. వైఎస్ఆర్ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. రైతు లేనిదే భవిష్యత్తు లేదని జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులకు నిధులు విడుదల చేసి, కాలువలకు నీళ్లిచ్చి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన వైఎస్ఆర్ రైతు పక్షపాతి అని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఇచ్చి రైతుల పట్ల తమకున్న ప్రేమ ఏమిటో చూపించాడన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు న్యాయంచేసిన మహనీయుడు వైఎస్ఆర్ అని ఆమె అన్నారు. వైఎస్ఆర్ లేరన్న మాట జీర్ణించుకోలేక 700మంది చనిపోయారని, వారి ప్రాణత్యాగం వైఎస్ఆర్ బిడ్డఎన్నటికీ మరిచిపోదని తెలిపారు.

**కెసిఆర్ అవినీతి పాలన అంతం కావాలి**

తెలంగాణలో కెసిఆర్ అవినీతి పాలన అంతం కావాలన్నదే తమ ముఖ్య ఉద్దేశ్యమని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఈ విషయమై సోనియా, రాహుల్‌గాంధీలను కలిసి సుదీర్ఘంగా చర్చించినట్లు ఆమె వెల్లడించారు. అధికారంలో ఉండి ఇచ్చిన మాటలను కెసిఆర్ నిలబెట్టుకోలేదని తెలిపారు.

# ఆదిత్య ఎల్-1 ప్రయోగంపై సిఎం జగన్ హర్షం

## ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందన

**విజయవాడ, సెప్టెంబరు2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదిత్య ఎల్-1 ప్రయోగంపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఇస్రో శాస్త్రవేత్తలకు భారతీయ అంతరిక్ష సాంకేతికలను మరింత ఎత్తుకు తీసుకుని వెళ్లారంటూ ఎక్స్(ట్వీటరు)వేదికగా సీఎంజగన్ ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేసారు. సూర్యుడిపై పరిశోధనలకుగాను ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని శ్రీహరికోట షార్ నుంచి ఇస్రో తన రాకెట్‌ద్వారా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది, ఎల్-1 పాయింట్‌కు చేరుకున్నాక ఇదేళ్లపాటు సూర్యుడిపై పరిశోధనలు కొనసాగిస్తుంది. ఈ ప్రయోగం అపూర్వమని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. దేశం సాంకేతిక రంగంలో సాధిస్తున్న ప్రగతికి మన రాష్ట్రం వేదికగా నిలవడం అపూర్వమని ఆయన వ్యాఖ్యానించారు. ఇస్రో శాస్త్రవేత్తలు నిర్వహించే మరిన్ని ప్రయోగాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సూర్యుడిపై చేపట్టిన ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్‌పై రాష్ట్ర, దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతు న్నాయి. చంద్రయాన్-3తో చరిత్ర సృష్టించి, ఆ వెంటనే సూర్యుడిమీద ప్రయోగంలో తొలి అడుగు వేసినందుకు ఇస్రో శాస్త్రవేత్తలపై అంతటా ప్రశం సలు వర్షం కురుస్తుంది. ఏపీలో ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం సందర్భంగా పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలు ధరించి ప్రదర్శనలు చేసారు.

# కొత్త సంస్కరణలు

≫ వారి పనితీరులో వేగం కనిపించింది. అయితే చాలావరకు భక్తులకు అన్నప్రసాదాలు అందలేదనే ఫిర్యాదులు ఛైర్మన్‌కు తెలిసినట్లు సమాచారం. సామాన్యభక్తులకు సర్వదర్శనం 14గంటలు సమయం పడుతుందని విజిలెన్స్ అధికారులు తెలిపారు. రాత్రి 7గంటల వరకు సామాన్యసర్వదర్శన భక్తులను 47కంపార్టుమెంట్లనుండి దర్శనానికి పంపినట్లు వివరించారు. మొత్తంమీద ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా శనివారం రాత్రి ఆకస్మికతనిఖీలు చేపట్టడంతో రానున్న రోజుల్లో మరిన్ని అంశాలపై ఆయన దృష్టి సారించనున్నారనేది టిటిడి వర్గాల్లో చర్చమొదలైంది.

## వారం - వర్జ్యం

**3-9-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం

నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ

చవితి రా.10-54; రేవతి మ. 03-46

వర్జ్యం లేదు

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగం సంతృప్తినిస్తుంది. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**వృషభం:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. బంధువులను కలుసుకుంటారు.

**మిథునం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులు ఉంటాయి.

**సింహాం:** రుణాలు తీరుస్తారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. రుణాలు లభిస్తాయి.

**తుల:** ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం, ఓపికతో ఉండండి.

**వృశ్చికం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**ధనుస్సు:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధువులను కలుస్తారు.

**మకరం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** ఆర్థికంగా బాగుంటుంది. శత్రువుల బాధలు సమసిపోతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుమలేశునికి తొమ్మిదిరోజుల ఉత్సవాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వర స్వామిని ఎన్నిసార్లు దర్శించినా మళ్లీమళ్లీ చూడా లనే తపన భక్తులకు కలుగుతుంది.స్వామివారి ముగ్ధమనోహర రూపాన్ని దర్శించుకుంటున్న లక్షలాదిమంది భక్తులు మరోసారి నీ దర్శనభాగ్యం కల్పించవా అంటూ మనసులోనే ప్రార్థిస్తుంటారు. ఏడుకొండలస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్స రానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మో త్స వాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్స వాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహనసేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు.

ఈ ఏడాది అధికమాసం రావడంతో తిరుమలేశునికి రెండు బ్రహ్మోత్స వాలు జరుగుతాయి. చాంద్ర మానం ప్రకారం ప్రతి మూడవసంవత్స రం అధికమాసం వస్తుంది.ఇలా వచ్చిన సందర్భంలో కన్యామాసం(భాద్రపదంలో) సాలకట్ల వార్షిక బ్రహ్మో త్స వం, ఆశ్వయుజంలో దసరా నవరా త్రుల్లో నవరాత్రి బ్రహ్మోత్స వాలు వుంటాయి. సెప్టెంబర్ 18వతేదీ సోమవారం నుంచి 26వతేదీ మంగళవారం వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలు, అక్టోబర్

## 18న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం

15వతేదీ నుంచి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్స వాలు నిర్వహిం చేలా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, ఆగమ సలహామండలి,అర్చకులు నిర్ణయించారు.

**"బ్రహ్మోత్సవ వైభవం...భక్తులకు పుణ్యపావనం":4** కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు,దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి తొమ్మిదిరోజులపాటు జరగ నున్న సాలకట్ల బ్రహ్మోత్స వాలకు 17వతేదీ సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారం చుడతారు.

ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరిపిస్తారు. తొలివాహనసేవగా 18వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ మొదలవు తుంది. అదే రోజురాత్రి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకు వచ్చి సమర్పిస్తారు. తొమ్మిదిరోజులపాటు జరిగే వాహనసేవల వివరాలు:

| తేదీ | | ఉదయం | రాత్రి |
|---|---|---|---|
| 18 | సోమవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 19 | మంగళవారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 20 | బుధవారం | సింహవాహనం | ముత్యపుపందిరి వాహనం |
| 21 | గురువారం | కల్పవృక్షవాహనం | సర్వభూపాలవాహనం |
| 22 | శుక్రవారం | మోహనీఅవతారం | గరుడవాహనం |
| 23 | శనివారం | హనుమంతవాహనం, స్వర్ణరథం | గజవాహనం |
| 24 | ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 25 | సోమవారం | రథోత్స వం | అశ్వవాహనం |
| 26 | మంగళవారం | పల్లకీ ఉత్స వం, చక్రస్నానం | ధ్వజావరోహణం |

**"వాహనసేవల వీక్షణతో ముక్తిప్రాప్తి":**

ఏడుకొండలపై ఏడాదికోసారి జరిగే బ్రహ్మోత్స వాల్లో రోజుకు రెండు వాహనాలపై దేవుడు ఊరేగుతారు. లక్షలాదిమంది భక్తులు దర్శించుకుని తరిస్తారు.ఒక్కో వాహనంద్వారా ఒక్కో ముక్తిప్రాపిస్తుంది.

| వాహనసేవ | దర్శనంద్వారా ప్రాప్తి |
|---|---|
| 1.హంసవాహనం | అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని కలిగిస్తుంది |
| 2.సింహవాహనం | భీతిబాధలు తొలగుతాయి |
| 3.కల్పవృక్షవాహనం | కోర్కెలు నెరవేరుతాయి |
| 4.హనుమంతవాహనం | మంచి స్నేహితులు లభ్యమవుతారు. |
| 5.గరుడవాహనం | దివ్యమైన వైకుంఠప్రాప్తి శుభదర్శనం |
| 6.సూర్యప్రభవాహనం | రాజ్యాంగపరమైన అధికారుల వల్ల కార్యాలు సిద్ధిస్తాయి. |
| 7.చంద్రప్రభవాహనం | మంచి ఆరోగ్యం |
| 8.సర్వభూపాలవాహనం | సమాజంలో పేరుప్రతిష్టలు, పదవులు లభిస్తాయి. |
| 9.రథోత్స వం | పునర్జన్మరాహిత్యం కలిగి శాశ్వత పరమపదం ప్రాప్తిస్తుంది. |
| 10.అశ్వవాహనం | భౌతికమైన జ్ఞానేంద్రియాలను కట్టుదిట్టంచేసి దివ్యమైన జ్ఞానం సిద్ధిస్తుంది. |
| 11.చిన్నశేషవాహనం | మానవుడు మాధవుడికి నిజమైన సేవకుడవుతాడు. కుండలినీ యోగసిద్ధి ఫలం లభిస్తుంది. |



# వైఎస్‌రాజశేఖరరెడ్డికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నివాళి

**విజయవాడ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నశీర్ నివాళు లర్పించారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇప్పటికి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. వైఎస్సా ర్ రాజశేఖరరెడ్డి 14వ వర్దంతి సందర్భంగా ఆయనకు గవర్నర్ సామాజిక మాధ్యమం ఎక్స్(ట్వీటరు) వేదికగా నివాళిని అర్పించారు.వైఎస్సా ఆర్‌ను నేటికి ప్రజలు మరిచిపోలేదన్నారు.అందుకు కారణంగా ఆ మహానేత తన జీవితాన్ని ప్రజల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్, 104 ఆరోగ్యసేవల నుండి ఇతర రాష్ట్రాలు కూడ స్ఫూర్తి పొందాయని గవర్నర్ ట్వీట్ చేశారు.ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు పూర్తి స్థాయి సంక్షేమానికి రాజశేఖరరెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారు.ఏపీ ప్రజల్లో ఆయన చారిత్రాత్మక నేతగా నిలవడం మరువలేని విషయం అన్నారు.నాయకులు ఎప్పుడు మంచి చేస్తే ప్రజలు మరచిపోరన్నారు.రాజశేఖరరెడ్డి చేసిన మంచి పనులు మరువలేనివన్నారు.చరిత్రలో ఒక నాయకుడు ఇంతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసినవారిగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిర స్థాయిగా నిలిచిపోతారన్నారు.

**వైఎస్‌కు సోనియా,రాహుల్,ఖర్గే నివాళి**

ఎఐసీసీ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేలు వైఎస్ వర్దంతి సందర్భంగా ఎక్స్‌వేదికగా నివాళు లర్పించారు.రాజశేఖరరెడ్డి ప్రజలు మరువలేని నేతగా వారు వర్ణించారు. ఆయన లేకపోవడం కాంగ్రెస్‌కు తీరని లోటని వ్యాఖ్యానించారు.ఆయన ఆత్మశాంతి కలగాలని వారు ఆకాంక్షించారు.



## టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు ముగ్గురు ప్రమాణస్వీకారం

**తిరుమల,సెప్టెంబర్ 2, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సేవలందించే దిశగా కృషి చేస్తామని ముగ్గురు బోర్డు సభ్యులు తెలి పారు. స్వామివారి చెంత సేవచేసే భాగ్యం కల గడం తమ పూర్వజన్మసుకృతమని చెప్పారు. 53వ టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుల్లో శనివారం ముగ్గురు సభ్యులు సీతారెడ్డి, విశ్వనాథరెడ్డి, సత్య నారాయణ దేవుని చెంత సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం వీరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనా నంతరం బోర్డు సభ్యులకు రంగనాయకుల మండ పంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, గోవిందరాజన్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ దేశవ్యాప్తంగా ప్రభావం చూపాలి

**తెలంగాణ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** బిఆర్ఎస్ దేశవ్యాప్తంగా ప్రభావం చూపాలని, తెలంగాణ ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడోసారి ప్రమాణస్వీకారం చేయాలని తిరుమలేశుని వేడుకు న్నట్లు తెలంగాణా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలను స్వామివారు చల్లగా చూడాలని, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని మొక్కుకున్నట్లు చెప్పారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కుటుం బంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి దర్శన సమయంలో స్వామివారికి మొక్కులు చెల్లించు కున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

# వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు



వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా రాజశేఖరరెడ్డి వర్దంతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సజ్జల,మంత్రులు జోగి రమేష్,మెరుగుతదితరులు

**విజయవాడ, సెప్టెంబరు2, ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలన,పాలన ఎలా ఉండాలో చూపించిన వ్యక్తి మహానేత వైఎస్సా ర్ అని వైఎస్సా ర్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారుశుక్రవారం తాడేపల్లి లోని వైఎస్సా ర్సీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సా ర్ 14వ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సా ర్ విగ్రహానికి సజ్జల రామకృష్ణారెడ్డి ,ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్న వేసిన అడుగుకి పదడుగులు వైఎస్ జగన్ వేశారన్నారు. వైఎస్సా ర్ ఆశయాలకు శాశ్వత ముద్ర ఉండేలా వైఎస్ జగన్ పాలన చేస్తున్నారన్నారు. సిఎం జగన్‌ను బలోపేతం చేస్తూ ఆయన అడుగులో అడుగు వేద్దామనిపిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహనరెడ్డి తండ్రి రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.జాతీయ స్థాయిలోనే ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయక మైన రీతిలో సిఎం జగన్ పరిపాలనను అందిస్తున్నారన్నారు. మంత్రులు జోగిరమేష్, మెరుగు నాగార్జున, ఎమ్మెల్యే లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సా ర్ మరణించినా ఆయన జ్ఞాపకాలు నిలిచే ఉన్నాయన్నారు. తండ్రి

### రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ వర్దంతి కార్యక్రమాలు

బాటలోనే వైఎస్ జగన్ నడుస్తున్నారన్నారు. లోకేష్ అసమర్థుడని,ఎప్పటికీ నాయకుడు కాలేడని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్దంతి సందర్భంగా సీఎం జగన్ ఎక్స్(ట్వీటరు) వేదికగా నాన్న భౌతికంగా దూరమైనా నేటికి ఆయన చిరునవ్వు,ఆ జ్ఞాపకాలు అలానే నిలిచి ఉన్నాయన్నారు.దేశ చరిత్రలోనే సంక్షేమాన్ని సరికొత్తగా నిర్వచించి, ప్రజల అవసరాలే పాలనకు ప్రధానంశం కావాలని చాటి చెప్పారన్నారు. ప్రతి అడుగులోను నాన్ననే స్ఫూర్తిగా ఇకపైకూడా ఈప్రభుత్వం అడుగులు వేస్తోంద న్నారు. విజయవాడ నగరంలో వైఎస్సా ఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వైఎస్సా ఆర్ సర్కిల్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి భారీ విగ్రహానికి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు,ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతమరెడ్డి,దేవినేని అవి నాష్, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు వైఎస్సా ఆర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు.రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లా ల్లోను వైఎస్సా ఆర్ వర్దంతి కార్యక్రమాలు జరిగాయి.ఆయా జిల్లాల్లో, ఉపముఖ్య మంత్రులు కొట్టు సత్యనారాయణ, పి,నారాయణస్వామి, అంజాద్‌బాషా, బూడి ముత్యాలనాయుడు,మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, అంబటి, చెల్లుబోయిన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.మంత్రి ఆదిమూలపు సురేష్ ఇడుపులపాయలో వైఎస్సా ఆర్ ఘాట్ వద్ద నివాళిని అర్పించారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో...,**

రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సా ఆర్ 14వ వర్దంతి కార య్రక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోను ఘనంగా జరిగాయి.విజయవాడలోని ఎపీపీసీసీ కారా య్రలయం ఆంధ్రరత్నభవనంలో వైఎస్సా ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి వర్థంతి వేడుకలు జరిగాయి.పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరహరశెట్టి నరసింహారావు,గుర్నానాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వైఎస్సా ఆర్‌కు నివాళులు అర్పించారు.

## మహానంది ఆలయ ప్రాంతంలో ఎలుగుబంటి సంచారం



**మహానంది, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది క్షేత్రంలో గత రెండు రోజులుగా ఈశ్వర్‌నగర్ కాలనీలో మరియు పెద్ద నంది సమీపంలో తెల్లవారుజామున ఎలుగుబంటి సంచరించినట్లు స్థానికులు తెలిపారు. దీంతో అటుగా వెళ్తున్న స్థానికులు దానిని ఈళలు, కేకలు పారద్రోలే ప్రయత్నం చేశారు. ఆలయ సమీపంలోని వసతి గృహ సమీపంలో పంటపొలాల్లోకి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుందని ఆలయ సిబ్బంది భక్తులను అప్రమత్తం చేశారు. అంతేకాక అటవీశాఖ అధికారులకు సమాచారం అందించామని ఆలయ అధికారులు గ్రామస్థులు తెలిపారు. ఏదిఏమైనప్పటికి గత రెండు రోజులుగా ఎలుగుబంటి సంచారంతో భక్తులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు సరైన చర్యలు తీసుకొని భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# అమరావతి భారీ స్కామ్

## ఎంపీ విజయసాయిరెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణం పేరిట చంద్రబాబు భారీగా అవినీతికి పాల్పడ్డారని వైకాంగ్రెస్‌పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయరెడ్డి ఆరోపించారు.అస్స లు అమరావతి అనేదే భారీ స్కామ్ అన్నారు.ఈ స్కామ్‌లో చంద్రబాబు రూ.లక్షల కోట్లు దోచుకుతిన్నారన్నారు. ఎక్స్ (ట్వీటరు) వేదికగా విజయసాయిరెడ్డికి ఐటీ నోటీసుల వ్యవహారంలో చంద్రబాబు బదులు చెప్పాలని మరోసారి ట్వీట్ చేసారు.ఐటీ రిటర్నుల్లో చూపని ఈ రూ.118కోట్లును అక్రమ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదో చెప్పాలంటూ నోటీ సులు జారీ చేసింది. ఇన్‌ఫ్రా కంపెనీల నుంచి ముడుపుల రూపంలో తీసుకున్న రూ.118 కోట్లను లెక్క చూపని ఆదాయంగా పరిగణిస్తూ,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఐటీ శాఖ పేర్కొంద న్నారు.తాను వ్యాఖ్యానించినట్లుగానే అమరావతి అనేది భారీ స్కామ్ అన్నారు.డొల్ల కంపెనీల ద్వారా చంద్రబాబు ముట్టిన రూ.118కోట్లు సముద్రంలో నీటి బొట్టులాంటివన్నారు.

# ధార్మికసంస్థ టిటిడిలో అభివృద్ధిపై తిరుపతిలో మేధావుల సదస్సు

## బ్రహ్మోత్సవాల అనంతరం పవర్‌పాయింట్ ప్రెజంటేషన్



**తిరుమల, సెప్టెంబర్ 2ప్రభాతవార్త ప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు, ధర్మప్రచారాని పెద్దపీట వేయడం, శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఆలయాల నిర్మాణం,పురాతన ఆలయాల అభివృద్ధి తదితర అంశాలపై చేపట్టిన మంచి పనులు దేశవ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసేలా త్వరలో మేధావుల సదస్సు జరగనుంది. టిటిడిపై,అధికారుల పనితీరుపై వస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు ఈ సదస్సు ముఖ్యఉద్దేశ్యం కానుంది. ఇందుకు 2019 జూన్‌నుండి 2023 ఆగస్టు వరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, సామాన్య భక్తులకు సులభ దర్శనం, ఎస్ఎస్‌డి టోకెన్ల అమలు, విఐపి బ్రేక్ దర్శనాల్లో మార్పులు ,గదుల కేటాయింపులో నూతన విధానం వంటి అంశాలపై ఈ సదస్సులో మేధావులతో చర్చ,పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేయనున్నారు.

ఈ సదస్సు స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈనెలలో స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్స వాలు ముగిసిన తరువాత ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై ఉన్న భక్తివిశ్వాసాలను దెబ్బతీసేలా సోషల్‌మీడియాలో కొందరు దుష్ప్ర చారం చేస్తుడటం బాధాకరమని ఇఒ ఏవి ధర్మా రెడ్డి పేర్కొన్నారు.

# కన్నుల పండువగా రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం



బృందావనానికి ప్రత్యేక పూజలు చేస్తున్న పీఠాధిపతి



హెలికాప్టర్‌లో పూలవర్షం కురిపిస్తున్న దృశ్యం

**ఘనంగా ఉత్తరారాధన వేడుకలు**

**హెలికాప్టర్‌తో పూలవర్షం**

**వైభవంగా వసంతోత్సవం**

**భవిష్యవాణి వినిపించిన పీఠాధిపతి**

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**మంత్రాలయం, సెప్టెంబరు 2,ప్రభాతవార్త:** భక్తుల కోలాటాలు,గొరవయ్యల నృత్యాలు, హరిదాస కీర్తనలు,జయహో రాఘవేంద్ర అంటూ భక్తుల భక్తిపారవశ్యం మధ్య కొలిచేవారి కొంగుబంగారం శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్స వ వేడుకలు శని వారం మంత్రాలయంలో కన్నుల పండువగా జరిగాయి.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘ వేంద్రస్వామి మఠంలో 352వ సప్త రాత్రో త్స వాలలోభాగంగా ఉత్తరారాధన వేడుకలు ఘనంగా చేశారు. శ్రీమఠంపీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువజాము నుండే సుప్రభాతసేవ,నిర్మల విసర్జన సేవ, ఉత్స వ రాయర పాదపూజ,విశేష పంచామృతా భిషేకం,వేదవ్యాసుల పూజ,అలంకార సంతర్పణ, అష్టోదకం, కనకాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్స వ మూర్తులను శ్రీమఠం నుండి సంస్కృత పాఠశాల వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి రంగులు చల్లుకొని వసంతోత్స వం నిర్వహించారు.

ఉత్స వమూర్తుల ప్రతిమను మహారథంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పీఠాధి పతి మహారథంపైనుండి భక్తులకు భవిష్యవాణి వినిపించారు. శ్రీమఠం ముందుభాగంలో ఉన్న కారిడార్ నుండి ముఖద్వారం మీదుగా రాఘవేంద్ర స్వామి సర్కిల్ వరకుజయహో రాఘవేంద్ర అంటూ రాఘవేంద్రస్వామి నామస్మరణ చేస్తూ మహా రథోత్స వం నిర్వహించారు.శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు ప్రత్యేక హెలికాప్టర్‌తో మహా రథంపై స్వామివారికి పూలవర్షం కురిపించారు. దీంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు. మహా రథోత్స వం తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులకు శ్రీమఠం అధికారులు అన్నదానం, ఉచిత వైద్య సౌకర్యం, పార్కింగ్, తాగునీరు తదితర వసతులను కల్పించారు.ఈ మహా రథోత్స వంలో పలువురు రాజకీయ నాయ కులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి,వైసిపి యువజన నాయ కులు వై.ప్రదీప్‌రెడ్డి,మండల కన్వీనర్ భీంరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,సర్పంచ్ భీమయ్య తదితరులు పాల్గొని పీఠాధిపతిచే ఫల, పుష్ప, మంత్రాక్షతలతో ఆశీర్వదించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘనటలు జరుగకుండా డిఎస్‌పి సీతారామయ్య,సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణు గోపాల్ రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: రాఘవేంద్రస్వామి 352వ సప్త రాత్రోత్స వాల్లో భాగంగా శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఇందులో భాగంగా బెంగళూరు పట్టణానికి చెందిన డా.రక్షా కార్తీక్ నటన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్ వారు చేసిన భరతనాట్యం భక్తులను ఆకట్టుకుంది. హైదరాబాద్ పట్టణానికి చెందిన డా.నీలిమ సుదర్శన్ చేసిన కర్ణాటక సంగీత కచేరి భక్తులను అలరించింది.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్,ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి,పిఆర్‌ఓ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు జరిగినా మళ్లీ సిఎం జగనే

## మంత్రి కారుమూరి



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా,తాము పోటీకి సిద్ధంగా ఉన్నామని,మళ్ళీ తమనేత జగన్ సిఎంగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు స్పష్టం చేసారన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ పరిపాలనా విధానాల పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారన్నారు.తమ ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ మేరకే ఎన్నికలకు వెళ్తుందన్నారు.ఒక వేళ కేంద్రం జమిలి ఎన్నికలకు వెళ్తానంటే అందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం ఒకే జాతి.ఒకే ఎన్నిక విధానాన్ని అమలులోకి రావాలన్నా,సాంకేతికంగా పలు అంశాలను పాటించాలన్నారు.అందువలన ఆ విధంగా ఎన్నికలు జరిగినా కొన్ని నెలలు గడువు పడుతుందన్నారు. ఒక వేళ ఈఎన్నికలు షెడ్యూలు కన్నా ఒక రెండునెలలు ముందుకు వస్తాయో మోనన్నారు.ఎలా జరిగినా,ఎప్పుడు వచ్చిన తమ ప్రభుత్వం భారీ విజయం సాధిస్తుందన్నారు.తమ ప్రభుత్వం ఎంత సమర్ధవంతంగా పౌరసరఫరాల వ్యవస్థను నిర్వహిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అభినందించిం దన్నారు. కేంద్రం మనం ప్రజలకు దగ్గర వెళ్లి రేషన్ అందిస్తున్న తీరును మెచ్చుకుందన్నారు.చంద్రబాబు పాలనలో ప్రజలకు కందిపప్పు కుడా ఇవ్వలేద న్నారు.

ఈ విషయం ఆయన అనుకూల మాధ్యమాలకు తెలుసుకదా అన్నారు.మార్కెట్‌లో కందిపప్పు ధర రూ.150 ఉంటే,రేషన్‌షాపు ద్వారా తాము కిలో రూ.80కి ఇస్తున్నామన్నారు.కేంద్రం పుచ్చిపోయిన కందులు ఇస్తామంటే తాము వద్దన్నా మన్నారు. దానికి బదులుగా శనగలు ఇస్తామని చెప్పింది. అవి కుడా వద్దని, కంది పప్పు మాత్రమే కావాలని అడిగామన్నారు.దానికి కేంద్రం కుడా ఒకే చెప్పిం దన్నారు.త్వరలోనే అవి రాగానే ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు.విపక్షనేత చంద్రబాబుపై మంత్రి ఘాటైన పదజాలంతో ఐటి నోటీసు వ్యవహారంలో పలు ఆరోపణలు చేసారు. చంద్ర బాబును ఉద్దే శించి దివంగత నేత ఎన్టీ రామారావు చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు.

# మహానగరంలో ఆగని డ్రగ్స్ దందాలు

డి.మురళీధర్ అమర్‌నాథ్

హైదరాబాద్ మహానగరం మాదకద్రవ్యాల వినియోగంలో ముంబాయితో పోటీపడి దూసుకుపోతోందని ఓ అధ్యయన సంస్థ పరిశీలనలో చాలాకాలం క్రితమే తేలింది. అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ఐటి రంగంతోపాటు అనేక కార్పొరేట్ కంపెనీలు రావడం, రియల్ ఎస్టేట్ బలంగా వుండడం వంటి కారణాల వల్ల లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావడంతో దేశవ్యాప్తంగా అనేక నగరాలకు చెందిన యువత ఇక్కడకు వుండసాగింది. ఇదే సమయంలో ఈ యువతలో 25 శాతం వరకు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారడం శోచనీయమైన అంశంగా చెప్పాలి. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టేందుకు పోలీసు, అబ్కారీ విభాగాలతో పాటు కొత్తగా ఏర్పాటైన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అనేకచర్యలు తీసుకుంటున్నా ఇదంతా మిలమిల మెరుపులు, పైపై మెరుగులు అన్న చందంగానే వుందనే విమర్శలు వస్తున్నాయి. 2017లో హైదరాబాద్‌లో సంచలనాత్మక రీతిలో వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ రాకెట్ ఉదంతం మొదలుకొని తాజాగా రట్టయిన మాదకద్రవ్యాల స్కాం వరకు పరిశీలిస్తే పోలీసు, అబ్కారీ విభాగాల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మాదకద్రవ్యాల స్మగ్లర్లు పట్టుబడిన ప్రతీసారి పెద్దమొత్తంలో గంజాయి మొదలుకొని కొకైన్, నల్లమందు తదితర డ్రగ్స్ లభిస్తుండడం ఒక ఎత్తయితే ఆ తరువాతసాగే విచారణ అతీగతీలేకుండా పోతుండడం మరోఎత్తు. డ్రగ్స్ స్మగర్లను అరెస్టు చేసిన ప్రతీసారి పోలీసు, అబ్కారీ విభాగాల అధికారులు త్వరలో స్మగర్లకు సహకరించిన వారిని, వీరి నుంచి మాదకద్రవ్యాలను కొన్న బడా బాబులు, ఇతరుల భరతం పడతాం. వారి అంతు చూస్తాం అంటూ మీడియా ముందు హుంకరిస్తున్నా ఆ తరువాత జరిగే అనేకానేక పరిణామాల కారణంగా ఇప్పటి వరకు స్మగ్లర్లు మినహా బడా బాబులెవరూ అరెస్టు కాకపోవడం గమనార్హం. జంట నగరాలు, శివారు ప్రాంతాలలో మాదకద్రవ్యాల మాఫియా బలంగా వుందనేది కాదనలేని సత్యం. గంజాయి మొదలుకొని కొకైన్ వంటి ఏ రకమైన డ్రగ్స్ అయినా నిమిషాల వ్యవధిలో డోర్ డెలివరి అవుతుండడం బహిరంగ రహస్యమే. కొకైన్ వంటి మాదకద్రవ్యాల విషయంఅటుంచి గంజాయి గురించి ఎంత చెప్పినా తక్కువే నని అనాలి. ఒకప్పటి గుడుంబా డెన్‌లన్నీ నేడుగంజాయి వనాలుగా మారిపోయినా సర్కారీ విభాగాలు ఏమీ చేయలేకపోతున్నాయి. పాఠశాల విద్యార్థులు మొదలుకొని కాలేజి విద్యార్థులు, ఐటి ఉద్యోగులు బడాకంపెనీల్లో పనిచేసే వారు, సినీరంగంలో వున్న ప్రముఖులు ఇలా అనేకరంగాల వారిని డ్రగ్స్ మాఫియా తన ఉచ్చులో లాగడం విదితమే. 2017 జూన్ నెలలో వెలుగు చూసిన డ్రగ్స్ మాఫియా తెలుగు సినీరంగాన్ని ఓ కుదుపు



కుదిపేయడం తెలిసిందే. అప్పట్లో పదుల సంఖ్యలో సినీరంగ ప్రముఖులను అబ్కారీశాఖ విచారించింది. నైజీరియన్ డ్రగ్స్ డాన్ కెల్విన్‌గ్యాంగ్ తెలుగు సినీ ప్రముఖులకు మాదకద్రవ్యాలను ఎలా సరఫరా చేసిందనేది కూడా అప్పట్లో అధికారులు రట్టు చేశారు. ఈ క్రమంలో పలువురు సినీ ప్రముఖుల రక్తం, గోళ్లు, తలవెంట్రుకల నమూనాలను కూడా సేకరించారు. దీని తరువాత కెల్విన్‌తో సంబంధాలున్న వారందరిని అరెస్టు చేస్తామని అబ్కారీశాఖ ప్రకటించినా ఇంతవరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. ఇదేసమయంలో కెల్విన్‌తో సంబంధాలున్న వారు ఇప్పటికీ దర్జాగా తిరుగుతున్నారు. అప్పట్లో కెల్విన్‌ను విడిచిపెట్టకుంటే అప్పటి అబ్కారీశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ అకున్ సబర్వాల్‌ను అంతమొందిస్తామని నైజిరియా నుంచి డ్రగ్స్ మాఫియా కేటుగాళ్లు ఏకంగా ఆయనకే ఫోన్‌లో బెదిరించారు. ఒక ఐపిఎస్ అధికారికి డ్రగ్స్ మాఫియా నుంచి ఫోన్ రావడం రాష్ట్రంలో ఇదే తొలిసారికాగా దీనిపై పోలీసుల విచారణ అతీగతీ లేకుండాపోయింది. దీని తరువాత నెథర్లాండ్ దేశానికి చెందిన మరో స్మగ్లర్ కమింగా ఏకంగా ఐటి కంపెనీలు, బడా వ్యాపారవేత్తలకు మాదకద్రవ్యాలు అందిస్తూ దొరికిపోగా ఈకేసులో కూడా బడాబాబులతో పాటు ఐటి కంపెనీల ఉద్యోగులు ఎవరినీ అరెస్టుచేయలేదు. కెల్విన్, కమింగాల తరువాత అనేక మంది నైజీరియన్లు, ఆఫ్రికా దేశస్తులు, ఇంకొందరు భారతీయులు మాదక ద్రవ్యాలు అమ్ముతూ పట్టుబడ్డారు. ఇదే సమయంలో గంజాయి అయితే లెక్కలేనంతగా పట్టుబడింది. కిలోల కొద్ది గంజాయి పట్టుబడిన ఉదంతాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. స్మగ్లర్లు అరెస్టయిన ప్రతీసారి అబ్కారీ, పోలీసు విభాగాల అధికారులు చెప్పేదొకటే త్వరలో ఈ కేసులతో సంబంధం వున్నవారిని కటకటాల్లోకి నెట్టుతాం. వారు ఎంతటి వారైనా వదిలేది లేదు. ఈ కేసుల విచారణకు ప్రత్యేక బృందాలను దింపుతున్నాం. ఇందులో అనుభవజ్ఞులైన అధికారులున్నారు అని స్మగ్లర్ల అరెస్టు సందర్భంగా అబ్కారీ, పోలీసు విభాగాలు చెబుతున్నా ఆ తరువాత ఈ కేసులతో సంబంధం వున్నవారు పట్టుబడుతున్న ఉదంతాలేవి కానరావడం లేదు. ఇదంతా గమనిస్తుంటే డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు విషయంలో పోలీసు, అబ్కారీ అధికారులు హడావిడి చేయడం మినహా ఆ తరువాత కేసుల గురించి పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. 2017 నుంచి ఇప్పటి వరకు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో పోలీసులతో పాటు అబ్కారీ విభాగాలు 300 మందికి పైగా మాదకద్రవ్యాల స్మగ్లర్లను అరెస్టు చేయగా వీరితో సంబంధాలున్న వారు, వీరి గురించి మాదకద్రవ్యాలు ఖరీదు చేసినవారు 50 మంది వరకు అరెస్టయి వుంటారు. మిగతా వారు ఏమయ్యారనేది తెలియడం లేదు.

ఇదిలావుండగా సాధారణంగా గంజాయితో పాటు మాదక ద్రవ్యాలు వాడేవారిలో బడా బాబులే ఎక్కువగా వుంటారు. వీరితో పాటు 30 శాతం సామాన్యులు వుంటారు. ఇందులో కొన్నిసార్లు సామాన్యులు మాదకద్రవ్యాలు కొనడం నుంచి అమ్మేస్థాయికి ఎదిగిన క్రమంలో పట్టుబడిన ఉదంతాలు వున్నాయి. అయితే ఇదే బడాబాబుల వరకు వచ్చేసరికి సీన్ రివర్స్ అవుతుండడం గమనార్హం. టాలీవుడ్‌ను కుదిపేసిన డ్రగ్స్ మాఫియా, ఆ తరువాత సంచలనం రేపిన ఐటిరంగం డ్రగ్స్ స్కాం, బడా పాఠశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగం వంటి అంశాలు ఈ కోవలోకే వస్తాయి. టాలీవుడ్ ఉదంతానే తీసుకుంటే అప్పట్లో సంచలనం రేపిన ఈ కేసుల్లో కనీసం 20 మంది తెలుగు సినీప్రముఖులు అరెస్టు కావాల్సి వుంది. ఇదే సమయంలో వంద మందిపై నేరాభియోగాలు దాఖలు చేయాల్సి వుంది, కానీ అబ్కారీ శాఖ విచారణ ఏదో సాదాసీదాగా సాగిందనే విమర్శలు వచ్చాయి. దీంతో పాటు ఐటి రంగం, బడా పాఠశాల్లో మాదక ద్రవ్యాల వినియోగంలో కూడా అనేక మంది బడాబాబులు తప్పించుకున్నారని అప్పట్లోనే వార్తలు గుప్పుమన్నాయి. అప్పటి అబ్కారీ శాఖ డైరక్టర్ అకున్ సబర్వాల్‌ను బెదిరించిన వారిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదు సరికదా? ఆఖరుకు బెదిరించిన నేరగాళ్లు ఎవరన్నదీ కూడా తెలియరాలేదు. ఇలా చెప్పుకుంటూపోతే అనేక డ్రగ్స్ స్మగర్ల అరెస్టు తరువాత జరిగే విచారణలోపోలీసు, అబ్కారీవిభాగాల వైఫల్యాలు అనేకం వున్నాయని చెప్పాలి. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్ స్మగ్లర్లు హైదరాబాద్‌లో సురక్షిత స్థావరాలను ఏర్పాటు చేసుకోగలిగారని పలువురు చెబుతున్నారు. వీరి భరతం పట్టాలంటే డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టుతో పాటు ఆ తరువాత సాగే విచారణ కూడా అంతే వేగంగా సాగాలని వారంటున్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు నిర్ణయించిన సర్కారు ఈ క్రమంలోనే టి.నాబ్‌ను ఏర్పాటు చేయడం తెలిసిందే. టి.నాబ్ ఏర్పాటుకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పేరిట ప్రత్యేక విభాగాలు పనిచేసేవి. ఇప్పుడు ఇవన్నీ టి.నాబ్‌లో విలీనం అయ్యాయి. కాగా టి.నాబ్ ఏర్పాటయ్యాక రాష్ట్రంలో ఇప్పటి వరకు వందమందికి పైగా కరుడుగట్టిన డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడగా ఇందులో పదిమంది వరకు విదేశీయులు కూడా వున్నారు. ఇందులో అనేక మంది ఏళ్ల తరబడి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టిన వారు కూడా వున్నారు. ●

డ్రగ్స్ స్మగ్లర్ల విషయంలో టి.నాబ్ కఠినంగానే వుంటున్నా మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ఆగకపోవడంతో స్మగ్లర్ల ఆర్థిక మూలాలను ధ్వంసం చేయాలని సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగానే కేంద్ర నార్కోటిక్ విభాగంలో వున్న స్మగ్లర్స్ అండ్ ఫారిన్ ఎక్సేంజ్ మానిప్యులేటర్స్ (సఫేమా) చట్టం 1976ను అమలు చేసేందుకు టి.నాబ్ రెడీ అయ్యింది. దీని తరువాత ఇటీవల టి నాబ్ అధికారులు శివార్లలోని నానక్‌రాంగూడకు చెందిన ముగ్గురు గంజాయి స్మగ్లర్లను అరెస్టుచేశారు. వీరివద్దనుంచి సుమారు 50లక్షల రూపాయల గంజాయిజప్తు చేశారు. ఇదే సమయంలో వీరిపై సఫేమా చట్టం అమలుచేసి వారి వద్ద గంజాయి తరలించేందుకు వాడిన స్కార్పియో వాహనంతో పాటు గంజాయి స్మగ్లింగ్‌ద్వారా సంపాదించిన రెండు ద్విచక్ర వాహనాలు, రెండు కోట్లరూపాయల విలువ చేసే రెండుఇళ్లు, 43లక్షల రూపాయల విలువ చేసే ప్లాట్, 16 బ్యాంకుల్లో వున్న 1.53 కోట్ల రూపాయల ఎఫ్‌డిలు జప్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కేసుల్లో పట్టుబడ్డ నేరగాళ్లపై సఫేమా చట్టం అమలు చేయడం ఇదే తొలిసారిగాచెప్పాలి. ఈచట్టంఅమలుతో జప్తు అయిన నేరగాళ్ల స్థిర, చరాస్తులను వారు అమ్మేందుకు వీల్లేదు. ఇళ్లలో వారువుండే అవకాశంవున్నా వీటినిఎవరికీ అమ్మేందుకు కుదరదు. జప్తుఅయిన వాహనాలు సర్కారుపరం అవుతాయి. ఈ ఆస్తులను చెన్నైలోని కేంద్ర నార్కోటిక్ బ్యూరో దక్షిణాది రాష్ట్రాల విభాగానికి దఖలు చేస్తారు. ఈఆస్తులు ఎలాసంపాదించారనే దానిపై డ్రగ్స్ స్మగ్లర్లు నిర్ణీతగడువులోగా ఆ విభాగం అధికారులకు వివరాలుఅందించాల్సి వుంటుంది. ఈ వివరాలతో అధికారులు సంతృప్తి చెందకపోతే ఆ ఆస్తులు నార్కోటిక్ విభాగం అధికారులు అధికారికంగా వేలం వేసి వచ్చిన డబ్బును కేంద్రప్రభుత్వ ఖాతాలో జమాచేస్తారు. అలాగే బ్యాంకుల్లోవున్న ఎఫ్‌డిలపైనా నిందితులు సకాలంలో వివరాలు ఇవ్వకుంటే వీటినికూడానార్కోటిక్ విభాగం జప్తుచేసి కేంద్రంఖాతాలోవేస్తుంది. ఇదంతా ఏడాదికాలంలోనే జరిగిపోతుంది. నిందితులకు కఠిన శిక్షలు కూడా పడతాయి.

---

విశ్లేషణ

అరుణాచల్‌ప్రదేశ్

# పొలిమేర పేచీ..

ఎ.వి.వి ప్రసాద్

గిల్లికజ్జాలు పెట్టుకోవడంలో చైనా తర్వాతే ఎవరైనా. ఈ విషయం ప్రపంచంలోని అన్ని దేశాలకు అనుభవంలోకి వచ్చినదే. అది మనకు మరికొంచెం ఎక్కువ. అరుణాచల్ ప్రదేశ్‌ను తమ హద్దులలోని భూభాగంగా పేర్కొంటూ చైనా ప్రభుత్వం గతవారం విడుదల చేసిన అధికారిక మ్యాప్‌ను చూస్తే డ్రాగన్ ఎంత జిత్తుల మారి వైఖరి అవలంభిస్తున్నదో అర్థమవుతుంది. జోహాన్నెస్ బర్గ్‌లో 'బ్రిక్స్' సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ముఖాముఖి చర్చలు జరిపారు. కరచాలనాలు చేసుకొన్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అన్నీ బాగానే ఉన్నాయి. కానీ మోడీ తిరిగి ఢిల్లీ చేరుకోగానే, చైనా ఆ మ్యాప్‌ను విడుదల చేయడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. అరుణాచల్‌తోపాటు అక్సాయ్‌చిన్ ప్రాంతం కూడా చైనా తమదే అంటోంది. తైవాన్, దక్షిణ చైనా సముద్ర ప్రాంతాలు కూడా తమ దేశ పరిధిలోనివే అని చైనా వాదిస్తోంది. చైనా తనహద్దులు దాటి, విస్తరణ కాంక్షతో అనేక దేశాలలోని ప్రాంతాలను తమవే అని చెప్పుకోవడం కొత్తకాకపోయినా, గతంలో మ్యాప్ విడుదల చేసినప్పుడు కూడా ఇలాగే చేస్తే భారత్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో కూడా తీవ్ర నిరసనను ప్రకటించింది. మోడీ చర్చలు జరిపినప్పుడల్లా తర్వాతి మ్యాప్‌లో సవరణలు చేస్తామని జిన్‌పింగ్ అనడం కూడా జరిగింది. ఇంతకు ముందు నాలుగు మ్యాప్‌లలో ఏవిధంగా అరుణాచల్‌ను చైనా అంతర్భాగంగా ప్రకటించిందో, ఎలాంటి మార్పు చేయకుండా గతవారం విడుదల చేసిన మ్యాప్‌లోనూ ప్రకటించింది. అరుణాచల్ అంతా తనదేనని ప్రకటిస్తున్న చైనా గత ఆరేళ్లుగా అక్కడి 32 ప్రాంతాల పేర్లు కూడా మార్చివేసి, వాటికి చైనీస్ పేర్లు జోడించి మ్యాప్‌లో ప్రకటించడం మొదలుపెట్టింది. భారతీయ పేర్లను మార్చివేసి చైనా పేర్లు పెట్టడం వల్ల ఆ ప్రాంతాలు తమవే అని వాదించడానికి చైనాకు మరింత అవకాశం ఏర్పడుతోంది. అరుణాచల్‌కు ఆవలివైపున సరిహద్దుల వెంబడి సకల సౌకర్యాలతో కాలనీలు ఏర్పాటు చేయడం ద్వారా భారతీయులు అక్కడికి వలస పోయేందుకు వీలు కలిగిస్తోంది. దాదాపు ఆరు దశాబ్దాల క్రితం ఆక్రమించిన అక్సాయ్‌చిన్ ప్రాంతాన్ని ఇప్పుడు చైనా ఒకరణక్షేత్రంలా మార్చివేస్తోంది. అక్కడ సైనిక కార్యకలాపాలు ఉధృతంచేసి, భారీ నిర్మాణాలు చేపట్టినట్లుకూడా ఇటీవల కొన్నిచిత్రాలు అంతర్జాతీయ మీడియాలో రావడాన్ని బట్టి చైనా ఎన్ని కుట్రలకు పాల్పడుతున్నదో అర్థమవుతుంది. అక్సాయ్‌చిన్1950ల నుంచి మన లడఖ్‌లో భాగం గానే ఉంది. 1962 యుద్ధంలో దానిని చైనా ఆక్రమించింది. ఉత్తర లడఖ్‌లోని సరిహద్దు ప్రాంతం శత్రుదుర్భేద్యం గానే చాలాకాలం ఉన్నా, స్నేహం నటిస్తూనే చైనా ఆ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో, అవి వెలుగులోకి వచ్చే సరికి చాలాకాలం పట్టడంతో ఈలోగా జరిగిననిర్లక్ష్యం కారణంగా పరిస్థితి చేయి దాటిపోయింది. అక్సాయ్ చిన్ ప్రాంతంలో ఇప్పుడు చైనా బంకర్లు చాలానే కనిపిస్తున్నట్లు అమెరికా స్పేస్ టెక్నాలజీ కంపెనీ 'మాక్సర్' విడుదల చేసిన శాటిలైట్ చిత్రాల ద్వారా తెలుస్తోంది. చైనా ఆక్రమణలు ఇప్పుడు తేలికగానే బయటపడుతున్నాయి. అయితే వాటిని నిరోధించడానికి భారత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటున్నదా? అన్న విషయంపైనే సందేహాలు ముసురుతున్నాయి. చైనా దురాక్రమణలు ఇవాళ మొదలైనవి కావు. అయిదారు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. వాటిని మొదట్లోనే సమర్థవంతంగా అడ్డుకొనకపోవడంవల్లనే చైనా మరింతగా రెచ్చిపోవడానికి దారితీస్తోందనవచ్చు. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఎసి)కు తూర్పు ప్రాంతంలో చైనా సొరంగాలు తవ్వడాన్ని భారత్ గట్టిగా ప్రతిఘటించకపోతే ముందు ముందు మరిన్ని ప్రమాదాల్లోకి జారిపోవలసి వస్తుంది. దక్షిణ టిబెట్‌లో భాగంగా అరుణాచల్‌ప్రదేశ్ తమదేనంటూ ఇలాంటి మ్యాప్‌లు విడుదల చేయడం ద్వారా చైనా వాదిస్తోంది. గత ఏప్రిల్‌లో 11 ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడా నికి జిన్‌పింగ్ ప్రభుత్వం ప్రయత్నించినప్పుడు భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో అప్పటికి ఆ ప్రయత్నాన్ని విరమించింది గానీ, తాజా మ్యాప్‌లో తిరిగి ఆ 11 ప్రదేశాలకు ఎవరూ ఏమీ చేయలేరనే దురహంకారంవల్లనే చైనా ఈవిధంగా వ్యవహరిస్తున్నదని దీనితో స్పష్టమవుతోంది. 2017, 2021లో విడుదల చేసినమ్యాప్‌లలో 15ప్రదేశాల పేర్లనుమార్చివేసింది. చివరికి అరుణాచల్‌ప్రదేశ్‌నే 'జంగ్నాన్' గా మార్చివేసింది. అధికారిక జాతీయ పటాల జారీలో ఇలా చైనాప్రతీసారి పొలిమేర పేచీలనుపెంచుతున్నా భారత్ ప్రభుత్వాలు మాత్రంవాటిని గట్టిగా ప్రతిఘటించకపోవడం విచిత్రంగా కనిపిస్తుంది. ఆరున్నర దశాబ్దాలుగా చైనా, భారత్ మధ్య నిరంతర ఘర్షణ వాతావరణమే కొనసాగుతోంది. మరోవారం రోజుల్లో ఢిల్లీలో జి-20 సమావేశాలు జరగనున్నతరుణంలో ఈవివాదం పెల్లుబుకడం ఆలోచించవలసిన అంశం. నిరసనలు భారీగా వినిపించడం వల్లనోఏమో! జిన్‌పింగ్ తానుస్వయంగా ఆ సదస్సులకు రావలసిఉన్నా, రారనే అభిప్రాయమే వినిపిస్తోంది. జిన్‌పింగ్ వచ్చినా, రాకున్నా ఆ సమావేశాల్లో చైనా మెడలు వంచడానికి మన ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవలసి ఉంది. అరుణాచల్, అక్సాయ్ చిన్‌లను చైనా కన్నెత్తి చూడకుండా చేయాలి. చైనాను కట్టడి చేయడానికి కొత్తవ్యూహాలను రూపొందించుకోవాలి. చైనా కుతంత్రాలను కట్టడిచేయడానికి ఐక్యరాజ్య సమితిలోని మెజారిటీ సభ్యదేశాలతో ఏకగ్రీవతీర్మానం చేయించడానికి భారత్ ప్రయత్నిస్తేసమస్య కొంతవరకు దారిలోకిరావచ్చు. గతంలో కొన్నిప్రయత్నాలు జరిగాయి కానీ అవి ఫలించలేదు. వచ్చే సర్వసభ్య సమావేశం నాటికి ఈదిశగా ప్రభుత్వం మరోసారి గట్టిప్రయత్నం చేయవలసిఉంది. అంతర్జాతీయ సమాజం విధించే ఆంక్షలతోనే చైనాదురాక్రమణలకు అడ్డుకట్టపడుతుంది. ●



చైనా డ్రాగన్

---

విశ్లేషణ

సింగపూర్

# భారత సంతతి వ్యక్తికే పట్టం!

గన్ని మోహన్


ప్రపంచదేశాల్లో ప్రవాస భారతీయుల పరపతి నానాటికీ పెరిగిపోతోంది. భారతీయ మూలాలున్న వ్యక్తులు అటు రాజకీయంగాను, వాణిజ్యపరంగా కూడా పేరుప్రఖ్యాతులు సంపాదిస్తున్నారు. అమెరికా, లండన్, కెనడా దేశాలు ఇప్పటికే ప్రవాసులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అంతేకాకుండా తమ రాజకీయ చాతుర్యం, వ్యూహా త్మక నేపథ్యం కూడా ఇందుకు బాటలు వేస్తున్నాయి. ఇపుడు సింగపూర్‌లో కూడా అదే విధంగా భారతీయ సంతతికి చెందిన మాజీ డిప్యూటీ ప్రధానమంత్రి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. పలు దేశాల వారసులుగా బరిలోకి దిగినప్పటికీ ప్రధానంగా ఈ భారత సంతతి వ్యక్తికే సింగపూర్ ప్రజలు పట్టం కట్టారు. తార్మాన్ షణ్ముగరత్నం ఈవారంలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచారు. దశాబ్దకాలంలో మొట్టమొదటి సారిగా ఎన్నికల్లో పోటీ జరిగింది. సింగ పూర్ ఎన్నికల విభాగం 66 ఏళ్ల ఆర్థికవేత్తను ఇద్దరు ప్రత్యర్థుల కంటే ఎక్కువ ఓట్లు సాధించారని, 70.4 శాతం బాలట్లు రాబట్టుకోగలిగారని ప్రకటించింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి తాన్‌మెంగ్ డ్యూయి తార్మన్ షణ్ముగరత్నం ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఇప్పటివరకూ అధ్యక్షుడుగా ఉన్న హాలిమా యాకోబ్ స్థానంలో షణ్ముగరత్నం అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తారు. 2017 నుంచి ఇప్పటివరకూ కూడా యాకోబ్ పోటీలేని వ్యక్తిగా అధ్యక్షపదవిలో ఆరేళ్లపాటు కొనసాగారు. అధ్యక్షపదవికి ఎన్నికవ్వాలంటే సింగపూర్‌లో కఠిన నిబంధనలు అనుసరించాల్సి ఉంటుంది. అవినీతి నిరోధక దర్యాప్తులను వేగవంతం చేయడం, వాటికి ఆమోదం తెలపడంతో పాటు వీటో అధికారాలు, ఆర్థిక నిల్వలు పరిపుష్టి వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అధికారం లో ఉన్న పీపుల్స్ యాక్షన్‌పార్టీకి షణ్ముగరత్నం ఎన్నిక కొంతమేర బూస్ట్ ఇచ్చినట్లయింది. 1959 నుంచి సింగపూర్‌లో పిఎపి పాలన కొనసాగిస్తోంది. సుదీర్ఘ పాలనకాలంలో ఈపార్టీ కూడా రాజకీయ పరంగా కుంభకోణాల్లో చిక్కుకుని ఇపుడు కొత్త అధ్యక్షుడికి అవినీతి కుంభకోణాల దర్యాప్తు చేసేందుకు అధికారాలను కల్పిస్తోంది. కొత్త అధ్యక్షుడు ఇప్పటి వరకూ దీర్ఘకాలంపాటు ఆర్థిక మంత్రిగా కూడా పని చేసారు. పీపుల్స్ యాక్షన్‌పార్టీలో సుదీర్ఘకాలం గుర్తింపు కలిగిన నాయకుడిగా పేరుపొందారు. అధ్యక్షపదవికి ఎలాటి వివాదాలు, విమర్శలు ఎదుర్కొనేందుకు ఆస్కారం ఇవ్వకుండా ముందుగానే ఆయన తన ఉపప్రధాని పదవికి రాజీనామాచేసి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత ప్రభుత్వంతో ఆయనకున్న సంబంధాల కారణంగా ఎన్నికల ప్రచారంలో ఆయన స్వతంత్ర భావాలపైనా ప్రత్యర్థులు విమర్శలు సంధించారు. అయినాసరే షణ్ముగరత్నం వీటన్నింటినీ అధిగమించి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. సింగపూర్ అధ్యక్షపదవికి ఎన్నికవడం అంటే ప్రపంచ దేశాల్లో విజేతకు ప్రతిష్ఠాక రమైన అంశంగానే భావిస్తారు. రాజకీయేతర పదవిగాను, రాజ్యాంగబద్ధమైన పదవిగాను, నిష్పాక్షిక విధినిర్వహణ చేయాల్సిన పదవిగా సింగపూర్ ప్రజలు భావిస్తారు. సింగపూర్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆధ్వర్యంలో నడుస్తుంది. ప్రస్తుతం లీహీసెన్‌లూంగ్ ప్రధానిగా కొనసాగుతున్నారు. షణ్ముగరత్నం ఆర్థికమంత్రిగా కొనసాగిన పీపుల్స్ యాక్షన్ పార్టీయే అక్కడ ప్రభుత్వం నడుపుతోంది. శనివారం విడుదలయిన ఫలితాల్లో పిఎపి దీర్ఘకాలిక నేతకే పట్టం కట్టారు. ప్రత్యర్థులు ఎన్జీకాక్‌సాంగ్ కూడా ఆర్థిక నిపుణుడే. సావరిన్ వెల్త్‌ఫండ్ జిఐసిలో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అధికారిగా పనిచేసారు. ఎన్నికల్లో ఆయనకు 15.7శాతం మాత్రమే ఓట్లు లభించాయి. అలాగే మరో ప్రత్యర్థి బీమా కంపెనీ మాజీ అధిపతి ట్యాన్‌కిన్ లియాన్ సైతం షణ్ముగరత్నాన్ని నిలువరించలేకపోయారు. నేషనల్ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ తరఫున పోటీ చేసిన లియాన్‌కు 13.9శాతం ఓట్లు మాత్రమే లభించాయి. 2.5 మిలియన్ల సింగపూర్ ఓటర్లు దశాబ్దం తర్వాత గట్టిపోటీ మధ్య జరిగిన ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకుని తమకు నచ్చిన అభ్యర్థిని ఎన్నుకోగలిగారు. భవిష్యత్తుపట్ల ఎంతో విశ్వాసం ఉంచిన సింగపూర్‌ప్రజలు తనను గెలిపించారని, తనపై ఎంతో నమ్మకంతో తనకు విజయం ఇచ్చారని తార్మాన్ విజయోత్సాహంతో ప్రకటించారు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం కొనసాగిన తార్మాన్‌కు ఆర్థికపరంగా మంచి అనుభవం ఉంది. ట్రెజరీ నిల్వలు పెంపునకు ప్రణాళికలు, దేశ ఆర్థికపరిపుష్టిని పెంచడంలో ఆయనకే సామర్థ్యం మెండు అని అటు అధికార పార్టీ నాయకులేకాకుండా సింగపూర్ ఓటర్లు కూడా విశ్వసించారు. విదేశీ ప్రముఖులతో భేటీ పరంగాను, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి చేసే ప్రసంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. ఎలాంటి నిధులు డ్రా చేయాలన్నా కూడా సింగపూర్‌లో అధ్యక్షుడి ఆమోదం తప్పనిసరి అవుతుంది. అందువల్లనే ఆర్థిక నిల్వలకు దేశ అధ్యక్షుడు గేట్‌కీపర్‌గా వ్యవహరిస్తారని ఇప్పటికీ చెపుతుంటారు. ఇపుడు కొత్త అధ్యక్షుడుతోపాటు ఇప్పటివరకూ పనిచేసిన హాలిమా యాకోబ్, టోని టాన్‌లు కూడా పిఎపి పార్టీనుంచి వచ్చినవారే కావడంతో ఆరుదశాబ్దాలుగా సింగపూర్‌లో పీపుల్స్ యాక్షన్‌పార్టీ అప్రతిహతంగా కొనసాగుతున్నదని స్పష్టం అవుతోంది. సింగపూర్‌లో భారతీయ మూలాలున్న వ్యక్తులు అత్యధికంగా ఉన్నారు. దక్షిణభారత్ నుంచి వెళ్లినవారే ఎక్కువమంది ఉన్నారు. వీరంతా వాణిజ్యరంగాల్లో స్థిరపడి అటు రాజకీయంగా కూడా నిలదొక్కుకుంటున్నారు. అలాంటి వారిలో ప్రముఖుడుగా ఇపుడు షణ్ముగరత్నం నిలిచారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



షణ్ముగరత్నం

---

# ఎన్నికల ముందైనా సీమ ప్రాజెక్టులకు మోక్షం లేదా?



వి.శంకరయ్య

తెలుగుదేశం హయాంలో రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులపై అటూ ఇటూగా బడ్జెట్ కేటాయింపుల మేరకు నిధులు వ్యయం చేస్తూ చివరదశలో కొన్ని కొత్త ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతులు ఇచ్చి టెండర్లు కూడా పిలిచారు. వీటిలో కొన్ని పనులుకూడా మొదలైనవి. సీమలో బాగా వెనుకబడిన ప్రాంతంగా పరిగణించే ఉమ్మడి అనంతపురం జిల్లా ఉమ్మడి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి చెందిన భైరవానితిప్ప పేరూరు ఎత్తిపోతలు వేదవతి ఆర్డీయస్ కుడికాలువ కొంత మేర గుండ్రేవుల పథకాలు ఈ లిస్ట్‌లో ఉన్నాయి. దురదృష్టమేమంటే రాయలసీమ బిడ్డ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత ఒక్క కలంపోటుతో అన్నీ అటకెక్కాయి. తర్వాత ఏం జరిగింది. వివరించనక్కర్లేదు. అయితే ఇటీవల టిడిపి అధినేత చంద్రాబాబు నాయుడు తన హయాంలో రాయలసీమ ప్రాజెక్టులపై వ్యయం చేసిన నిధులు వైసిపి పాలనలో చేసి ఖర్చు గణాంకాలతోసహా తన పర్యటనలో వివరించడం సీమలో ఆసక్తికర చర్చకు దారితీసింది. నాలుగున్నరేళ్ల గడచిపోయి ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తుదకు తను పునాది రాళ్లు వేసిన పథకాలైనా నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించి ఉండాలి. ఆ జాడ కన్పించడం లేదు. ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ఎన్ని అమలు చేసినా కొన్ని దశాబ్దాలుగా రాయలసీమలో నీళ్ల కోసం తపించే సెంటిమెంట్ ముందు దిగదుడుపనే అంశం గుర్తించినట్లు లేదు. రాయలసీమలో కర్నూలు కడప, అనంతపురం జిల్లాల వాసులు డిమాండ్ చేస్తున్న సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం గురించి కనీసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయలేదంటే ఏమని భావించాలి? సీమకు చెందిన ఎమ్మెల్యేలకు అంతకన్నా పట్టడం లేదు. గతంలో ఈ సెంటిమెంట్ ఒడిసిపట్టుకోవడమే కాకుండా పెంచి పోషించిన డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞం మొదలుపెట్టి మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన వారసత్వం ఉందని భావించే 2019 ఎన్నికల్లో సీమ ప్రజలు ఏకపక్షంగా తీర్పుఇచ్చారు. తదనంతర పరిణామాలతో జగన్మోహన్‌రెడ్డి నేడు ఏ మేరకు నష్టపోతారో 2024 ఎన్నికల్లో తేలవలసి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు పొందింది. నేడో రేపో సీతమ్మసాగర్‌కు లభించనున్నది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కన్నా మెరుగైన అనుకూలతలున్న రాయలసీమ ఎత్తిపోతలతోపాటు పలు సీమ పథకాల గురించి రాష్ట్రప్రభుత్వం మరిచిపోయింది. యేటా కోట్లాది రూపాయలు బటన్ నొక్కి ఉచితాలు పంపకం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనకు రాజకీయ జన్మఇచ్చి తరతరాలుగా నిత్యక్షామపీడిత ప్రాంతంగా ఉన్నరాయలసీమ ప్రాజెక్టుకు యేటాపదివేల రూపాయలు వ్యయం చేయలేదనే వ్యధ అసంతృప్తి నేడు సగటు సీమవాసుల్లో బలంగా ఉంది. దక్షిణ తెలంగాణ యెడల తెలం గాణ ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధాశక్తులు ఆంధ్రప్రదేశ్‌లో కరవైం దని వాపోతున్నారు. తుదకు కేంద్రప్రభుత్వం నుండి పలు పథకా లకు నిధులు రాబట్టడంతో వైఫల్యం చెందుతున్నదనే భావన సర్వత్రా ఉంది. 2022లో కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం ఉన్న సమయంలో అప్పర్ భద్ర ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రక టించే సమయంలో కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల వద్ద ఫైల్ కదిలిన తీరు పరిశీలించితే ఎవరైనా ముక్కుమీద వేలు వేసుకోవలసినదే? కాని నేటి పరిస్థితుల్లో రాజ్యసభలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం గట్టెక్కాలంటే వైసిపి పార్టీ సభ్యుల అండ తప్పనిసరి. కాని ఈ సదవకాశాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గొంతెండిపోతున్న రాయలసీమ లాంటి మెట్ట ప్రాంతంలో ప్రాజె క్టులకు నిధులు వివిధ రకాల అనుమతులు పొందటానికి ఉప యోగించడం లేదు. తుదకు చట్టబద్ధత గల ప్రత్యేక ప్యాకేజి గల్లంతైంది. పలు రకాలుగా అప్పులు పొందడం కేంద్రం నుండి వచ్చే నిధులు దారి మళ్లించితే అభ్యంతరాలు లేకుండా చూసు కోవడానికి ఉపయోగించుకొనే పనిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మునిగి తేలుతున్నారనే అభిప్రాయం సీమలో క్రమేణా బలపడుతోంది. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన హయాంలో ప్రతిపాదించిన దుమ్ముగూడెం సాగర్ టెయిల్ పాండ్ అటకెక్కించి దాని స్థానంలో నిర్మిస్తున్న సీతమ్మ సాగర్‌కు రేపోమాపో పర్యావరణ అనుమతులు లభించనున్నాయి. పక్క రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంపై నిత్యం విమర్శనాస్త్రాలు సంధించుతూనే మరోవైపు బేరసారాలతో లాబీ చేయించుతూ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్ కన్నా ముందున్నారు. వాస్తవంలో కేంద్రం జలవనరుల శాఖలో తెలంగాణకున్న బలమైన లాబీ ఆంధ్రప్రదేశ్‌కు లేదు. రాయలసీమ ఎత్తిపోతల లాంటి పథకాలకు పర్యావరణ అనుమతులు లభించితే పాక్షికంగానైనా వెంటనే నిర్మాణం సాగించవలసి ఉంటుంది. అందుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవనీ ఫలితంగా కాలయాపన చేస్తున్నారనే భావన లేకపోలేదు. ఇంతకీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కొత్త ప్రాజెక్టు. అపెక్స్‌కౌన్సిల్ అనుమతి అవసరం. ముఖ్యమంత్రి కెసిఆర్ పాతజీవోలు చూపెట్టి కొత్తగా పరిపాలన అనుమతులు ఇచ్చి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు బదులు కాళేశ్వరం నిర్మిస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కూడా ఆ కోవకు చెందినదే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూరాల రిజర్వాయర్ నుండి 70 టియంసిల జలాలు ఎత్తిపోతలకు 'డిపిఆర్' తయారు చేయమని జీవో నెంబరు 72తో 2013 ఆగస్టు 8వ తేదీ ఆదేశాలు ఇచ్చారు. ఈ లోపు రాష్ట్ర విభజన జరిగింది. తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ జీవో నెంబర్ 105తో 2015 జూన్ 10వ తేదీ పరిపాలనలో అనుమతి ఇచ్చారు. అది కూడా జూరాలకు 180 కిలోమీటర్ల కింద భాగంలో 90 టియంసిలు లిఫ్ట్‌ను ప్రతిపాదించారు. కృష్ణ యాజమాన్య బోర్డు నెలకొల్పి నోటీఫై చేసిన తర్వాత కేంద్ర జలవనరుల శాఖ ఇచ్చిన ఆదేశాలు ఏమంటే ఏ పథకమైనా స్థలం మార్చినా ప్రాజెక్టుల నీటి నిల్వ సామర్థ్యం మారినా కొత్త ప్రాజెక్టుగానే భావించబడుతుందని స్పష్టత ఇచ్చారు. కానీ ఈ అవకాశాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపరంగా సాంకేతికంగా తుదకు రాజకీయంగా ఏమాత్రం ఉపయోగించుకోవడం లేదు. ఈ ప్రమాదం ముందుగానే పసిగట్టిన కెసిఆర్ 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి రాకుండా జగన్మోహన్ రెడ్డికి అన్ని విధాలా అండదండలిచ్చారు. ఈ వ్యూహం కెసిఆర్‌కు బాగా కలిసొచ్చింది. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో ఎన్ని జిమ్మిక్కులు చేసినా నీటివాటా విడుదల యాజమాన్యబోర్డు పరిధిలో ఉన్నందున ఈ వైతరణి నదిదాటడం అంత సులభం కాదు. కాగా టిడిపి హయాంలో 2016 సెప్టెంబర్ 21వ తేదీ జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అప్పట్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కొత్తదని వాదించడం ఈ పథకంతోపాటు దిండిఎత్తిపోతల పథకం నిర్మాణం నిలుపుదల చేయాలని తీర్మానించడం జరిగింది. కాని ఈ పథకాల నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం కొనసాగించింది. తదుపరి కేంద్రమంత్రి షెకావత్ ఆధ్వర్యంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంగురించి పెద్దగా పట్టుబట్టలేదు. తదుపరి ఈ అంశం గ్రీన్‌ట్రిబ్యునల్‌కు వెళ్లింది. గమనార్హమైన అంశమేమంటే గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులు లేవనిఆదేశాలు ఇచ్చినతర్వాత కూడా తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం నిర్మాణం సాగించింది. మరీ అన్యాయమే మంటే క్యారీ ఓవర్ కింద ఉన్న 150 టియంసిల్లో 125 టియం సిలు కేటాయించాలని ఆ మధ్య బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌ముందు అఫిడవిట్ వేసింది. తుదకు గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించిన 1480 టియంసిల్లో ఏపి వాటా కేవలం 510 టియంసిలుగా వాదన మొదలుపెట్టింది. కేంద్రంతో ఒకవైపు పోరాటం సాగిస్తూ గోదావరిలో నీటిలభ్యతపై కేంద్ర జలసంఘం నుండి తనకు అనుకూలంగా నివేదిక తెప్పించుకోవడం కొసమెరుపు. ●



విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
# వార్త
ఆదివారం, 3 సెప్టెంబరు 2023


## వైభవ్ జ్యూయలర్స్ స్వర్ణకమలం వితరణ




8లో

## మరుపురాని మహానేత వైఎస్సార్

### నగర మేయర్ గొలగాని హారివెంకట కుమారి



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మరుపురాని మహానేత వైఎస్ఆర్ అని సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడుగా ఉన్నారని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. శనివారం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా బీచ్‌రోడ్డులోని ఒక హోటల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త పార్లమెంటు సభ్యుడు ఎంవివి సత్యనారాయణ, వైఎస్సీర్సీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మిగతా 8లో



డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కుమారుడు వివాహానికి విజయవాడ ఏ1 కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి అమర్, తదితరులు

## ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత సీఎం డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి



8లో

## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన పోర్టు చైర్‌పర్సన్ డా. ఎం.అంగముత్తు


8లో



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలో రాజశేఖర్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ వై.వి.సుబ్బారెడ్డి (విశాఖపట్నం - ప్రభాతవార్త)

## అమరావతి అనేది అతిపెద్ద స్కాం

### రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



జగదాంబ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

టిడిపి ప్రభుత్వ హయాంలో అమరావతి ల్యాండ్ పూలింగ్ స్కీమ్, క్యాపిటల్ సిటి మాస్టర్‌ప్లాన్ తయారీ దేశంలో అతిపెద్ద స్కామ్ అని రాజ్యసభ సభ్యుడు వైఎస్సార్‌సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఈమేరకు ఒక ప్రకటనను విడుదల చేశారు. అమరావతి కాంట్రాక్టులు దక్కించుకున్న షాపూర్జీపల్లోంజి, ఎల్ అండ్ టి సంస్థల నుంచి సబ్ కాంట్రాక్టుల పేరుతో కమిషన్ గా తీసుకున్న రూ.118 కోట్ల లెక్క చూపని ధనం గురించి ఏం సమాధానం చెబుతారని చంద్రబాబుకు ఆయన ప్రశ్నించారు. సెల్ కంపెనీల ద్వారా టిడిపి అధినేత చంద్రబాబుకు ముట్టిన రూ.118 కోట్లు ఆయనకు (చంద్రబాబు) సముద్రంలో నీటిబొట్టుతో సమానమని చెప్పారు. ఇందులో భాగస్వామి సింగపూర్ మంత్రి, చంద్రబాబు సన్నిహితుడు ఈశ్వరన్ అరెస్టయ్యారని ఆయన గుర్తుచేశారు. సిఆర్‌డిఎ ప్లానింగ్‌లో అక్రమాలు, అసైన్డ్ భూముల కొనుగోల్లు ఇంకా లక్ష కోట్ల వ్యవహారాలు బయటకు రావాల్సి ఉందన్నారు. చంద్రబాబు పొత్తుకోసం ఢిల్లీ వెలితే పాత ఐటికేసు మీడియా ద్వారా వెలుగు చూసిందన్నారు. తవ్వితీయాలే గానీ ఇలాంటివి పది వేల అక్రమాలు బయటపడతాయని చెప్పారు. వ్యవస్థలను మ్యానేజ్ చేయడం, ఢిల్లీలో చక్రం మిగతా 7లో

## వ్యసనాల నుంచి విముక్తి కలిగిస్తున్నారంటే మీరు దేవుని సేవ చేస్తున్నట్లే

### విశాఖ పార్లమెంటరీ ఇన్‌చార్జి శ్రీభరత్


7లో

## విశాఖ పోర్టు అధారిటీ పరిధిలో 333.56 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభం

### నౌకాయానం రవాణా, ఆయుష్ శాఖామంత్రి శర్బానంద సోనోవాల్




8లో

## 33వ వార్డులో స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు


7లో


## అభివృద్ధికి దిక్సూచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి -కె కె రాజు




విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టాభిరెడ్డి గార్డెన్స్ వద్ద వానప్రస్త వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవీయతను జోడించిన మహానీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభివృద్ధికి దిక్సూచిగా నిలిచారని మిగతా 7లో

## రాళ్ళా బిళ్ళా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుచేసిన సోలార్ మిషన్ ఆదిత్య ఎల్ వన్ విజయవంతం అవ్వాలి




విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

విశాఖ సంపత్ వినాయక దేవాలయం వద్ద రాళ్ళా బిళ్ళా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసిన సోలార్ మిషన్ ఆదిత్య ఎల్ వన్ విజయవంతం అవ్వాలని దేశవ్యాప్తంగా ఆలిండియా ఓబీసీ అసోసియేషన్ దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాలు వద్ద ఆదిత్య యల్ యన్ విజయవంతంగా దూసుకువెళ్ళాలని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా విశాఖపట్నం సంపత్ వినాయక దేవాలయం వద్ద రాల్లా బిల్లా ఇంటర్నేషనల్ స్కూల్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని పూజా కార్యక్రమాలు వంద కొబ్బరి కాయలు గణపతికి మొక్కగా తీర్చుకొని ఈరోజు ప్రయోగిస్తున్న ఆదిత్య ఎల్ వన్ విజయవంతంగా జరగాలని చేసిన కార్యక్రమం అద్భుతంగా విజయవంతం అవ్వాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆదిత్య ఎల్ఎన్ విజయవంతమైన సందర్భంగా భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్లు దగ్గరకు సూర్యుని నిశ్చయంగా పరిశీలించే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఇలాంటి విజయాన్ని భారతదేశ ప్రజలకు అందించిన భారతదేశ ప్రధాని మంత్రి నరేంద్రమోడీకి ఇస్రో చైర్మన్ అభినందనలు పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.


## జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ 472/9 ముఖ్య ఎన్నికల కమిటీ అధికారిగా రొంగలి జగన్నాథం




విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ 472/09 నూతన కార్యవర్గము (2023-2025)ను ముఖ్య ఎన్నికల కమిటీ అధికారి రొంగళి జగన్నాధం ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేయడము జరిగింది. చైర్మన్ రొంగళి జగన్నాధం, గౌరవ అధ్యక్షులుగా వి.సత్యనారాయణ, కన్వీనర్‌గా రాజన వెంకటరావు, ఆడిటర్‌గా యస్ రవీంధ్రనాథ్, అధ్యక్షులుగా గొంప చంద్రమౌళి, ప్రధానకార్యదర్శిగా రంధి సాధురావు, ట్రజరీర్‌గా ఆర్ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్ను నరసింహారావు, ఉపాధ్యక్షులుగా పిఎస్ ప్రసాద్, పీపే రాజు, పివిఎస్ రాజు యమ్ సంజీవరెడ్డి, బి రామానాయుడు, జాయింట్ సెక్రటరీలు పిల్లా సూరిబాబు, గుర్రాల దేముడు, రాజన రాంబాబు, టి.లక్ష్మారెడ్డి, ఆర్గనేజింగ్ సెక్రటరీ అల్లు గోవింద్ జాయింట్ ట్రెయిజరీగా యస్ శ్రీనివాస్ ముఖ్య సలహాదారులుగా పైలా కృష్ణారావు, వైఈవి ప్రసాద్, జి వీరభద్రారావు, సిహెచ్ ప్రసాదరావు, ఆర్ అప్పలనాయుడు ఎం వి కోవడము జరిగింది.

# ఘనంగా డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు



మాధవధార, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

51వ వార్డు పార్టీ కార్యాలయంలో 51వ వార్డు కార్పొరేటర్ కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ ఆధ్వర్యంలో దివంగత మహానేత స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం రెయ్యి వెంకటరమణ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి (8 జూలై 1949-2 సెప్టెంబర్ 2009) అలాగే ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2004లో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజున రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించారు. దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న గ్రామీణ ప్రజల కోసం తెల్లకార్డు ఏర్పాటు చేశారు. ఆరోగ్యశ్రీ ఏదైనా అవసరమైన శస్త్రచికిత్సకు 200,000 వరకు మొత్తం ఖర్చును చెల్లించడానికి ఏర్పాటు చేశారు. ఉచిత అంబులెన్స్ సర్వీస్ 108 ద్వారా ప్రారంభించారు. అలాగే పావలా వడ్డీ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాలు, వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి 3%వడ్డీకి రుణాలు అందించారు. అణగారిన వర్గాలకు కాలేజ్ ట్యూషన్ పూర్తి రీయింబర్స్‌మెంట్, మైనారిటీలకు రిజర్వేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. కిలో బియ్యం రెండు రూపాయలకే పథకాన్ని తీసుకొచ్చారు. ఇలా ఎన్నో మరువ లేని కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారని తెలియజేశారు. అనంతరం 51వ వార్డులో ఉన్న లవ్ అండ్ కేర్ దివ్యాంగుల పిల్లలకు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా 51వ వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ చేతులు మీదుగా టిఫిన్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, పైడి ప్రతాప్, బి.తిరుమలరావు, మెట్ట దమ్యంతి, కరిమిరెడ్డి శ్యామ్, పప్పల లక్ష్మణ్, దుప్పల సింహాచలం, సారిక నూకరాజు బెవర రాజేశ్వరరావు, రాణి, గణేష్ వినోద్, పైడి రాజు, రమణ, 51వ వార్డు కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం

ఎటపాక, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ప్రజా అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు వారి గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పేద ప్రజలు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో పథకాలను అమలు చేసిన ఘనత వారిదే అని అన్నారు. ఇటువంటి గొప్ప వ్యక్తి పాలన భవిష్యత్ తరాల నాయకులకు ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రిపగడ నరసింహారావు, సొసైటీ చెర్మన్ అకుల వెంకరమణ, ఉబ్బా సుష్మిత, దామర్ల రేవతి కూరినాల బుజ్జి, గొల్లపల్లి శివబాబు, దొంతు నాగేశ్వరావు, శీలం నాగేశ్వరావు, మాచర్ల బాబురావు, పాల్గొన్నారు.

# ముగిసిన సంతోషిమాత మాలధారణ దీక్షలు

మాడుగుల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మాడుగుల మండలం కేజపురం జంక్షన్‌లో గల శ్రీ సంతోషిమాత అమ్మవారి ఆలయంలో భక్తులు చేపట్టిన అమ్మవారి మాలధారణ కార్యక్రమం శనివారంతో ముగిసింది జులై 25న సుమారు 80 మంది భక్తులు అమ్మవారి దీక్షను ప్రారంభించారు. అనంతరం శనివారం ఆలయంలో హెూమాధి కార్యక్రమాలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని దీక్షను విరమించారు. ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ళ అమ్మ తల్లి నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు పాల్గొని హెూమాధి కార్యక్రమాలు తిలకించి అమ్మవారిని దర్శించుకున్నారు.

# మహానేతకు ఘన నివాళులు అర్పించిన డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు



మాడుగుల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఓటమి ఎరుగని నేతగా ఆరోగ్యశ్రీ, పావలా వడ్డీ, జలయజ్ఞం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి ఆయన చేసిన సేవలను మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# కార్మికుల ఐక్యత చాటుదాం..సమిష్టితో విజయాలు సాధిద్దాం

## చోడవరంలో జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సమావేశం

చోడవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



చోడవరంలో గల శ్రీ నూకాంబిక యువజన సేవా సంఘం భవనం ఆవరణలో శ్రీ సిద్ధి వినాయక ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు శనివారం సమావేశం నిర్వహిం చారు. చోడవరం మండల సంఘ అధ్యక్షులు కోరుకొండ బ్రహ్మలింగ భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కనికెళ్ళ కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల సంక్షేమానికి ఏర్పాటైన ఈ సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని ఇలా అందరూ కలిసి పనిచేస్తే సంఘం మరింత ముందుకు సాగుతూ సంఘ సభ్యులు వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటు అయిన తరువాత అనకాపల్లి నర్సీపట్నంలో సమావేశాలు నిర్వహించగా ఇప్పుడు చోడవరంలో జిల్లా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఇంకా సంఘం లో మరింత మంది చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. చోడవరం మండల సంఘ అధ్యక్షుడు కోరుకొండ బ్రహ్మ లింగ భాస్కరరావు మాట్లాడుతూ సంఘ సభ్యులు సమావేశానికి భవనం కావలసి ఉందని అందుకు మనందరం సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే చోడ వరం మండల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. మరో ముఖ్య అతిథిగా చోడవరం డివిజన్ స్థాయి భవన నిర్మాణ కార్మిక సంఘాల సమాఖ్య సెక్రటరీ కొసర తాతారావు మాట్లా డుతూ సంఘం ఆవశ్యకత, కార్మికులకు రావాల్సిన పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై కూలంకుషంగా వివరించారు. కార్మికులకు చెందాల్సిన సంక్షేమ పథకాలు సక్రమంగా చేరడం లేదని సస్రూపంలో కార్మికులకు చెందాల్సిన 1600 కోట్ల రూపాయలు వసూలు అవుతున్న వాటిలో ఒక్క రూపాయి కూడా కార్మికులకు చందకుండా పోతుందన్నారు. కార్మికులకు పెళ్లికానుక ప్రసూతికి వచ్చే పథకాలు కూడా నేటికి ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. వీటి సాధనకు ఒక్కరైనా పోరాడుతు న్నారా అని ప్రశ్నించారు. కాబట్టి మనకు హక్కుగా పొందాల్సిన పథకాలు సాధించేందుకు ఐక్యతగా పోరాటం చేయాలన్నారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుంటూ పలు మండలా లకు చెందిన కార్మికులంతా చోడవరం హైస్కూల్ నుంచి కార్మికులతో కలసి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిచోట విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించి కార్మిక ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. నక్కపల్లి మండల సంఘ సభ్యులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వంటి పలు సంస్థల్లో సేవా భావంతో ఉచితంగా పనులు చేసేందుకు సంఘం నిర్ణయించిందని, సంఘ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గ సభ్యులు సెకరెటరీ లంక వీర పాత్రుడు, కేబిఆర్ఎస్ నాయుడు, చవితిన రామ సన్యాసిరావు, ఎస్ రాము, కే సాయి, రాజు ధర్మ శెట్టి నానాజీ, సూరంపూడి రఘురామయ్య, టిఎస్ అప్పారావు, గెద్దమూరిఅప్పారావు, సుంకరి జానకి రామయ్య, జి దాము, కొచ్చర్ల సన్యాసిరావు, కోన సింహాచలం, కే సత్యనారాయణ, రాపేటి నాగేశ్వర రావు, పొన్నాడ ప్రభాకర్ రావు (నక్కపల్లి), వరసిద్ధి ప్రసాద్, టి.అప్పన్న, పి మాధవ్, వేమవరపు లింగమూర్తి, చోడవరం సంఘ సభ్యులు గుర్రెడ్డి కళ్యాణ గంగాధరరావు, దాడి శివకుమార్లు పాల్గొని మాట్లాడగా సంఘ కార్యక్రమానికి తమవంతు ప్రోత్సాహ సహాయ సహకారాలు అందిస్తున్న దేవీ భవాని మైక్ లైటింగ్, సిఆర్‌బి చిన్నాలతోపాటు సంఘంలో పరువుని సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో వివిధ మండలాల పాలకవర్గ సభ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మరుపురాని మహానేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి

## మార్కెట్ కమిటీ డైరెక్టర్, కిరసాని శ్యాంసుందరం సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కిరసాని రాందాస్

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త





కిరసాని శ్యామ్ సుందరం సేవా ఆర్గనైజింగ్ వ్యవస్థాపకులు అరకు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరసాని రామదాసు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ముంచింగిపుట్టు మెయిన్ రోడ్ సంతలో వైఎస్సార్ విగ్రహం వద్ద కార్యక్రమం ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పేద ప్రజలకు పులిహెూర, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం అరకు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరసాని రాందాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సుభిక్ష పాలన స్వర్ణయుగాన్ని తలపించిందని ఆయన ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లులు, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు అనేక సంక్షమ పథకాలు గిరి పుత్రులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు పి.మల్లికార్జున, మండల కన్వీనర్ జే.దాసు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.తిరుపతి రావు ఆర్.రాజారావు, జి.సన్యాసిరావు, జి.మచ్చెలింగం, జి.మోహన్ రావు, మండల కన్వీనర్ కొండలరావు, పాల్గొన్నారు.

# జీకేవీధిలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

## మనసున్న మహానేతకు ఘన నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి శ్రేణులు -మహానేత లేని లోటు పూడ్చలేనిది.. ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దాం : ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మండల కేంద్రంలో మనసున్న మహారాజు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ 2009 సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో అకాల మరణం చెందిన మనసున్న మహారాజు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రారాజు మరణం యావత్తు దేశాన్ని కలిసిందని అన్నారు. ఆ మహానీయుని ఆశయ సాధనకు వైఎస్ఆర్సిపి శ్రేణులు అందరూ కృషి చేస్తూ రాజశేఖర్ రెడ్డి బిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెన్నంటే ఉండి నడిపించే బాధ్యత తామందరూ తీసుకోవాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగెడ్డ ఆనంద్ లోత దేముడు, వైసీపీ సీనియర్ నాయకులు అల్లూరి జిల్లా నూతన కార్యవర్గ కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, ఎంపీటీసీ నాగమణి, కో-ఆప్షన్ దావూద్ ఉప సర్పంచ్ శ్రీధర్ సీనియర్ నాయకులు జోరంగి ప్రసాద్ మండల యూత్ అధ్యక్షులు అరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆత్మకూరి శంకర్రావు సేవలు చిరస్మరణీయం

పీఎం పాలెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆత్మకూరి శంకర్ రావు 92వ జయంతి వేడుకలను విశాఖపట్నంలోని నాయుడుతోటలో వున్న శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్‌లో జరుపుకుంది. ఈ సందర్భంగా ఆత్మకూరి కృష్ణ కుమార్, ఆత్మకూరి విజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలు, కె.రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ (అడ్మిన్ అండ్ ఆపరేషన్స్) శంకర్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శంకర్ ఫౌండేషన్ సమాజ సేవ అభివృద్ధి భాగస్వాములు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన 200 మంది స్వచ్ఛంద సంస్థలు, విజన్ సెంటర్లకు చెందిన ప్రతినిధులు, శంకర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు. అత్యుత్తమ సమాజ సేవల అందించిన వారికి కృష్ణ కుమార్, రాధాకృష్ణన్ సత్కరించారు. సభను ఉద్దేశించి కృష్ణకుమార్ తన తండ్రి దార్శనికత, నిబద్ధతను గుర్తుచేసుకున్నారు. శ్రేష్ఠత వైపు ప్రయాణంలో ఎల్లప్పుడూ మద్దతు ఇస్తున్న శంకర్ ఫౌండేషన్ భాగస్వాములకు తన కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి సేవ చేయడంలో ఫౌండేషన్ నుంచి అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. శంకర్ ఫౌండేషన్ ఇప్పటివరకు 4,18,684 కంటి శస్త్రచికిత్సలు చేసి రికార్డు స్థాయిలో మైలురాయిని సాధించిందని ఆయన తెలిపారు. కె.రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ (అడ్మిన్ అండ్ ఆపరేషన్స్) ఈ సభలో పాల్గొనేవారికి ఆసుపత్రిపై నమ్మకం ఉంచి పేదలకు, నిరుపేదలకు సేవ చేయడం పట్ల నిబద్ధతను ప్రదర్శించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందిస్తున్నామని, రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తామని తెలిపారు. శంకర్ ఫౌండేషన్ సమాజ సేవలో నిరంతరం పాల్గొనేవారిని చాలా ప్రశంసించారు. అంతకుముందు డా.టి.రవీంద్ర, డా. నస్రిన్, డా.శిరీష, డా.కృష్ణ, డా.సుపర్ణలు తమ ప్రదర్శనల ద్వారా ఆస్పత్రిలోని అత్యాధునిక సదుపాయాలను వివరించారు. డిజిఎం వి.రమేష్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ మేనేజర్ (అవుట్ రీచ్) అప్పల రాజు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కె బంగార్ రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్ అండ్ లైజన్), వైద్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివంగత నేతకు.. శతకోటి నివాళులు

గొలుగొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నడిచిన బాటలోనే కార్యకర్తలంతా పైనిద్దామని మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల్ భాస్కర నాయుడు అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో ఘనంగా నివాళులు అర్పించారు. జోగుంపేట జంక్షన్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఏ ఎల్ పురంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి చిటికెల భాస్కర్ నాయుడుతో కలిసి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత నివాళులు అర్పించారు. చీడిగమ్మల్లో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మీరు మాట్లాడుతూ వైఎస్సార్ నడిచిన బాటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు. అధికారం చేపట్టిన నాలుగేళ్లలో నవరత్నాలు ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించారన్నారు. సచివాలయాలు ఏర్పాటు, గ్రామ వాలంటీర్ల నియామకం చేపట్టి గ్రామాలను ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మహానేత చూపిన బాటనే ఆదర్శంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు నడుస్తుందని నాయకులు అన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా పింఛన్లు మంజూరు జరిగిందన్నారు. సిహెచ్ నాగవరంలో సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు జలపతి పెద్దిరాజు, సచివాలయాల కన్వీనర్ కురుప్రోలు ఫణి శాంతారాం, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నర్సీపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నం నియోజకవర్గంలోని అన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా నర్సీపట్నం చెక్కావారి బంక్ వద్ద భవన నిర్మాణ కార్మికులకు భోజనాలు అందించారు. అనంతరం రెల్లి కాలనీని సందర్శించి అక్కడ కేక్ కటింగ్ అనంతరం దుప్పట్లను పంపిణీ చేశారు. పెదబద్దేపల్లి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మాకవరపాలెం మండలం జి.వెంకటాపురంలో దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సమాజంలో పవన్ కళ్యాణ్ వంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని, అతను సమాజం కోసం ఎన్నో మంచి పనులు చేశారని, నిరంతరం ప్రజల మంచి కోసం ఆలోచించే వ్యక్తి అని కొనియాడారు. నిత్యం ప్రజల కోసం తపించి, ఆలోచించి వారి కష్టాలని తీర్చే పవన్ కళ్యాణ్‌ని ఈసారి గెలిపించి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు 60 ఏళ్ళ వరకు పని చేయనవసరం లేకుండా 50 ఏళ్ళకి రిటైర్మెంట్ ఇచ్చి ఆ తరువాత నెలకి 5000 పెన్షన్ ఇచ్చే ఆలోచన చేస్తున్నారన్నారు. అలాగే రేషన్ సరుకులకు బదులు 3000 ఇస్తామని ఇప్పటికీ చెప్పారని తెలిపారు. 500, 1000కి తమ ఓటు అమ్ముకోవద్దని, ఎంతో విలువైన ఓటుతో మంచి భవిష్యత్తుని నిర్మించుకుదామని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలన్నారు. అంతకు ముందు నర్సీపట్నంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బలిఘట్టం నుంచి నర్సీపట్నం టౌన్ మీదుగా పెదబొడ్డేపల్లి వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుటల్ల శివ, మాకవరపాలెం మండల నాయకులు మంగరాజు, కట్టి సంతోష్ చెట్టుపల్లి ఉప్ప సర్పంచ్ లోవరాజు, మారిశెట్టి రాజా, పినపోతుల నాగు, రామశేఖర్, తాతబాబు, కృష్ణారావు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డా.బంగారయ్య మెగా ఉచిత వైద్య శిబిరానికి స్పందన..

నక్కపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శనివారం వైస్సార్సీపీ సీనియర్ నాయ కులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ సహాకారంతో డా.బంగారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల వ్యాధులకు సంబంధించి ప్రముఖ అనుభవజ్ఞులైన డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త పరీక్షలు ఉచితంగా చేసి మందులు రామకృష్ణ చేతుల మీదుగా ఉచితంగా అందించారు. కంటి పరీక్షలు కూడా నిర్వహించి ఆపరేషన్ అవసరం అయిన వారిని గుర్తించారు. ఈ సందర్భంగా డా.బంగారయ్య మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ వర్ధంతి రోజు నక్కపల్లిలో మెడికల్ క్యాంపు నిర్వహించడం చాలా అదృష్టం అని దాదాపు పదేళ్ళ తర్వాత మళ్ళీ ఇంతపెద్ద మెడికల్ క్యాంపు ఇక్కడ నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. గ్రామాల్లో ప్రజలు అనారోగ్య సమస్యలతో ఉంటే ప్రముఖ వైద్యులను సంప్రదించాలంటే చాలా అవస్థలు పడుతున్న విషయం గమనించి వారందరినీ దృష్టిలో ఉంచుకుని ఎప్పుడూ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ వారికి వైద్యం అందిస్తున్నానన్నారు. కంటి పరీక్షల్లో లోపం ఉండి ఆపరేషన్‌కి గుర్తించిన వారందరికీ కూడా ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం, జడ్పీటీసీ గోసల కాసులమ్మ, సర్పంచ్ నేతల జయ రత్న కుమారి, పార్టీ సీనియర్ నాయకులు, పిఏసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, ఉప సర్పంచ్ వీసం రాజు సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), పార్టీ నాయకులు మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు గంట తిరుపతిరావు, కర్రి రాజబాబు, అల్లాడ కొండబాబు, గొడుగులు బంగార్రాజు కర్రి బాబ్జి, కొలనాటి దుర్గాప్రసాద్, నానాజీ, ముద్దా శ్రీను, ఎల్లెటి సత్యనారాయణ, తుమ్మ కల్పన, గిడుతూ నాగబాబు, మాడెం రాజు మామిడి బాబ్జి, కొలనాటి బుజ్జి, అయినంపూడి సురేష్ రాజు, లతోపాటు మండల నలుమూలల నుంచి వచ్చిన సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



హుకుంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని డా.వైఎస్.రాజశేఖర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షుడు దిలీఫ్ కుమార్, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, జేసీయస్ మండల ఇన్‌చార్జీ కే.రామకృష్ణా, మండల పార్టీ జిల్లా ఉపాధ్య క్షుడు పాంగి సింహాచలం, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ కొండలరావు, పార్టీ గౌరవ అధ్యక్షుడు గండేరు చినసత్యం మాజీ ఎంపిపి బత్తిరి రవి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి కే కాసులమ్మ, సర్పంచులు వెంకట పూర్ణిమ, శ్యాంసుందర్, కన్వీనర్ కంబిడి చిన్నబి నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో విజయవంతంగా అన్నదానం

నక్కపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక క్షేత్రంలో ప్రతీ శనివారం దాతల సహకారంతో భక్తులకోసం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం సుమారు 1000 మంది భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. సదూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, పిల్లలు, ఇతర భక్తులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శనివారం తెల్లవారుజామున కొండపై వున్న స్వామివారి నిజరూపానికి ఆలయ అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు పంచామృతాభిషేకాలు నిర్వహించి, ధూప, దీప నైవేద్య, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. కింద ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి, ఉభయదేవేయలతో కూడిన స్వామివారికి అలంకరణలు అనంతరం నిత్య హెూమాలు, బాలభోగ, రాజభోగ నివేదనలు చేశారు. ఎంజేపీ గురుకులాల జిల్లా కన్వీనర్ ఎన్.వెంకటరెడ్డి స్వామివారిని దర్శించు కున్నారు. భక్తుల గోత్రనామాలతో ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు పూజలు చేశారు.

# అరకులోయలో రక్తదాన శిబిరం, పేదలకు వస్త్రదానం, అన్నదానం

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు




అరకులోయ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

అరకలోయలో శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా ఆ పార్టీ నాయకులు, అభిమానులు సిహెచ్ చిరంజీవి, కొన్నేడి లక్ష్మణరావు, బంగురు రామదాసు, కీల్లో బాబురావు, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, ముత్యం ప్రసాదు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. తమ అభిమాన నాయకుడు, హీరో జన్మదినోత్సవంను పురస్కరించుకొని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం వద్ద ఎన్‌విఎన్ బ్లడ్ బాంకు డొనేషన్ నిర్వాహకుల నేతృత్వంలో రక్తదాన శిబిరంను నిర్వహించారు. అలాగే పవన్ కళ్యాణ్ అభిమానులు డుంబ్రిగుడ మండలంలోని అరమ పంచాయితీ పరిడీ గ్రామములో వస్త్ర దాన కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా మండలంలోని యండపల్లివలస గ్రామంలోని అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆయా సేవా కార్యక్రమాల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభిమానులు కె.చిన్న చిరంజీవి, కె.అర్జున్, పవన్, బాలేశు, అర్జున్, మజ్జి కృష్ణంరాజు, జన సైనికులు, మహిళలు పాల్గొన్నారు.

# కూనవరంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కూనవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



కూనవరం మండలంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 20 కిలోమీటర్ల వరకు వెళ్లి పోచవరం కాలనీ గ్రామంలో అక్కడ పార్టీ శ్రేణులతో కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం కోతలగుట్ట వద్దనున్న ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు బండారు సాంబశివరావు, స్థానిక సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, జనసేన మండల ఉపాధ్యక్షులు బుడుగుల బద్రి, కార్యదర్శి పండు, పట్టణ అధ్యక్షులు యాలం శ్రీకాంత్, వీర మహిళ సీత, మచ్చా కిరణ్, మల్లంపల్లి సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## అమ్మవారి ఆలయంలో పవన్ పేరిట ఇన్‌చార్జి గంగులయ్య ప్రత్యేక పూజలు -300 మంది మహిళలకు శ్రావణ లక్ష్మి సన్మానం



పాడేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా జనసేనపార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసైనికులు, వీరమహిళలు, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది. ముందుగా ఉదయం 8.30గం.కు ఆదివాసీ ప్రాంతపు ఇలవేల్పు శ్రీ మోద మాంబ అమ్మవారి ఆలయానికి చేరుకుని జనకుల గోత్ర, ఉత్తరశాడా నక్షత్ర, మకర రాశి పవన్ కళ్యాణ్ జన్మ వృత్తాంతం అర్చన కార్యక్రమం ఇన్‌చార్జి డా.వాంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం వద్ద పవన్ కళ్యాణ్ జన్మదిన కేకును అభిమానులు, జనసైనికులు సమక్షంలో ఇన్‌చార్జి గంగులయ్య కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పాడేరు, జి.మాడుగుల మండలాల నుంచి అశేషంగా తరలివచ్చిన అభిమానులు, జనసైనికులు, వీరమహిళలతో కార్యాలయం నుంచి పాడేరు పట్టణ పురవీధుల్లో 67 వాహనాలతో భారి ర్యాలీ నిర్వహిస్తూ పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పాడేరు నియోజకవర్గ నాయకులు ఈ సందర్భంగా దింసా వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు తరలి వచ్చిన 300 మంది మహిళలకు శ్రావణ లక్ష్మీ సన్మాన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా భవన నిర్మాణ కార్మిక సోదరులతో సహపంక్తి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం 45 మంది మహిళలు స్వచ్ఛందంగా జనసేనపార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఇన్‌చార్జ్ గంగులయ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఎటువంటి సమస్యనైన మీకు అండగా జనసేనపార్టీ ఉంటుందని మీ గొంతుకలో స్వరంలా నిలబడతామని వచ్చే ఎన్నికల్లో జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి అవకాశం ఇచ్చి సీఎం చేద్దామని అయన పిలుపు నిచ్చారు. అధినేత ఉత్సవ జన్మదిన వేడుకలు జి.మాడుగుల మండల ముఖ్యనాయకులు, వీరమహిళలు కిట్లంగి పద్మ, దివ్యలత, దుర్గాలత, నందోలి మురళీకృష్ణ, పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్, వంపూరు సురేష్, కమల్ హస్సన్, అశోక్, మసాడి భీమన్న, కిల్లో రాజన్ (లీగల్ అడ్వైజర్) మస్తాన్, తాంగుల రమేష్, భానుప్రసాద్, తల్లే త్రిమూర్తి, జంగిడే ఈశ్వర్రావు, బాబూరావు, సాగెని ఈశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరులో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

చింతూరు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త



వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చింతూరు మెయిన్ రోడ్‌లోని ఆయన విగ్రహానికి నాయకులు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమా నికి హాజరైనటువంటి నాయకులు మాట్లాడుతూ రాజశేఖరెడ్డి చూపిన బాటలో పయనిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మనఅందరం మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఈ ప్రాంతంలో ఇంకా బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో ఇక్కడి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, మండల కన్వీనర్ ఎగుమంటి రామలింగారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ కోట్ల కృష్ణ, సర్పంచులు కారం కన్నారావు ముచ్చిక నాగార్జునరవ్వ బద్రమ్మ అగరం సుబ్బలక్ష్మి ఎంపీటీసీలు తుర్రం నాగమణి మాజీ ఎంపీటీసీ సోడే బాయమ్మ మాజీ సర్పంచ్ తుర్రం రామయ్య వార్డు మెంబర్లు కారం సాయిబాబా పరాంకుశం ప్రేమ్ నాథ్ ధర్ముల విప్లవ కుమార్ వైఎస్సార్ పార్టీ నాయకులు నీలాపు నరసింహారెడ్డి తుంగల రామారావు తుంగల ప్రసన్నకుమార్ పరిటాల సత్యనారాయణ రెడ్డి రాంప్రసాద్ ఇల్లా మురళి పరాంకుశం మురళి ఫ్రూట్ షాప్ యజమాని విష్ణుమూర్తి సోడె అప్పారావు బొడ్డుగూడెం ప్రవీణ్ తుర్రం వీరయ్య నాగరాజు జిలాని షహేన్షా పాండు మహేష్ యువజన నాయ కుడు ఫయాజ్, గుడ్ల నాగేశ్వరరావు ఆటో యూనియన్ నాయకులు పోసి ఈ కార్యక్రమంలో పాల్గొని రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

మాధవధార, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మహా నేత దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ ఆధ్వర్యంలో వార్డ్ అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి అధ్యక్షతన సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బర్కత్ ఆలీ మదర్సా పిల్లలకు వస్త్ర వితరణ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు. పెద్దలు సుశీలమ్మ లోకనాథ్ పాత్రో, హనుమంత్, రామశాస్త్రి గంట్యాడ దేవుడు, బి.భాస్కరరావు, భాను, సంపత్, లక్ష్మి, షేక్ వల్లి, కైలాష్ మలిక్ సత్యారావు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు హాజరు అయ్యారు.

# పాయకరావుపేట సీటు జనసేనకే

## బిజెపి శ్రేణులు తోట నగేష్



పాయకరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ అసెంబ్లీసీటు పొత్తులు ఉన్న జనసేనకే ఇవ్వాలని బిజెపిశ్రేణులు తోటనగేష్ తెలిపారు. శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ రథసారథి గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. భర్తడే కేక్‌కట్‌చేసి అందరికీ అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తోటనగేష్ మాట్లాడుతూ గెడ్డంబుజ్జి న్యాయకత్వంలో పేట అసెంబ్లీ స్థానం పొత్తులు ఉన్న జనసేన అభ్యర్థికే కేటాయిస్తే తప్పనిసరిగా గెలిపించుకుంటామని తెలిపారు. స్వరాజ్యం వచ్చిన తరువాత చలనచిత్రరంగం ఏర్పడిన నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి తయారుచేసిన 17మంది హీరోల కుటుంబంలో అల్లుఅర్జున్‌కు జాతీయ ఉత్తమ నటుడుగా అవార్డు వచ్చిన ఘనత మెగాఫ్యామిలీకే దక్కిందన్నారు. సమతాప్రాజెక్టు సుమారు 20మంది తల్లిదండ్రులు లేని సేవలు చేస్తున్న నిశ్శహాయస్థితిలో ఉన్న పిల్లలు 20 మందికి సహాయంగా నిత్యావసర సరుకులు అందచేసిన గెడ్డం బుజ్జి, మాజీ ఎంఎల్‌సి అంగూరిలక్ష్మీ శివకుమారికి అభినందనలు తెలియచేస్తున్నట్లు తోట తెలిపారు. గెడ్డం బుజ్జి మాట్లాడుతూ 2014లో అప్పటి పొత్తుల్లో బిజెపి, జనసేన కలిసి టిడిపిని గెలిపించామని అదేవిధంగా రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పొత్తుల్లో భాగంగానే జనసేన అభ్యర్థికి టికెట్ కేటాయించాలన్నారు. జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ బడుగు బలహీనవర్గాలకు ఆశాజ్యోతిగా నిలబడిన వ్యక్తిగా చెప్పారు. దేశంలో ఏరాజకీయ నాయకుడు ఆలోచించని విదంగా పవన్ ప్రజల బాగోగులకోసం పరితపిస్తారన్నారు. ఈకార్యక్రమంలో గెడ్డంకన్నబాబు, గెడ్డంచైతన్య. గెడ్డంఆకాష్, ఐఎన్ మూర్తి, మంగాదేవి, మంచాలగాంధీ, కర్రిశ్రీను, వేములవెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో వైఎస్సార్ 14వ వర్ధంతి వేడుకలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు శనివారం పాయకరావుపేటలో నిర్వహించారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ వైఎస్‌ఆర్ పేదలపాలిట పెన్నిదిగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ఆదుకున్నారన్నారు. ప్రజల హృదయాలలో నేటికి వైఎస్‌ఆర్ సుస్థిరంగా నిలిచిపోయారని ఆయన ప్రవేశపెట్టిన పథకాలన్నీ ఆయన కుమారుడు జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తూ తండ్రిబాటలో నడుస్తున్నట్లు చెప్పారు. ఎస్సీమాల కార్పోరేషన్ ఛైర్పర్సన్ పెదపాటి అమ్మాజీ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జనరంజకంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచి తండ్రికి తగ్గతనయుడిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు, అనకాపల్లి పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటిసి లంకసూరిబాబు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గూటూరుశ్రీను, మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, కోఆప్సన్ సభ్యులు కాదారామకృష్ణ, ఇసరపుతాతారావు, జగతాశ్రీను. ధనిశెట్టిబాబి, జోన్నకూటి సూరిబాబు, కేశనకుర్తి సత్తిబాబు, సుందరీలత, పులిసీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

# ముసిడిపలెంలో ఘనంగా జనసేన అధినేత జన్మదిన వేడుకలు



మాకవరపాలెం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అభిమానులు కార్యకర్తలు ఘణంగా నిర్వహించారు. శనివారం మండలంలోని ముసిడిపాలెంలో యామల లోవరాజు అధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ జన్మదినం వేడుకలు సందర్భంగా కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పెన్నులు పెన్సిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముసిడిపాలెం పంచాయతీ జనసేనపార్టీ అధ్యక్షులు యామల లోవరాజు మాట్లాడుతూ తన ప్రియతమ నాయుడు పిలుపు మేరకు నాయకులుగా కార్యకర్తలు తమకు అవకాశం ఉన్నంత మేరకు ఇతరులకు సహాయం అందించాలని పిలుపు నిచ్చినట్లుగా తెలిపారు. దీనిలో భాగంగా ముసిడిపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న 20 మంది విద్యార్థి విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ మహాశక్తిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో మండల జనసేన నాయకులు గుడివాడ సురేష్ సేనాపతి శేషు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఐక్యత చాటుదాం.. సమిష్టితో విజయాలు సాధిద్దాం

చోడవరం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త



చోడవరంలో గల శ్రీ నూకాలమ్మ ఆలయం వద్ద సేవా సంఘం భవనం ఆవరణలో శ్రీ సిద్ధి వినాయక ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఈ సమావేశం నిర్వహించారు. చోడవరంలో మండల సంఘ అధ్యక్షులు కోరుకొండ బ్రహ్మలింగ భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కరకెళ్ల కోటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సంక్షేమానికి ఏర్పాటైన ఈ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని ఇలా మనలో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేస్తే సంఘం మరింత ముందుకు సాగుతూ సంఘ సభ్యులు వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు. జిల్లాలు ఏర్పాటైన తర్వాత జిల్లాలో మొదటిగా అనకాపల్లి నర్సీపట్నంలో నిర్వహించగా ఇప్పుడు చోడవరంలో జిల్లా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఇంకా సంఘంలో మరింత మంది చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. చోడవరం మండల సంఘ అధ్యక్షుడు కోరుకొండ బ్రహ్మలింగ భాస్కరరావు మాట్లాడుతూ సంఘ సభ్యుల సమావేశానికి భవనం కావలసి వుండగా అందుకు మనందరం సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. చోడవరం మండల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. మరో ముఖ్యఅతిథిగా చోడవరం డివిజన్ స్థాయి భవన నిర్మాణ కార్మిక సంఘాల సమాఖ్య సెక్రటరీ కొసర తాతారావు హాజరై మాట్లాడారు. సంఘం ఆవశ్యకత కార్మికులకు రావాల్సిన పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై కులంకుశంగా వివరించారు. కార్మికులకు చెందాల్సిన సంక్షేమ పథకాలు సక్రమంగా చేరడం లేదని కార్మికులకు చెందాల్సిన 1600 కోట్ల రూపాయలు వసూలు అవుతున్నా వాటిలో ఒక్క రూపాయి కూడా కార్మికులకు చెందకుండా పోతోందన్నారు. కార్మికులకు పెళ్లి కానుక ప్రసూతికి వచ్చే పథకాలు కూడా నేటికీ ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. వీటి సాధనకై ఒక్కరిగానే పోరాడుతున్నారా అని ప్రశ్నించారు. కావున మనకు వాక్కుగా పొందాల్సిన పథకాలు సాధించేందుకు ఐక్యతగా పోరాటం చేయాలన్నారు. సెప్టెంబరు 17న విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని పలు మండలాలకు చెందిన కార్మికులంతా చోడవరం ఉన్నత పాఠశాల నుంచి కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిఏటా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించే కార్మిక ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. నర్శపల్లి మండల సంఘ సభ్యుడు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వంటి పలు సంస్థల్లో సేవా భావంతో ఉచితంగా పనులు చేసేందుకు సంఘం నిర్ణయించిందన్నారు. సంఘ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గ సభ్యులు సెక్రెటరి లంక వీరభద్రుడు, కేబీఆర్‌ఎస్‌నాయుడు, వడిచెల రామసన్యాసిరావు, ఎస్.రాము, కె.సాయి, రాజుభద్రు, శెట్టి నానాజీ, సూరంపూడి రామచంద్రయ్య, టి.ఎస్.అప్పారావు, గెడ్డమూర్తి అప్పారావు. సుంకరి జానకిరామయ్య, జి.రాము, కొప్పర్ల సన్యాసిరావు, కోన సింహాచలం, కె.సత్యనారాయణ, రావాటి నాగేశ్వరరావు, పొన్నాడ ప్రభాకరరావు, వరిపల్లి ప్రసాద్, టి.అప్పన్న, పి.మాధవ్, వేమవరపు లింగమూర్తి, చోడవరం సంఘం సభ్యులు గట్రెడ్డి కళ్యాణ్, గంగాధరరావు, దాడి శివకుమారులు పాల్గొని సంఘ కార్యక్రమాలకి తమవంతు ప్రోత్సాహం సహాయ సహకారాలు అందిస్తున్న టీవీభవాని మైక్ లైటింగ్ సీతారేవు చిన్నాలతోపాటు సంఘంలో పలువురిని సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో వివిధ మండలాల పాలకవర్గ సభ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అమరావతి అనేది అతిపెద్ద స్కాం

5వ పేజీ తరువాయి

తిప్పి చంద్రబాబు చేసిన పనులు రాష్ట్ర అభివృద్ధి కోసం కాదని వెల్లడించారు. తన సంపద పెంచుకోవడం కోసమే 14 ఏళ్ళు సీఎంగా శ్రమపడ్డారని ఆయన అన్నారు. ఆయన కనీసం పేదవారు కనుకే కుప్పంలో రెండు గదుల చిన్నఇల్లు కట్టుకుంటున్నారు కదా అని ఎద్దేవా చేశారు. విజనరి అంటే దోచుకోవడంలో ఆరితేరడమా? అని ఆయన ప్రశ్నించారు.

### చిరస్మరణీయుడు వైఎస్సార్

దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలతో లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా విజయసాయిరెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు.

# రెండోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేద్దాం

## అనకాపల్లి జిల్లాలో 7 అసెంబ్లీ ఒక ఎంపి గిఫ్టుగా ఇద్దాం : ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్నాద్



పాయకరావుపేట రూరల్, సెప్టెంబర్

రెండోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేద్దామని అంతా కలిసికట్టుగా పనిచేసి రానున్న 2024 ఎన్నికల్లో అనకాపల్లి జిల్లాలో 7 అసెంబ్లీ ఒక ఎంపి స్థానాలను జగన్‌కు గిఫ్టుగా ఇద్దామని ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్నాద్ తెలియజేశారు. శనివారం పాయకరావుపేట మండలం గోపాలపట్నం గ్రామంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సమక్షంలో రాష్ట్రమంత్రి అమర్నాద్ చేతులమీదుగా నూతనంగా నిర్మించిన విలేజ్‌క్లీనింగ్, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఢెక్కన్‌ఫైన్‌కెమికల్ సిఎస్‌ఆర్ నిధుల ద్వారా చేపట్టిన ఉమాధర్మలింగేశ్వరస్వామి గుడిరోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి అమర్నాద్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సంధర్భంగా గోపాలపట్నం గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించడం జరిగిందన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నిప్రాంతాలలో ఉన్న రైతులకు ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండాలన్న మంచి ఉద్దేశ్యంతో సచివాలయ, వాలంటీర్‌ల ద్వారా సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ప్రజలకు అందచేద్దామన్న మంచి ఉద్దేశ్యంతో ఉన్నట్టు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ చిక్కాల రామారావు, అనకాపల్లి పబ్లిక్ వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటిసి లంక సూరిబాబు, మండలపార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, పన్నీరుబాబ్జి, దేవవరపు రాజేష్‌ఖన్నా, పేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కంకుపూడి రామకృష్ణ, నరేష్ పాల్గొన్నారు.



# జెడ్డంగిలో పిచ్చికుక్క దాడిలో ఐదుగురుకి తీవ్రగాయాలు : అడ్డతీగల తరలింపు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోదవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో శనివారం పిచ్చిదాడి చేసి ఐదుగురుని తీవ్రంగా కరిచింది. జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.యామిని ప్రియ వైద్యపరీక్షలు చేసారు. స్టాఫ్‌నర్స్ నరం నాగలక్ష్మి ఎఆర్వీ ఇంజక్షన్, టిటి చేసారు. అడ్డతీగల సిహెచ్‌సికి హెమోగ్లోబిన్ ఇంజక్షన్ల డోసులకు అడ్డతీగల సిహెచ్‌సికి పంపించారు. జెడ్డంగి గ్రామ కొంగర బాబ్జీదొర ఇంటి వద్ద వివాహ వేడుకలకు వచ్చి ఇంటి వద్ద ఉన్న కుటుంబీకులు అయిన పి.జోషిత్(6)సం., ఎన్. మౌళి(18)సం.లను పిచ్చి కుక్క కరిసింది. వాల్మీకిపేట అంగన్‌వాడీ కేంద్రంలో హెల్పరుగా పనిచేస్తున్న వేమగిరి నాగమణి (62)సం., పిహెచ్‌సి సమీప నివాసి అయిన యం.సాయి (26)సం.లను పిచ్చికుక్క దాడికి గురై అడ్డతీగల వైద్యసేవలకు వెళ్ళారు. ఇదే గ్రామానికి చెందిన బండి సరస్వతి (60)ని కుక్క కరిసింది. డా.యామిని ప్రియ వైద్యసేవలను అందించారు.

# పాడేరులో జనసైనికులు భారీ బైకు, ఆటో ర్యాలీ





పాడేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత, ప్రముఖ హీరో కొణిదెల పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు జిల్లా జనసేప పార్టీ కార్యాలయం నుంచి పాడేరు పట్టణంలో భారీ ఆటో, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలో పార్టీ కార్యాలయం నంచి ప్రారంభమై సుండ్రుపుట్టు, పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల, లోచలిపుట్టు మీదుగా పాడేరు అంబేద్కర్ జంక్షన్ మీదుగా మెయిన్ రోడ్డు నుంచి తిరిగి పార్టీ కార్యాలయం వరకూ ఈ భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతీ ఆటోకు జనసేన పార్టీ జెండా పెట్టి జై పవన్‌కళ్యాణ అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేసారు. ఈ ర్యాలీతో పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య, పార్టీ శ్రేణులు వీరమహిళలు, జనసైనికులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 33వ వార్డులో స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మహానేత స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట మూడుగుళ్ళు వద్ద వైఎస్సార్సీపీ నాయకులు పచ్చిరపల్లి రాము ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు సీతంరాజు సుధాకర్‌చే మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు తెచ్చిన అనేక సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సీర్సీపీ నాయకులు పి వి నరసింహారెడ్డి, కె.పైడిరాజురెడ్డి, పి నానాజీ, పి రంజిత్, హరి, అప్పారావు, వేగి రామలింగేశ్వరరావు ఇతర వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాల నుంచి విముక్తి కలిగిస్తున్నారంటే మీరు దేవునిసేవ చేస్తున్నట్లే

## విశాఖ పార్లమెంటరీ ఇన్‌చార్జి శ్రీభరత్

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

విశాఖలో ఉన్న కోస్టల్ బ్యాటరీ వద్ద ఉన్న బ్రహ్మకుమారి సమాజంఆఫీసు వద్ద కేంద్ర ప్రభుత్వం, బ్రహ్మకుమారి సమాజం నిర్వహిస్తోన్న సంయుక్త కార్యక్రమం నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఇంచార్జి శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ ఇతర వ్యసనాలు సమాజంలో చాల తీవ్ర ప్రభావం చూపిస్తోంది అని ముఖ్యంగా పేదవాళ్ళు మధ్య తరగతి కుటుంబాలు దీనివల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అని ఆయన అన్నారు. పాశ్చాత్త దేశాల్లో ఒక సాధారణ వస్తువుగా మరిపియోయింది అని భారతదేశం ఇంకా ఆ స్థాయికి దిగజారలేదు అని భారతదేశాన్ని ఈ డ్రగ్స్ బారి నుంచి కాపాడాల్సిన బాధ్యత ప్రస్తుతం రాజకీయ నాయకులకు సేవ సంస్థలకు ఉంది అని ఆయన అన్నారు. డ్రగ్స్ బారి నుంచి విముక్తి పొందడానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాల్సిన అవసరం ఉంది అని దానికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# వైద్య ఆరోగ్య రంగంలో సంస్కరణలు అవసరం

## ఐ పి హెచ్ ఎ సమావేశాలలో గీతం అధ్యక్షుడు శ్రీభరత్



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

సామాన్యుడికి వైద్యం ఆర్థికంగా భారం కాకుండా ఉండాలంటే దేశంలోని వైద్య రంగంలో సంస్కరణలతో పాటు తగినన్ని నిధులు కేటాయింపు లు జరగుతాయని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి సామాజిక వైద్యవిభాగం అతిధ్యంలో ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ 28వ వార్షికసమావేశాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నా వైద్య ఆరోగ్య రంగంపై కేవలం 6శాతం నిధులే కేటాయించడం చూస్తే గత అనుభవాల నుంచి ఇంకా పాఠాలు నేర్చుకోలేదనేది విశదమవుతుందన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు అవసరమని ముఖ్యంగా ప్రివెంటివ్ కేర్ పై పరిశోధనలు జరగాలన్నారు. కేన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించగలిగితే ప్రజలకు ప్రభుత్వాలకు అనవసర వ్యయంతగ్గుతుందన్నారు. ఇండియన ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక హెల్త్ నిపుణురాలు ప్రొ. ఆర్ మధుబాల మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2030 నాటికి నిర్ధేశించి అభివృద్ధి లక్ష్యాలను అందరికీ సంపూర్ణ ఆరోగ్యం ఒకటన్నారు వైద్య ఆరోగ్య రంగంలో భారతదేశం పలు సంస్కరణలు తీసుకువచ్చినప్పటికీ ఇంకా ఎన్నో సవాళ్ల ఎదురువుతున్నాయన్నారు వైద్యరంగంలో నిపుణుల సంఖ్యను పెంచడం డిజిటల్ మాధ్యమాలను ఉపయోగించి మారుమూల ఉన్నవారికి వైద్య సహాయం అందించగలగటం పోషకాహారం లోపాలను శిశు మరణాలను తగ్గించడం వంటివి అవసరమన్నారు. ఔషధాలు వేక్సిన్ ల రంగంలో ప్రపంచానికిమార్గం వేక్సిన్ లపై నియంత్రణ అవసరం. సమావేశంలో భాగంగా స్వర్గీయ డా. బి రామమూర్తి స్మారక ఉపన్యాసాన్ని చేసిన న్యూఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సెంటర్ ఫర్ కమ్యూనిటి మెడిసిన్ ప్రొ.డా.సంజయ్ కె రాయ్ మాట్లాడుతూ కోవిడ్ 19 ప్రపంచదేశాలకు ఎన్నో పాఠాలు నేర్పించదన్నారు. గడిచిన సంవత్సరాలలో 30 కి పైగా సంక్రామిక వ్యాధులు తలెత్తినా కోవిడ తరహాలో దీర్ఘకాలం వెంటాడలేదన్నారు. కోవిడ్ నివారణకు 349వేక్సిన్ లు వివిధ ప్రయోగ దశలలో ఉండగా వాటిలో 37మాత్రమే అనుమతులు పంచాయన్నారు. అయితే వేక్సిన్లు మరణాల సంఖ్యను నియంత్రించగలవు తప్ప వైరస్ వ్యాప్తిని అరికట్టలేక పోతున్నాయని పలు పరిశోధనలలో వెల్లడైందన్నారు. సహజ సిద్ధంగా ఉండే వ్యాధినిరోధక శక్తి మాత్రమే వైరస్ నియంత్రించగలదన్నారు వేక్సిన్ లను విచ్చలవిడిగా వాడటం సరికాదని వాటివల్ల దీర్ఘకాలంలో దుష్పరిణామాలు ఏర్పడతాయన్నారు. ఈకార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొ.దయానంద సిద్ధపట్టం, జిమ్సర్ ప్రొ.వై. ఛాన్సలర్ డా. బిగీతాంజలి, డీన్ డా. ఎన్ పి రావు ప్రిన్సిపాల్ డా.జ్యోతిపద్మజ సమావేశాల నిర్వాహక కార్యదర్శి డా. ఎన్ జి నాగమణి, సంయుక్త కార్యదర్శి డా. జి చైతన్య, ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. అప్పలనాయుడు కార్యదర్శి పి జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# జనహృదయ నేత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి

## ఎంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

జనహృదయ నేత డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి అని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం కింద్ర గ్రామంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచులు బూసరి సత్యనారాయణ, మిరియాల గణిలక్ష్మి, సూరిబాబు మాష్టారులు వైయస్‌ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేని మహానేత వై.యస్.రాజశేఖర్‌రెడ్డి అని కింద్ర సర్పంచ్ సత్యనారాయణ తెలిపారు. వైయస్.ఆర్ ప్రవేశపెట్టి అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ఆయన తనయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని లాగరాయి సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి వెల్లడించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచులు బూసరి సత్యనారాయణ, మిరియాల గణిలక్ష్మి, సూరిబాబు మాష్టారు, సచివాలయ కన్వీనర్లు టి.అనంతలక్ష్మి, అనిమిరెడ్డి రాము, దుశ్చర్తి చిన్నబ్బాయి, వార్డుమెంబర్లు, గృహసారధులు, భారీగా మహిళలు పాల్గొన్నారు.

### వై.యస్,రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పథకాలు చిరస్మరణీయం : జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అనేక సంక్షేమ పథకాలు చిరస్మరణీమని రాజవొమ్మంగి మండల జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. శనివారం రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్, గాంధీబొమ్మసెంటర్ వద్ద ఉన్న వై.యస్.ఆర్ విగ్రహాలకు జెడ్‌పిటిసి జ్యోతి, వైస్ యంపిపి సప్పా సత్యచంద్రరాణి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, జుర్రా జాన్‌బాబు, చీడిపల్లి అప్పారావు పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైస్‌యంపిపి సప్పా సత్యచంద్రరాణి, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, చీడిపల్లి అప్పారావు, జుర్రా జాన్‌బాబు, నాగులపల్లి కుశరాజు, చీడిపల్లి శాంతకుమారి, బంటుపల్లి చంద్రరావు, కనిగిరి దుర్గాప్రసాద్, నానిశెట్టి శ్రీరామ్మూర్తి, మోర్త బుజ్జి, అచ్చారావు, అంకం రవి, కనిగిరి వీరబాబు, కనిగిరి అబ్బులు మహిళలు పాల్గొన్నారు. వంచంగి సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వంచంగి సర్పంచ్ కూంట్రు కాంతం, మారేడుబాక సర్పంచ్ తొంటా ఆదిరాజులు వై.యస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో వంచంగి ఉపసర్పంచ్ కొర్రాబు పద్మ, కన్వీనర్లు మంపా నరసింహ, కూంట్రు అర్జున్, గోము అక్కమ్మ, వార్డుమెంబర్లు జర్తా సావిత్రి, వేమా వెంకన్న, జర్తా రాజేశ్వరి, మిరియం కన్నబ్బాయి, బిత్తరి జయబాబు, చెదల రామకృష్ణ, బిత్తరి పెదజయబాబు, చవల జయబాబు, గోము ధర్మరాజు, కుడే గంగ, కూంట్రు పెద్దబ్బాయి, గోము ధర్మరాజు, కొప్పు రాజబాబు, డిఎ దబ్బారావు, జర్తా నాగేశ్వరరావు, పాత గొలుసుల రమేష్‌బాబు, వలంటీర్లు పాల్గొన్నారు. చెరుకుంపాలెంలో వైయస్ ఆర్ విగ్రహానికి సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు పూలమాలలను వేసారు. పార్టీశ్రేణులు, అభిమానులు నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో మడకం కమలాదేవి, అనుపోజు రాజా, మడకం శివరామకృష్ణ, నెల్లిపూడి ప్రసాద్, బర్రె వెంకటరమణ, నక్కా రాంబాబు, తంగెళ్ళ రాంబాబు, నెల్లిపూడి ఎర్రబ్బులు, పీలా నాగేశ్వరరావు, ఎల్లపు వెంకన్నబాబు, వార్డుమెంబర్లు, సచివాలయ కన్వీనర్లు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బైక్ అదుపు తప్పి వలంటీర్‌కు గాయాలు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లబ్బర్తి సచివాలయం పరిధిలో వలంటీరుగా పనిచేస్తున్న లబ్బర్తి గ్రామస్థుడయిన సీతారపు రమణబాబు(30) శనివారం ఏలేశ్వరం నుండి లబ్బర్తి ఇంటికి మోటార్ బైక్‌పై వస్తున్నారు. రాజవొమ్మంగి మండలం వైకుంఠపురం గ్రామ దుర్గాదేవి ఆలయం సమీపంలో బైక్ అదుపు తప్పి పడిపోవడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. అడ్డతీగల 108 వాహనం ద్వారా జెడ్డంగి పిహెచ్‌సికి పైలెట్ గిరిబాబు, ఇయంటి అశోక్‌కుమార్‌లు తరలించారు. జెడ్డంగి పిహెచ్‌సి డా.యామినిప్రియ వైద్యసేవలను అందించారు. పిహెచ్‌సి లో వైద్యసేవలను పొందుతున్నారు.

# వైఎస్‌ఆర్‌కు ఉత్తరాంధ్ర చర్చావేదిక ప్రతినిధులు

## మినుములూరు పర్పంచ్ లంకెల చిట్టమ్మ ఘన నివాళులు

పాడేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి పురష్కరించుకొని పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టమ్మ, ఎఎస్‌ఆర్ జిల్లా ఉత్తరాంధ్ర చర్చావేధిక కన్వీనర్ లంకెల విశ్వేశ్వరరావు, అనకాపల్లి జిల్లా ఉత్తరాంధ్ర చర్చావేధిక సభ్యులు అడపా నరసింహమూర్తి, ఉమ్మిడి గణేష్, భువనేశ్వర్, మల్లేష్ తదితరులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన ప్రాంతం సశ్యాశ్యామలంటా ఉండాలంటే మళ్లీ డాక్టర్ వైఎస్ఆర్ మళ్లీ పుట్టాలని ఆమె పేర్కొన్నారు.

# అన్నవరంలో పెళ్లి సందడి

## -నూతన వధువరులు భక్తులతో కళ కళలాడిన సత్యదేవుని ఆలయం



అన్నవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

కాకినాడ మండలం అన్నవరం శ్రీవీరవెంకటసత్యనారాయన స్వామి వారి సన్నిధి శనివారం సందర్భంగా నూతన వధూవరులతో భక్తులతో జనసంద్రంగా మారింది. శుక్రవారం పలు సుదూర ప్రాంతాలో శ్రీ సత్యదేవుని సన్నిధిలో పెళ్లిళ్ల జరగడంతో శనివారం తెల్లవారుజాము నుంచి నూతన వధూవరులు బంధుమిత్రులతో భక్తులతో వ్రత మండపాలు, దర్శనం క్యాలైన్లు కిక్కిరి సాయి అధికారులు రద్దీ దృష్ట్యా గమనించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగు సూచనలు సూచించారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సమూర్తులను సర్వంగా సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై ఆశీనునల గావించి తిరుచి వాహనంపై ఆశీసులు గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేద పండితులు, ఆలయ అర్చకులు, గంగాధర బట్ల శ్రీనివాస్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఆలయ ఏఈఓ పాలంకి జగ్గారావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సీతారామయ్య భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఆర్‌ఐ వైద్య కళాశాల డీన్‌గా పి వి సుధాకర్ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



డా. పి వి సుధాకర్ ఎన్‌ఆర్‌ఐ వైద్య కళాశాల డీన్ (అధిపతి) గా సెప్టెంబర్ 1వ తారీఖునుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఆగస్టు 2020 నుంచి ఆగస్టు 2029 వరకు ఈ కళాశాలకు ప్రిన్సిపల్ గా సేవలు అందించినటువంటి డా. రాధామాధవ్ త్రిపాఠి ని ఆయన అభ్యర్థన మేరకు వారిని రిలీవ్ చేయడం జరిగింది. డా. పి వి సుధాకర్ గతంలో ఆంధ్రా మెడికల్ కాలేజీలో ప్రిన్సిపల్‌గా విద్యార్థులకు బోధన సిబ్బందికి అమూల్యమైన కార్యనిర్వహణ సేవలను అందించారు. అదే విధంగా ఎడిషనల్ డైరెక్టర్ గా పని చేశారు. 2023ఫిబ్రవరిలో పదవీ విరమణ చేశారు. అదే విధంగా కన్సలెన్టగా ప్లాస్టిక్ సర్జన్ గా తన సేవలు అందించారు. ఈయనకు 22సంవతసరాల కార్యనిర్వాహక అనుభవం కలిగియున్నారు. అదే విధంగా ఆయన ఎన్నో జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ ను ప్రచురణ చేశారు. ఈయనకి ఉన్న వైద్య అనుభవం కార్యనిర్వాహక అనుభవం ఎన్‌ఆర్‌ఐ ఎమ్ఎస్ ఎదుగుదలకు దోహదపడుతుంది.

# సంగీతంతో గిటారిస్ట్ కన్నాజీకి స్వర నివాళి




జగదాంబ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ప్రఖ్యాత గిటారిస్ట్ కన్నాజీ స్మారకార్థంగా సుప్రీం ఆర్కెస్ట్రా ఇటేనేషనల్ లైవ్‌బ్రాండ్ అధినేత డా.సుప్రీం శేఖర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో నీ స్నేహం కోసం అనే శీర్షికన సినీ సంగీత విభారి నిర్వహించి కన్నాజీకి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'నీ స్నేహం కోసం' గీతాన్ని సుప్రీం శేఖర్ ఆలపిస్తుండగా కన్నాజీ కుటుంబ సభ్యులతోపాటు విచ్చేసిన పలువురు కన్నీటిపర్యంతమయ్యారు. వివిధ ఆరేస్ట్రాలకుచెందిన గాయకులుడేవిడ్, సుప్రీంశేఖర; నందిత, బిడ్ఆలీ, రాజేంద్రప్రసాద్, సునీత, శశిభూషణపాడినతెలుగు హిందీ చిత్రగీతాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో చెన్నాతిరుమలరావు, నేవల్ చిల్డ్రన్ స్కూల్ ప్రిన్సిపాల్ కెప్టెన్ సంజయ్‌కుమార్, సింహాచలం దేవస్థానం పాలక మండలి సభ్యుడు గంట్లశ్రీనుబాబు, సినీ నటుడు యాద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి దిక్సూచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి -కె కె రాజు

5వ పేజీ తరువాయి

అన్నారు. మంచి చేయాలన్న మనసుంటే ప్రజలకు ఎంత మేలు చేయవచ్చో ఆ కొద్ది కాలంలోనే చేసి చూపించారని అన్నారు. సమగ్రాభివృద్ధి వైపు రాష్ట్రాన్ని ఎలా పరగులెత్తించవచ్చో దేశానికే చాటి చెప్పారని అందుకే ఆ మహానేత భౌతికంగా దూరమై 14ఏళ్ళు దాటిపోయినా ఇప్పటికే ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు పి.సునీత కృష్ణారావు మాస్టర్ అమర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 37వ వార్డు మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం 37వ వార్డు కార్పొరేటర్ కార్యాలయం నందు వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు సీతంరాజు సుధాకర్ చేతుల మీదుగా పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. ముందుగా స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత సేవా కార్యక్రమాలలో వేసి నివాళులు అర్పించారు. తరువాత సేవా కార్యక్రమాలలో భాగంగా పేదలకు చీరలు పంపిణీ చేయడంతో పాటు రామ్నాథ్ హోటల్ నందులో నివాసం ఉంటున్న పొడుగు పెద్దబాబు కుటుంబానికి 2 నెలలకు రేషన్ సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార ్యక్రమాల్లో వార్డు ఇన్‌చార్జి ఆకుల ఏసు టూరిజం డైరెక్టర్ దేవివడ్ రాజు, సీనియర్ మత్స్యకార నాయకులు కాసారపు వాసు మహిళా నాయకురాలు వెంకటలక్ష్మి, కన్వీనర్ దైవ కుమార్, ఆనంద్ శేఖర్, రమణ, ఆర్పీలు లక్ష్మీవసుంధర పార్వతి రామచంద్ర, తిరుమలరావు, ఇతర వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలనలో స్థానిక సంస్థలు కీలకపాత్ర పోషించాలి

జగదాంబ,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాల్యవివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలనచేయాలంటే స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు కీలకపాత్ర పోషించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్ష కమిషన్ చైర్పర్సన్ కేశలి అప్పారావు, సభ్యులు గొండుసీతారాం తెలిపారు. శనివారం పిఎంపాలెం అవంతి కళ్యాణమండపంలో జివిఎంసి జోన్2 కమిషనర్ కనకమహాలక్ష్మి నేతృత్వంలో ఎపిసిఆర్పిసి కమిషన్‌మహావిశాఖ నగర పాలక సంస్థ స్త్రీ,శిశుసంక్షేమ శాఖ,జిల్లా బాలల సంరక్షణ విభాగాలు ఆధ్వర్యంలో వార్డు కార్పొరేటర్లు,వార్డు సచివాలయాల మహిళా సంరక్షణ, సంక్షేమ, విద్యా కార్యదర్శులతో బాల్య వివామాల నిలుపుదలలో ప్రజా ప్రతినిధులు, వార్డు సచివాలయాల కార్యదర్శుల పాత్రపై అవగాహన కార్యక్రమం జరిగింది. బాల్య వివాహాల నిలుపుదలలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సహకారం పేరిట రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూఅన్ని జిల్లాల్లో అధికారులు,అనధికారులు, ప్రజాప్రతినిధులుబాలలతో పనిచేస్తున్న ప్రభుత్వేతర సంస్థలు, సంఘాలతో అనేకకార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం బాల్యవివాహాలు నిర్మూలనకోసం జిఒ నెంబర్ 31 అమలులోకి వచ్చిందన్నారు. దీనిలో వార్డు మహిళా సంక్షేమ కార్యదర్శులకు కన్వీనర్ గా బాధ్యతలను అప్పగించడం జరిగిందని గుర్తుచేసారు.అన్ని జిల్లాల్లోని నియోజకవర్గాల పరిధిలోమహిళా పోలీస్ సిబ్బందితో బాల్య వివాహాల నిర్మూలనకోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అమలుచేయడం జరుగుతుందన్నారు. జివిఎంసి జోన్2 కమిషనర్ కనకమాలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షన కమిషన్ ఆదేశాలు జివిఎంసి కమిషనర్ సూచనలతో నగర వ్యాప్తంగా బాల్యవివాహాల నిర్మూలనకు ప్రచారాని ఉధృతం చేయనున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ అధికారిడి.వెంకటేశ్వరి ,రెవెన్యూఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి రవీంద్రబాబు,పిఎంపాలెం సబ్ఇన్స్పెక్టర్ తి.ఎస్.ప్రసాద్ఆనందపురం కెజిబివి స్కూల్‌చంద్రకల, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి ఎం.శ్రీదేవి, డిసిపిఒ.ఎంరమేష్, పిఒబి మమత, సూపర్‌వైజర్‌సరిత,రేఖ,వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## 10, 11 వార్డుల్లో వైఎస్ఆర్ 14వ వర్ధంతి



ఆరిలోవ, ఆగస్టు 2, ప్రభాతవార్త

ప్రజల మనసుల్లో చెరిగిపోని ముద్ర వేసుకున్న మహానేత.. దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక పదో వార్డు పరిధిలోగల ఆదర్శనగర్‌లో వార్డు ఇంచార్జు, మాజీ కార్పొరేటర్ జగ్గపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. 11వ వార్డులో ... పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి శ్రీను ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు.ఈ సందర్భంగా జగ్గపిల్ల అప్పలరాజు, గొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు విశేషమైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన రాజశేఖర్‌రెడ్డి అందరూ హృదయాల్లో దేవుడిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రెడ్డి కన్నబాబు, జగ్గపిల్ల సతీష్, బీజపు పైడిరాజు, చింతా శ్రీను, జనపన రజనీరెడ్డి పాల్గొన్నారు.

## సామూహిక హనుమాన్ చాలీసా సంకీర్తన

జగదాంబ,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



అప్పయ్యనగర్ శ్రీ భూసమేత విజయ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం దేవాదాయధర్మదాయశాఖ, శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్‌సంయుక్త ఆధ్వర్యంలో ఆలయ ఇఒ పిఎస్ఎన్ మూర్తి సహకారంతో ఆలయ సన్నిధానంలో లోకకళ్యాణార్థం శ్రీరామ నామంతో జత కలిపి హనుమాన్ చాలీసాను 108సార్లు సమామూహికంగా సంకీర్తనరూపంఒ పారాయణం చేసారు. ప్రముఖ సంకీర్తన సేవా సంస్థ శ్రీహరే రామ సంకీర్తన భక్త బృందం కార్యదర్శి ఎస్.సీతాపతిరావు వివిధ రంగాల్లో హనుమాన్‌చాలీసాను మధురంగా గానం చేసారు. వీరితోపాటు పాల్గొన్న భక్తులు గాత్ర సహకారం అందించారు. ఆధ్యాత్మికంగా నిర్వమించిన ఈ కార్యక్రమంలో శ్రీహరే రామ సంకీర్తన భక్త బృందం ఉపాధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్, ఆలయ అర్చకులు శ్రీవేంకటేశ్వర ఫౌండేషన్ ప్రతినిధులు బి.హరినాథ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆధ్యాత్మిక అనుభూతికి లోనైనారు. హనుమాన్‌చాలీసాతోపాటు శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

## మహానేత స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి



విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం 39వ వార్డు ఓల్డ్ పోస్ట్ఆఫీస్ ఏరియా కోటవీధి జంక్షన్ నందు దక్షిణ నియోజకవర్గం వైఎస్సార్సీపీ నాయకులు సీతంరాజు సుధాకర్ పేదలకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కె ఎల్లాజీ, ఎండి అదిల్, కె కిషోర్, అప్పారావు, బుజ్జి, చంద్రకళ, శివ, ప్రసాద్, సలీం ఆర్ సత్య ఇతర వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంక్షేమ వారధి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

జగదాంబ,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మాధవధార శ్రీముఖ పాఠశాలలో సింహాద్రి అప్పన్న ప్రచార సమైక ్య ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్‌రాజశేఖర్‌రెడ్డి 14 వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార ్యక్రమంలో పాల్గొన్న ఆచార్య పి.అర్జున్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజాహితాన్ని కోరుతూ సంక్షేమ పథకాల ద్వారా ప్రజల గుండెల్లో సంక్షేమ సారథిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలఅందించిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో శ్రీముఖ పాఠశాలఅధినేత దస్తగిరి, నసవల నారాయణస్వామి,రవి,రవికుమార్‌స్వామి, ప్రసన్నరెడ్డి, ప్రశాంత్,పాఠశాల విదా ్యర్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## మెలోడి హిప్ హాప్‌ల ప్రత్యేక సహకారంతో నాల్గవ ఒరిజినల్ పాట ఇమ్తిహాన్ విడుదల

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

వయాకామ్ 18 భాగస్వామ్యంతో రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ నీతి మోహన్ ఈపీఆర్ మధ్య మెలోడి హిప్ హాప్‌ల ప్రత్యేక సహకారంతో వారి నాల్గవ ఒరిజినల్ ఒరిజనల్ పాట ఇమ్తిహాన్‌ని విడుదల చేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లో విడుదల అవుతున్న నాల్గవ రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ ఒరిజనల్ మ్యూజిక్ ట్రాక్ వివిధ రాష్ట్రలలో తన ప్రత్యేకమైన ఆన్‌గ్రౌండ్ అనుభవాలతో ఆకట్టుకున్న రాయల్‌స్టాగ్ 4 ఒరిజనల్ మ్యూజిక్ వీడియోలు విడుదల చేసి తదుపరి దశలోకి అడుగుపెట్టింది రాప్ ఈపీఆర్ విడుదల అవుతున్న నాల్గవ ఒరిజినల్ మ్యూజిక్ ట్రాక్ ఈపీఆర్ మాట్లాడుతూ నేను రాయల్ స్టాడగ్ బూమ్ బాక్స్‌లో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది. గాయిని నీతి మోహన్ మాట్లాడుతూ ఒక కళాకారిణిగా రాయల్ స్టాగ్ బూమ్‌బాక్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌పై కొత్త సంగీతాన్ని సృష్టించడం చాలా అద్భుతంగా ఉంది. సీగ్రమ్ రాయల్‌స్టాగ్‌కి సంగీతం ఒక ముఖ్యమైన అభిరుచి పిల్లర్‌గా నేటి యువత అద్భుతమైన సంగీత రూపాలను అన్వేషించడం వైపవు మొగ్గు చూపుతుంది. ఇమ్తిహాన్‌లో నాల్గవ పాట యూట్యూబ్ సామాజిక ప్రధాన ఆడియో ఫాట్‌ఫారమ్‌లలో ప్రత్యేక ప్రసారం అవుతోంది.

## ఆరిలోవలో వైఎస్ఆర్‌కు ఘననివాళి

ఆరిలోవ, ఆగస్టు 2, ప్రభాతవార్త



దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆరిలోవలో పలు ప్రాంతాల్లో శనివారం ఘన నివాళులర్పించారు. 12వ వార్డులో స్థానిక 12వ వార్డు పరిధిలోగల పెదగదిలి జంక్షన్‌లో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. అనంతరం పేదలకు బియ్యం, పండ్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కన్నెటీ సుబ్బారెడ్డి, బాలరాజు, పాపారావు, అర్జున్ పాల్గొన్నారు. 13వ వార్డులో ... స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ ఆఖరి బస్టాండ్ వద్ద వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణహాజరై వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు ఘన నివాళ్ళుర్పించారు. అనంతరం బాలుర వసతి గృహంలో చిన్నారులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసి ఆయావర్గాల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు.



## విజయనగరం రైల్వేస్టేషన్, యార్డు తనిఖీ చేసిన డిఆర్ఎం సౌరభ్‌ప్రసాద్

జగదాంబ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



వాల్తేరు రైల్వే డివిజనల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్ శనివారం విజయనగరం రైల్వేస్టేషన్, యార్డుతో పాటు పలు విభాగాలను సందర్శించి తనిఖీలు చేపట్టారు.అంతేకాకుండా అక్కడ జరుగుతున్న భివృద్ధి పనులను పరిశీలించారు. దీంతోపాటు యార్డ్ ప్లానింగ్ రీలొకేషన్ ఆఫ్ పాయింట్స్,క్రాస్ఓవర్, సిగ్నల్, ఎలక్ట్రిక్ ఒహెచ్ఇ మాస్ట్స్ ద్వారా ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం జరగడానికి చేపట్టిన పనులను పరిశీలించారు.అనంతరం సౌరభ్‌ప్రసాద్ విజయనగరం స్టేషన్‌లో అమ్రిత్ భారత్ స్టేషన్ స్కీంలో అభివృద్ధి ఎంత వరకుసాధించామనేది అధికారులతో చర్చించారు.పార్శిల్ సర్వీస్‌లను మరింతగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.డిఆర్ఎంతో పాటు సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కోఆర్డినేషన్) ఎకె మహారానా, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (ఈస్ట్) ఎంవి రమణ ఇతర అధికారులతోపాటు విజయనగరం-పలాసా మౌళిక సదుపాయాలనుకూడా పరిశీలించారు.

## పేదవాడి గుండె చప్పుడు తెలుసుకున్న నాయకుడు రాజన్న

### భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ మధురవాడ పరిధిలో గల ప్రియంపాలెం బొరవానిపాలెం లో వైయస్సార్ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ మదురవాడ పరిధిలో గల ప్రియంపాలెం బొరవాని పాలెంలలో వైయస్సార్ వర్ధంతి కార్యక్రమాలు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఘనంగ నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి మన మధ్య భౌతికంగా లేపనప్పటికీ ప్రతీ పేదవాడి గుండె చప్పుడు లో ఇంకా సజీవంగా బ్రతికే ఉన్నారని, పేవారికి పాలనలో మంచి చేసే ఆలోచనలకు శ్రీకారం చుట్టిన గొప్ప నాయకుడు అని ఖరీదైన వైద్యం అందక ఎంతో మంది పేదలు మరణాలు చూసి ఆరోగ్య శ్రీ అనే పథకం పెట్టి పేదల పాలిట దేవుడైనారని ఫీజులు కట్టి ఉన్నత పదవులు చదువుకోలేక కుంగిపోయే పేద విద్యార్థు పట్ల ఫీజురియంబర్మెంట్ , రైతన్నలు వ్యవసాయం దండగ అని పంట పండించ లేక పండించిన పంటకు గిట్టుబాటు లేక ఆత్మహత్యలు చేసుకున్న రైతులు కు ఉచిత విద్యుత్ అందించి అనేక పథఖాలు పెట్టి వ్యవసాయ అనే దాన్ని పండుగల చేసుకునేలా చేసి ఏపీ ని హరితాంధ్రప్రదేశ్‌గా చేసి చిరునవ్వులు చిందించే లా చేసిన ఎకైక వ్యక్తి అని ఆయన పేదలుకోసం ఒక అడుగు వేస్తే రాజన్న రాజకీయ ప్రజా పాలనను వారసత్వం గా తీసుకుని మంచి చేయడానికి జగనన్న పది అడుగులు వేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు పాలన అందించి రాజన్న లేని లోటును తండ్రి ఆశయాలకు అనుగుణంగా చేస్తున్నారని రాజన్న కు మనం ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా నూతన పెన్షన్ లు తో పాటు మదురవాడ జోన్‌లో 500మందికి పైగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జోన్ కార్పొరేటరులు, వార్డు ఇంచార్జిలు, వార్డు ప్రెసిడెంట్‌లు, సచివాలయం కన్వీనర్‌లు, నాయకులు, ఆయా పదవుల్లో ఉన్నవారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## మరుపురాని మహానేత వైఎస్సార్

5వ పేజీ తరువాయి

మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఏపీలో బాధ్యతలు చేపట్టి ఆనాటి పెద ప్రజల కష్టాలు తీర్చేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహోన్నతవ్యక్తి రాజశేఖర్‌రెడ్డి అని తెలిపారు. రాజన్న రాజ్యంలో రైతన్నే రారాజని సాగునీటి పథకాలు ఎన్నో ప్రవేశపెట్టారని తెలిపారు. తదుపరి ఎంపీ ఎంవివి పేదల పెన్నిది అపర భగీరధుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన మన యందు భౌతికంగా లేనప్పటికీ పేద ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నారని తెలిపారు. రైతన్నల ఆకలి చావులకు చెల్లించి రైతుల కొరకు జలయజ్ఞం ప్రాజెక్టులు కొరకు ప్రాధాన్యత ఇచ్చారని ఆపద్బాంధుడు 108 పేదల బిడ్డల చదవులకు పెన్నిధి పరిశ్రమల స్థాపన, ఆరోగ్యశ్రీ, దివ్యాంగులకు వృద్ధులకు పింఛను తదితర ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ఆర్ సేవలు మరువలేనివని అర్హత ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను అందించిన మానవతామూర్తుని నిరుపేదలకు సరస్వతీ కటాక్షం కల్పించిన ఆయన లేని లోటు ఎప్పటికీ తీరేది కాదని తెలిపారు ఆనాడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వేదికపైనే ఉచిత విద్యుత్తు ఫైల్‌పై తొలి సంతకం చేసిన రైతు బాంధవుడని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఆయన తనయుడు సీఎం జగనన్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వర్ధంతిని పురస్కరించుకొని పలువురు పేద ప్రజలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పలువురు వైఎస్ఆర్‌సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27వ వార్డు దొండపర్తిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

### ముఖ్యఅతిధి చైర్మన్ జాన్‌వెస్లీ



జగదాంబ,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

స్థానిక 27వ వార్డు దొండపర్తి రామాలయంవీధిలో దివంత వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఎపి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.ఆయన 5 సంవత్సరాల మూడునెలల పాలనా కాలంతో ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా విరాజిల్లిందన్నారు. అందువల్ల ఆయన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసారన్నారు.మన సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన అభివృద్ధిపనులు, సంక్షేమ కార ్యక్రమాలు కొనసాగించడం మనందరికి గర్వకారణం అన్నారు. 2024సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహనరెడ్డిని మరల ముఖ్యమంత్రిగా గెలిపించాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మనాభంఅమ్మాజీ,జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు మమమ్మద్ షరీఫ్, వైసిపి నాయకులు అజయ్‌రెడ్డి, మధురెడ్డి,వినోద్‌రెడ్డి, నర్సింగరావు, శివశంకర్,పి.రాజా, గురుమూర్తిరెడ్డి, జయరాజు,కుమారి, మల్లీశ్వరి,వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత సీఎం డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

### -డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివి

### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ఎండాడ లా కాలేజీ రోడ్డులో శ్రీరామ్ పనోరమా హిల్స్ పక్కన నిర్మించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయంలో శనివారం పూజా కార్యక్రమం అనంతరం వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఓటమి ఎరగని నేతగా ఆరోగ్య శ్రీ పావలా వడ్డీ జలయజ్ఞం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రియంబరెస్మెంట్ వంటి ఆయన చేసిన సేవలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలన అందిచడంలో మరో ముందడుగు వేశారన్నారు. గత ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించిన పార్టీ రానున్న 2024 ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని మళ్లీ వైఎస్ జగన్మోహనర్రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లాపరిషత్ చైరమన్ సుభద్ర పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే పసుపులేటి బాలరాజు, తైనాల విజయ్‌కుమార్, తిప్పల గురుమూర్తిరెడ్డి చొక్కాకుల వెంకటరావు, ఐ.హెచ్ ఫారూకీ వెంపాడ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మనన్లు, కార్పొరేటర్స్, వార్డు ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన జీవించి ఉండే మహానేత వైఎస్ఆర్

### -పేదల పక్షపాతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

### -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు 92వ వార్డులో పద్మనాభనగర్‌లో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన జీవించి ఉండే వ్యక్తి వైఎస్ఆర్ అని ఆయన కొనియాడారు. వైఎస్ఆర్ పేదల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేశారని అభిప్రాయపడ్డారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పక్షపాతని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ పోర్టు అధారిటీ పరిధిలో 333.56 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభం

### నౌకాయానం రవాణా, ఆయుష్ శాఖామంత్రి శర్బానంద సోనోవాల్

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

కేంద్ర పోర్టులు నౌకాయాన రవాణా, ఆయుష్ శాఖా మంత్రి శర్బానంద సోనోవాల్ విశాఖ పోర్టు ఆధారిటీ పరిధిలో 333.56 కోట్ల రూపాయలు విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన ప్రాజెక్టుల వివరాలు వెల్లడించారు. 300'40'17' పరిధిలో 33.80 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ 11 ప్రాంతంలో నిర్మించిన కవర్డ్ స్టోరేజ్ యార్డ్‌ను మంత్రి ప్రారంభిస్తారు. స్టాక్ యార్డ్‌ల నుంచి ఉత్పత్తి అయ్యే కాలుష్యాన్ని నియంత్రించడం కోసం దీని ద్వారా 84000 టన్నుల ల్క్ , బ్యాగ్ డే కార్గో ను నిర్వహించే వీలు కలుగుతుంది. కస్ట్ నియంత్రణ ఏర్పాట్లు ఉన్నాయి. ఓఆర్ 1, ఓఆర్ 2, ఓఆర్ 3 బెర్త్‌ల పునరుద్ధరణ పనులకు శ్రీకారం ఇందుకోసం 167.66 కోట్ల రూపాయల పెట్టుబడి 14.5మీటర్ల డాఫ్ట్ వెస్సెల్స్ 85000 డిడబ్ల్యు వెసెల్స్ ను హ్యాండిల్ చేసే అవకాశం వీటిలో ఇప్పటికే ఓఆర్ 1 బెర్త్ ను ప్రారంభించారు ఒరార్ 1 బెర్త్ 243మీటర్ల పొడవు ఉంది. ఓఆర్1, ఓఆర్2, ఓఆర్ 3, మడరనైజేషన్ ప్రాజెక్టు 2024 అక్టోబర్ 31 నాటికి పూర్తి కానుంది. 20ఎకరాల్లో నిర్మించిన ప్రపంచ స్థాయి ట్రక్ పార్కింగ్ టెరిమనల్ ను 36.05 కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచారు. పోర్టుకు వచ్చే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు అవాంతరాలు లేని వాహనాల రవాణా కోసం దీనిని ఉపయోగించనున్నారు. ఈ టెర్మినల్ లో మొత్తం 666 వాహనాల పార్కింగ్ చేసుకునే సౌలభ్యం ఉంది 100బెడ్‌లతో కూడిన డార్మెంటరీ సౌకర్యం ఉంది భవనంలో మొత్తం9షాపులను ఏటిఎం వాహనాల విడిభాగాల విక్రయ కేంద్రం, ఇతర అవసరాల కోసం నిర్మించారు. 96.05కోట్ల రూపాయల వ్యయంతో విశాఖ అంతర్జాతీయ క్రూయూజ్ టెర్మినల్ ను నిరిమంచడం జరిగింది. కేంద్ర టూరిజం శాఖ ఇందుకోసం 38.50కోట్ల రూపాయలను కేటాయించింది. 2వేల మంది ప్యాసింజర్లను తీసుకువెళ్ళే సమార్థ్యం ఈ టెర్మినల్ సొంతం 9.1 మీటర్ల డాఫ్ట్ కలిగి ఉంది టెర్మినల్ పార్కింగ్ ప్రాంతంలో 7 బస్సులు 70 కార్లు, 40ద్విచక్ర వాహనాలను నిలుపుకునే పార్కింగ్ సౌకర్యం కలిగి ఉంది. భారత్ క్రూయూజ్ టూరిజంకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. 7.1 యూఎస్ బిలియన్ డాలర్ల మార్కెట్ ఈ రంగంలో ఉంది వచ్చే పదేళ్లలో ఇది 12.1 శాతం వృద్ధి చెందనుంది. ప్రపంచ వ్యాప్తంగా క్రూయిజ్ రంగంలో 1.17మిలియన్ ఉద్యోగాలు వివిధ విభాగాలలో ఉన్నాయి. భారత్ ఏపీ క్రూయిజ్ రంగలో ఉపాధి కల్పన పెరుగుదల ద్వారా లబ్ధిపొదనున్నాయి. ఏపీలో బీచ్‌లు, కొండలు గుహాలు వైల్డ్ లైఫ్, అడవులు గుళ్ళు వంటి విభిన్న రకాల పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. దేశీయ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. దేశీయమ పర్యాటక ప్రదేశాలు ఏపీ రాష్ట్రంలో 14శాతం పర్యాటకులను ఆకట్టుకుంటూ మూడో ప్లేస్ లో ఉంది అంతర్జాతీయ పర్యాటకులు సంఖ్య ఏటా పెరగనుంది దాంతో పాటు ఏపీలో పెరగనుంది. దాంతో పాటు ఏపీలో నూతన టూరిజం ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. విశాఖ పోర్టు ఏపీ టూరిజం విభాగం , కేంద్ర టూరిజం శాఖలతో కలిసి పని చేస్తోంది. విశాఖ అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్‌కు విశాఖ అంతర్జాతీయ ఎయిర్ పోర్టు అంతర్జాతీయ విమానాల రాకపోకల సౌకర్యం వుంది.

## వైభవ్ జ్యూయలర్స్ స్వర్ణకమలం వితరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మనోజ్ వైభవ్ జెమ్స్ జ్యూయలర్స్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక సేవలో భాగంగా కళలను, సంగీతమును ప్రోత్సహించుటలో వైభవ్ గత 18 సంవత్సరాలుగా విశాక మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీలో జరుగు నేషనల్ ఎమినెన్స్ అవార్డు ఫంక్షన్‌లో 2002 సంవత్సరాలు నుంచి భారతదేశంలో గల ప్రఖ్యాత సంగీత కళాకారులను స్వర్ణకమలంతో సత్కరించి వైభవ్ తమ వంతు సహకారం అందిస్తోంది. శనివారం విశాఖ మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీలో కళాభారతిలో జరిగిన నేషనల్ ఎమినెన్స్ అవార్డు ఫంక్షన్‌లో ప్రఖ్యాత వయోలిన్ విధ్యాంసులు పద్మ శ్రీ అన్నవరపు రామాస్వామికి వైభవ్ జ్యూయలర్స్ చైర్‌పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి మల్లికా మనోజ్ స్వర్ణకమలం ను బహూకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రత్యేక అతిధిగా డైరెక్టర్ జనరల్ నావల్ ప్రాజెక్ట్ విశాఖ జి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైభవ్ జ్యూయలర్స్ చైర్‌పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధీ మల్లికా మనోజ్ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడం మన బాధ్యతగా భావిస్తూ భవష్యత్తులో కూడా సాంస్కృతిక కళలను ప్రోత్సహించుటలో వైభవ్ సహకారం వుంటుందని తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన పోర్టు చైర్‌పర్సన్ డా. ఎం.అంగముత్తు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పోర్టు చైర్‌పర్సన్ డా. ఎం అంగముత్తు మర్యాదపూర్వకంగా కలిసిన తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కారా ్యలయంలో ముఖ్యమంత్రితో పోర్టు చైర్‌పర్సన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆక్టోబర్ 17నుంచి 19వ తేదీ వరకూ ఢిల్లీలో జరిగే గ్లోబల్ మారిటైం ఇండియా సమ్మిట్ 2023కు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రిని పోర్టు చైర్మన్ ఆహ్వానించారు. చైర్‌పర్సన్ ఆహ్వానానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. పోర్టు చైర్‌పర్సన్ వెంట కార్యదర్శి టి.వేణుగోపాల్ కూడా ఉన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ 3BHK EAST FACING FLAT in Madhavadhara, 1835Sqft @5,750/Sqft. 3rd floor available. No brokers. What's app #7093880338. Each floor 1 appartment only.

(Ro.No.24496)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.





# ఆరోగ్యానికి వాటర్ థెరపీ

**అందం.. నిండైన ఆరోగ్యం మన సొంతంకావాలంటే పోషకాహారంతోపాటు రోజుకి ఆరేడుగ్లాసుల నీటిని తాగాలని చెబుతున్నారు వైద్యనిపుణులు. ఆ నీటికి పలు రకాల పోషకాలను కలిపి తాగితే అందానికి సంబంధించి మరిన్ని ప్రయోజనాలు మన సొంతమవుతాయట**

**జీలకర్ర..** ఆరు గ్లాసు నీటికి రెండు చెంచాల జీలకర్ర వేసి పదినిమిషాలు మరిగించి చల్లార్చి తాగితే శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి, అధికబరువుకు దూరంగా ఉంచరుతుంది. చర్మాని ఆరోగ్యంగా మెరిసేలా మారుస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో కావాల్సి న ఐరన్‌ను అందిస్తుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను దూరం చేస్తుంది.

**పుదీనా...** లీటరు నీటిలో 15-20 పుదీనా ఆకులను వేసి రాత్రంతా నాననిచ్చి మరుసటి రోజు తాగితే చాలు ముఖంపై పిగ్మంటేషన్, నల్లని మచ్చలు కంటి చుట్టూ ఏర్పడే నల్లని వలయాలను దూరం చేస్తుంది. ముఖచర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అధిక బరువు సమస్యను దరిచేరనివ్వదు. చర్మం పనొడారంకుండా పరిరక్షిస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. ఆందోళన, ఒత్తిడి నుంచి దూరంగా ఉంచొచ్చు. జీర్ణశక్తిని పెంచుతుంది.

**అల్లం..** అయిదారు గ్లాసుల నీటిలో 10 గ్రాముల అల్లాన్ని మెత్తగా చేసి వేసి పావుగంట మరిగించి చల్లార్చి రోజంతా తాగాలి. దీనివల్ల జలుబు, దగ్గు, తలనొప్పి, నెలసరినొప్పి వంటివి దరిచేరవు. అధికబరువు సమస్యను రానివ్వదు. రక్తపోటును సమన్వయం చేయడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయులను పెరగకుండా చూస్తుంది.

**తేనె....** గోరువెచ్చని గ్లాసు నీటిలో రెండు చెంచాల ఆర్గానిక్ తేనె కలిపి తాగితే గొంతుకు సంబంధించిన అనారోగ్యాలు దరిచేరవు. పొత్తికడుపుతో కొవ్వును తగ్గిస్తుంది. ఎటువంటి ఇన్ఫెక్షన్లు రాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తేనెలోని ఫ్రీరాడికల్స్ వృద్ధాప్యఛాయలను త్వరగా దరిచేరనివ్వవు.

**సొంపు..** రెండు చెంచాల సోంపును కప్పు వేడినీటిలో పది నిమిషాలు నాననిచ్చ చల్లార్చి తాగాలి. నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం అందుతుంది. నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. అధిక రక్తపోటును నియంత్రిస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరిచి, రక్తాన్ని శుభ్రపరుస్తుంది. నేత్ర సమస్యలను దరిచేరనివ్వదు. ❑

# వేలమందిని విద్యావంతులను చేస్తూ..

**రాజ వంశంలో పుట్టిన తనకే చదువుకోవడం కష్టమైంది. మరి.. పేద పిల్లల సంగతేంటి? వాళ్ల కోసం ఓ బడి కట్టించాలన్న తపన పెళ్లైన తర్వాత నెరవేర్చుకున్నారామె. వినూత్న విద్యా విధానాలతో వేలమందిని విద్యావంతులు చేస్తున్న శైలజాకటోచ్ సూర్ఫి కథనమిది..**

హిమాచల్‌ప్రదేశ్‌లోని దలైలామా హోమ్‌గా పిలిచే ధర్మశాలలో.. కొండల మధ్య ఉంటుంది పాఠశాల. ఉదయం పూట బెల్ కొట్టేసరికి 300 మందికి పైగా పిల్లలు ప్రార్థనాహాలుకు బిలబిలమంటూ చేరుకుంటారు. ప్రశాంతమైన ఆ వాతావరణంలో, అత్యున్నత సౌకర్యాలతో ఉండే ఆ స్కూలు విద్యార్థులంతా సంపన్న కుటుంబాలకు చెందినవారు అనుకుంటే పొరపాటు. వారంతా పేద కుటుంబాలవారే. విద్య చేరువకాని ఆ చిన్నారులకు చదువుకొనే సౌకర్యాన్ని శైలజా కటోచ్ కల్పించారు. తను పుట్టి పెరిగిన సైలానాలో చదువుకోవడానికి ఒక స్కూల్ కూడా ఉండేది కాదు. మాలాంటి పిల్లలంతా హిమాచల్‌ప్రదేశ్‌లోని బోర్డింగ్ స్కూల్స్‌కు స్కూల్స్‌కు వెళ్లేవాళ్లం. అలా నా నాలుగోఏటనే అక్కడికి చదువుకోవడానికి వెళ్లిపోయా. ఉపాధ్యాయులు, నర్సులు, హెల్పర్స్ చాలామంది నన్ను పర్యవేక్షించేవారు. సెలవులకు ఇంటికొస్తే, షికార్లు, సొంత సినిమా థియేటర్‌లో సినిమాలు, రకరకాల రుచికరమైన పిండివంటలతో బాల్యమంతా అద్భుతంగా గడిచింది. నా అంత అదృష్టవంతురాలు మరెవరూ ఉండరనిపించేది. పేద పిల్లలను చూసేటప్పుడు వారెందుకలా ఉన్నారని పెద్దవాళ్లని అడిగితే సరైన సౌకర్యాల్లేక అని చెప్పేవారు. అప్పట్లో లేనివాళ్లకు అమ్మానాన్న సాయమందించేవారు. కానీ పిల్లలను చదివించుకునే స్తోమత ఆ పేదవాళ్లకు ఉండేది కాదు. ఎప్పటికైనా అటువంటివారికి ఉచిత విద్యను అందించాలని అనుకొనేదాన్న'ని గుర్తు తెచ్చుకుంటారీమె.

**ప్రోత్సాహంతో...** సిరిసంపదల్లో ఉన్నాకూడా.. శైలజాకటోచ్ తన కలను మర్చిపోలేదు. పేద పిల్లలకు స్కూల్ ఏర్పాటు చేయాలనే లక్ష్యం ఆమెను వెంటాడుతూనే ఉంది. అత్తారింట అడుగు పెట్టాక తన లక్ష్యాన్ని భర్తతో చెప్పారీమె. భర్త ఐశ్వర్య చంద్ర కటోచ్ ఆమె ఆశయానికి తోడుగా నిలిచారు. నా ఆలోచన మావారికీ నచ్చింది. తన ప్రోత్సాహంతో అంబికా ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి, 2000లో నర్సరీ నుంచి పదోతరగతి వరకు ఉండేలా 'హ్యాపీ అవర్స్' స్కూల్ ప్రారంభించా. స్థానిక పేద కుటుంబాల పిల్లల ప్రవేశానికి ప్రాముఖ్యతనిచ్చా. ఇక్కడ చాలామంది మొదటి తరం పిల్లలే ఎక్కువగా చేరారు. 350 మందికి ఇక్కడ అవకాశం ఉంది. లింగబేధం లేదు. సిసి కెమెరాల ఏర్పాటు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ వంటి సౌకర్యాలన్నీ ఉన్నాయి. మహిళా సాధికారత దిశగా ఇక్కడ 30మంది ఉపాధ్యాయినులున్నారు. ప్రతి ఒక్కరినీ నేనే ఎంపిక చేశా. అలాగే ప్రతి విద్యార్థినీ నా పిల్లల్లా చూస్తా. వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటా. క్రీడల్లోనూ ప్రోత్సహిస్తా. ఇంటర్ పోటీలు సహా డిబేట్స్, కాంటెస్ట్‌లు వంటివి హాజరుయ్యేలా చేస్తాం. విదేశీ వల్లంటీర్లను రప్పించి ఆంగ్ల భాష, తదితర పాఠ్యాంశాల్లో శిక్షణనిప్పిస్తాం. ఇక్కడి నుంచి వెళ్లిన వేలమంది ఉన్నత విద్యాభ్యాసం చేస్తుండటం గర్వంగా అనిపిస్తుందని చెబుతున్న ఈ మహారాణి దాతృత్వం అభినందనీయం కదూ... ❑







# ఇవి తింటేే బరువు తగ్గొచ్చు

**శరీరంలో క్యాలరీలు పెరగాలంటే ప్రత్యేకంగా ఆహారం తీసుకుంటాం. కొన్ని రకాల ఆహారంతో క్యాలరీలు తగ్గుతాయంటున్నా నిపుణులు. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్..**

**రెండు రకాలు..** క్యాలరీలు రెండు రకాలు. ఆహారం ద్వారా పెరిగే క్యాలరీల్లో మొదటి రకంలో పోషక గుణాలు తక్కువగా ఉండి బరువును మాత్రమే పెంచడానికి సహకరిస్తాయి. రెండో రకంలో పీచు, నీరు అత్యధికంగా ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం. శరీరానికి వచ్చే క్యాలరీల కన్నా జీర్ణమవడానికి ఎక్కువ ఖర్చు అవుతాయి. ఈ నెగెటివ్ క్యాలరీ ఫుడ్ మాత్రమే బరువు సమస్యను దూరంగా ఉంచుతుంది.

**ఆకుకూరలో..** సెలరీ ఆకు కూరలో పీచు ఎక్కువ. ఎ,సి విటమిన్లు, ఫోలేట్ పుష్కలం. జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి ఖర్చు అవుతుంది. తద్వారా శరీరం అతితక్కువ క్యాలరీలు పొందుతుంది. అలాగే బ్లూ, స్ట్రా, రాస్‌బెర్రీస్‌ను అరకప్పు తీసుకుంటే వీటిలోని తక్కువస్థాయి గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ), ప్రొటీన్లుక్యాలరీలను పెంచవు. వీటిలోనియాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కారకాలను దరిచేరనివ్వవు.

**కాయగూరలు..** పీచు, పొటాషియం, సి విటమిన్, లైకోపిన్ యాంటీ ఆక్సిడెంట్లు ఉండే టొమాటోతో బరువు తగ్గొచ్చు. క్యారట్‌లో పీచు అధికం, తక్కువ తీసుకున్నా కడుపు నిండినట్టుంది. ఎక్కువ ఆకలి వేయదు. బ్రకలీలోని క్యాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ కె.ఐరన్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్ రక్తహీనత రాకుండా కాపాడతాయి. మెదడును చురుకుగా ఉంచుతాయి. ముఖ్యంగా బరువు సమస్యను దూరం చేస్తుంది. కీరదోసలో నీటిశాతంతోపాటు విటమిన్లు, ఖనిజాలు, పీచు ఎక్కువ. ఇది జీర్ణమవడానికి అధిక శక్తి అవసరం.

**పండ్లు :** పుచ్చకాయలో నీటిశాతం ఎక్కువ ఎ, బి6, సి విటమిన్లు లైకోపిన్ ఉండా వ్యాధి నిరోదక శక్తిని పెంచుతాయి. హృద్రోగాలను దరి చేరనివ్వదు. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ❑

## చెలి చిట్కా

పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑


# పుట్టగొడుగుల రుచులు

**వర్షాకాలంలో దొరికే పుట్టగొడుగుల గురించి ఎంత చెప్పినా తక్కువే రుచితో నాన్ వెజ్‌క పోటినిస్తాయి. పోష్కఆల్లో సూపర్‌ఫుడ్ హోదాని సొంతం చేసుకున్నాయి. కొవ్వు, సోడియం ఉండని ఈ పుట్టగొడుగులతో పిల్లలు, పెద్దలకిష్టన వంటకాలు ఏం చేసుకోవచ్చు తెలుసుకుందాం..**

## చిల్లీ మష్రూమ్ ..

**కావాల్సినవి :** పుట్టగొడులులు 600గ్రా, మైదా 5 చెంచాలు, మొక్కజొన్నపిండి-ఐదు చెంచాలు, ఉప్పు-తగినంత, కారం-అరచెంచా, నూనె-తగినంత, ఉల్లిపాయలు-మూడు (పెద్దముక్కలు తరగాలి), క్యాప్సికమ్-రెండు మిరియాలపొడి-రెండు చెంచాలు, అల్లం వెల్లులు పేస్ట్ -మూడు చెంచాలు. సోయాసాస్-రెండు చెంచాలు, చిల్లీసాస్-రెండు చెంచాలు, టొమాటోసాస్- రెండు చెంచాలు, చిల్లీఫ్లేక్స్- పావుచెంచా, కార్న్‌ఫ్లోర్ స్లరీఒక కప్పునీళ్లలో, ఒక చెంచా మొక్కజొన్న పిండి కలుపుకొని సిద్ధం చేసు కోవలి. అల్లం వెల్లుల్లి పేస్ట్ మూడు చెంచాలు.

**తయారీ :** ముందుగాపుట్ట గొడుగులని పసుపు వేసి కడిగి, నిలువుగా తరిగి పెట్టుకోవాలి. ఒక పాత్రలో పుట్టగొడుగులు కూడా వేసుకుని బాగా కలిపి.. నూనెలో కరకరలాడేలా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో కొద్ది నూనె తీసుకొని అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి బాగా వేయించుకోవాలి. ఉల్లిపాయలు, క్యాప్సికమ్‌ముక్కలు కూడా వేయించుకుని ఆ తర్వాత మిరియాలపొడి, ఉప్పు, సోయాసాస్, చిల్లీసాస్, టొమాటోసాస్, కారం కూడా వేసి బాగా కలిపి అప్పుడు మొక్కజొన్న పిండి కలిపిన నీళ్లను వేసుకోవాలి. ఇందులో వేయించిన పుట్టఒడులు వేసుకుని రెండు నిమిషాలు కలిపితే చాలు చిల్లీ మష్రూమ్ సిద్ధం.






## మటర్ మష్రూమ్ సూకే

**కావాల్సినవి :** పచ్చి బఠాణిలు కప్పు, పుట్ట గొడుగులు-పావుకేజి, నెయ్యి-రెండు చెంచాలు, ఇంగువ-చిటికెడు, జీలకర్ర-పావుచెంచా, సన్నగా తరిగిన అల్లం-అరచెంచా, గరం మసాలా- రెండు చెంచాలు, ధనియాలపొడి రెండు చెంచాలు, ఉప్పు-రుచికి తగినంత చిల్లీఫ్లేక్స్- అరచెంచా, పసుపు-తగినంత, పెరుగు- అరకప్పు, పచ్చిమిర్చి నాలుగు, కొత్తిమీర తరుగు చెంచాన్నర.

**తయారీ :** పాన్‌లో నెయ్యివేడి చేసుకుని ఇందులో జీలకర్ర, ఇంగువ, అల్లం తరుగు వేసి వేయించుకోవాలి. మంట తగ్గించుకుని అందులో పెరుగువేసి గరిటెతో కలియ తిప్పుకోవాలి. పెరుగు నుంచి నెయ్యి వేరయ్యేంతవరకూ వేడిచేయాలి. అప్పుడు గరంమసాలా కొత్తిమీర, పసుపు ఉప్పు చిల్లీఫ్లేక్స్ వేసుకోవాలి. ఆ తర్వాత పచ్చిమిర్చి పిచ్చి బఠాణీలు, శుభ్రం చేసిన పుట్టగొడుగులు వేసి అన్నింటినీ బాగా ఉడకనిచ్చి దింపుకోవాలి. దొట్టెల్లోకి బాగుంటుంది.



## ఫ్రైడ్‌రైస్..

**కావాల్సినవి :** నూనె-చెంచాన్నర, వెల్లుల్లి రెబ్బలు-రెండు, ఉల్లికాడలు-రెండు (సన్నగా తరిగి పెట్టుకోవాలి), తరిగిన క్యాప్సికమ్ ముక్కలు-అరకప్పు, పుట్టగొడులు-కప్పు, పచ్చిమిర్చి-రెండు, సోయాసాస్-చెంచా, వెనిగర్-అరచెంచా, మిరియాలపొడి- పావుచెంచా, ఉప్పు-తగినంత, పొడిగా వార్చిన అన్నం-ఉప్పున్నర

**తయారీ :** ఒక పాన్‌లో కొద్దిగా నూనె వేసుకుని వేడెక్కాక వెల్లుల్లి పలుకులు వేసి మాడిపోకుండా వేయించుకోవాలి. ఇందులో పుట్టగొడుగులు, పచ్చిమిర్చి ముక్కలు, క్యాప్సికమ్ ముక్కలు వేసుకొని మరీ మెత్తగా కాకుండా వేయించుకోవాలి. ఆ తర్వాత సోయాసాస్, వెనిగర్ వేసి మరో నిమిషం పాటు వేడిచేసుకోవాలి. ఆ తర్వాత అన్నం, మిరియాలపడి, ఉప్పు, సన్నగా తరిగిన ఉల్లిపొరకని వేసి కలిపితే ఫ్రైడ్‌రైస్ సిద్ధం. పచ్చి బఠాణీలు, క్యారెట్ ముక్కలు వేసుకుంటే అదనంపు పోషకాలు అందుతాయి.

## కబాబ్ ..



**కావాల్సినవి :** పుట్టగొడుగులు-200 గ్రా, జీలకర్రపొడి-పావుచెంచా, పసుపు-కొద్దిగా, తందూరి మసాలా- పావుచెంచా, కారం-అరచెంచా, అల్లంవెల్లుల్లి పేస్ట్-అరచెంచా, నిమ్మరసం-చెంచా, ఉప్పు తగినంత, నూనె-అరచెంచా, నెయ్యి-చెంచా, పెరుగు-రెండు చెంచాలు సెనగపిండి-రెండు చెంచాలు, కచ్చాపచ్చాగా దంచిన పుదీనా పేస్ట్-చెంచా.

**తయారీ :** ఒక పాత్రలో పుట్టగొడుగులు, కారం, పసుపు, జీలకర్రపొడి, తందూరీమసాలా, అల్లంవెల్లుల్లి పేస్ట్. నిమ్మరసం, ఉప్పు, నూనె వేసి బాగా కలిపి అరగంటపాటు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడొక పాన్‌లో నెయ్యివేసి అది వేడెక్కాక అందులో సెనగపిండి వేసి ముదురు గోధుమ రంగు వచ్చేంతవరకూ దోరగా వేయించుకోవాలి. పక్కన పెట్టుకుని మష్రూమ్ మిశ్రమంలో పెరుగు, పుదీనా పేస్ట్ వేయించిన సెనగపిండి వేసి ఓ గంటపాటు వదిలేయాలి. తర్వాత వీటిని నూనెలో దోరగా వేయించుకుంటే రుచికరమైన పుట్టగొడుగుల కబాబ్స్ సిద్ధం.

## క్రిస్పీగా..

**కావాల్సినవి :** పుట్టగొడుగులు ।200గ్రా, వెల్లుల్లి రెబ్బలు-మూడు (సన్నగా పలుకుల్లా తరగాలి), బియ్యప్పిండి-కప్పు, కారం-చెంచాన్నర, మిరియాలపొడి- పావుచెంచా, కసూరిమేథీ-చెంచా, ఉప్పు-తగినంత, నూనె-తగినంత, బ్రెడ్‌క్రంబ్స్ పొడి-ముప్పావుకప్పు, బొంబాయిరవ్వ-రెండు చెంచాలు, మొక్కజొన్నపిండి-రెండు చెంచాలు.

**తయారీ :** బియ్యప్పిండిలో కారం, వెల్లుల్లి పలుకులు, ఉప్పు, మిరియాలపొడి, కసూరీమేథీ వేసి చిన్నగా కలిపి పుట్టగొడుగులని అందులో వేసుకోవాలి. మరో పళ్లెంలో బ్రెడ్‌క్రంబ్స్ పొడి, బొంబాయిరవ్వ, ఉప్పు, మొక్కజొన్న పిండిని కలుపుకోవాలి. ఇప్పుడు పిండిలోని పుట్టగొడుగులని తీసి బ్రెడ్‌క్రంబ్‌పొడిలో అద్దుకుని నూనెలో దోరగా వేయించుకొంటే పిల్లలకు ఎంతో ఇష్టమైన స్నాక్ రెడీ.



# విశ్వాసమే మన ఆనందం

అంతర్వాణి

'ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి.. దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి' (ఫిలిప్పీ 4:4,5,6). నిజంగా మనం యేసుక్రీస్తును విశ్వసిస్తే మనం నిత్యం ఆనందించగలం. అలాగని మనకు బాధలు, కష్టాలు లేవని కాదు. అనారోగ్యసమస్యలు రావని కాదు. కుటుంబ సమస్యలు వెంటాడవని కాదు. సమస్యలు ఏవైనా సరే నిజంగా మనం దేవుడిని హత్తుకుని జీవిస్తే, మన సంతోషాన్ని ఎవరూ దొంగలించలేరు. బాధలు, హింసలు, కష్టాలు ఏవైనా సరే వాటన్నిటి నుంచి విడిపించే దేవుడికే మనం మొఱ్ఱపెట్టుకుంటాం. అందుకే పౌలు చాలా స్పష్టంగా చెబుతున్నాడు. దేనిగూర్చి చింత పడవద్దని. నిజమే ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునేవరకు మనల్ని ఎన్నో సమస్యలు వెంటాడుతుంటాయి. తద్వారా మన మనసు కూడా చింత, దిగులుతో నిండి ఉంటుంది. ఇదే దిగులుతో మనం ఉండాల్సిన పని లేదు. సాధ్యమైతే మోకాళ్లపై ఉండి దేవుడికి విన్నవించుకోవడం అలవర్చుకోవాలి. అలా ఉండలేనివారు కూర్చొని అయినా ప్రార్థించవచ్చు. ఎందుకంటే ప్రతి విశ్వాసికి ప్రార్థనాజీవితం అనేది చాలా ముఖ్యం. ప్రార్థనే మనల్ని జీవింపచేస్తుంది. అదే మనల్ని ఈలోక మలినం నుంచి, చెడు నుంచి దూరం చేయడం మాత్రమే కాదు, అన్నింటిని ఓర్చుకోవడం, తగ్గించుకోవడం, విధేయతతో దేవుడిని వెంబడించడం నేర్పిస్తుంది. ప్రార్థన మనల్ని దీనత్వంలో జీవించేలా చేస్తుంది. నేడు 'గర్వం' అనేది అనేకులను విశ్వాసం నుంచి తొలగిపోయేలా చేస్తుంది. బైబిల్ వాక్యాలు బాగా తెలుసని, చక్కగా ప్రసంగించగలమని, ప్రార్థించగలమని, పాటలు చక్కగా పాడగలమని, సంగీత వాయిద్యాలను వినసొంపుగా వాయించగలమని ఇలా తమకున్న తలాంతుల(టాలెంట్స్)ను బట్టి గర్విస్తున్నారు. దేవుడిని ఘనపరచాల్సిన సమయంలో తమను తాము హెచ్చించుకుంటూ గర్విస్తున్నారు. సాతాను పన్నాగంలో చిక్కుకుని, దేవుడి కృపనుంచి తొలగిపోతున్నారు. తద్వారా అనేకుల్లో దేవుడిపై మొదట ఉన్న భక్తి, ప్రేమ చల్లారిపోతున్నది. అందుకే యేసుప్రభువే చెప్పాడు 'మొదటివారు కడపటివారుగాను, కడపటివారు మొదటివారుగా అవుతారొ'ని. మనం చాలా జాగ్రత్తగా విశ్వాసజీవితాన్ని కొనసాగించాలి. దేవుడిపై విశ్వాసం ఉంచినప్పుడే ఆయనలో సంతోషంగా జీవించగలం. సమస్యలు వచ్చినప్పుడు దేవుడిని ఆశ్రయించగలం. కాబట్టి నిత్యం గర్వపు భావాలు మనలో ప్రవేశించకుండా, దీనత్వంతో ప్రభువు పాదాలచెంత జీవించడం అలవర్చుకుందాం.



-పి.వాణిపుష్ప



# ఈ నూనెతో హాయిగా నిద్ర..

ఈ నూనెతో హాయిగా నిద్ర పడుతుంది... స్నానపు నీటిలో కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్‌ను కలపడం ద్వారా మరింతరిలాక్స్‌డ్‌గా, రిఫ్రెష్‌డ్‌గా ఉన్న అనుభూతిని పొందవచ్చు, లావెండర్ వాసన నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. రక్తపోటును తగ్గిస్తుంది. కండరాల నొప్పి నుంచి ఉపశ మనం కలిగించ డంతో పాటు మీ ఒత్తిడిని తగ్గించి మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది. అలాగే స్నానం చేసిన వెంటనే మీ చర్మానికి మాయిశ్చరైజర్ రాయండి. తద్వారా మీ జుట్టు, చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.



# నో ఫేవరేట్స్

## ఎవరికివారే పోటీ.. రోహిత్‌శర్మ

**పల్లెకేలే:** ఆసియాకప్‌లో ఒక్క పాకిస్థాన్‌తో మాత్రమే ఆడటంలేదని, ఇతర దేశాల జట్లు కూడా ఉన్నాయని ఎవరికి వారే ఆటతీరుపై ఫోకస్ పెడతారని కెప్టెన్ రోహిత్‌శర్మ పేర్కొన్నాడు. టోర్నీ కేవలం భారత్ పాక్ జట్లమధ్యనే కాదని గుర్తుచేసాడు. అలాగే టోర్నీలో ఆడే అన్ని జట్లు ముఖ్యమేనని వాటితోజరిగే అన్ని మ్యాచ్‌లపైనా తాము ఫోకస్ పెడతామన్నాడు. అలాగే ఈ టోర్నీలో ఫేవరేట్ ఎవరు అన్న ప్రశ్నపై స్పందించిన



రోహిత్ ట్రోఫీని ఎవరైనా గెలిచే ఛాన్స్ ఉందని, ఏదో ఒక జట్టును ఫేవరేట్ అని చెప్పలేమన్నాడు. ఆసియాకప్ కేవలం భారత్ పాక్‌జట్లమధ్యనే జరుగుతుందని చెప్పకూడదని, మిగతా టీమ్స్ కూడా పోటీల్లో ఉన్నాయని, గత ఏడాది శ్రీలంక ఈ ట్రోఫీ గెలిచిందని, వాళ్లు అద్భుతంగా ఆడారుకాబట్టే గెలిచారని, ఏ ఒక్క టీమ్‌ను పోటీలోలేదని చెప్పలేమన్నాడు. ఎవరైనా ఆసియాకప్ గెలవచ్చు. ఒక్కటీమ్‌పైనే కాకుండా పాల్గొంటున్న అన్ని టీమ్‌లపైనా మాట్లాడుకోవాలని పేర్కొన్నాడు. గత ఏడాది భారత్, పాకిస్థాన్‌లు రెండుసార్లు పోటీపడ్డాయి. గ్రూప్‌దశలో భారత్‌గెలిస్తే సూపర్‌ఫోర్‌దశలో పాకిస్థాన్ విజయం సాధించి టోర్నీ ఫైనల్‌చేరింది. ఫైనల్‌లో పాక్‌ను ఓడించి శ్రీలంక ట్రోఫీ గెలిచింది. ఈసారి పాక్ భోణీకొట్టినేపాల్‌ను ఓడించి ఫామ్‌లోకి వచ్చింది.



# పాక్ పేసర్ల ధాటికి గిల్ బెంబేలు

**కొలంబో:** అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ వైఫల్యాలు కొనసాగుతున్నాయి. చెత్తప్రదర్శనలతో అభిమానులకు విసుగు తెప్పిస్తున్న గిల్ పాక్‌తో జరిగే కీలక సమరంలో కూడా మరోసారి ఘోరంగా విఫలం అయ్యాడు. నెటిజన్లు ఇపుడు గిల్‌ను ఏకిపారేస్తున్నారు. జట్టునుంచి తప్పించాలని పెద్ద ఎత్తున డిమాండ్‌చేస్తున్నారు. గిల్‌కేవలం ఐపిఎల్‌కు మాత్రమే పనికొస్తాడని ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఆతనికి అంత సీన్‌లేదని చెపుతున్నారు. అన్ని ఫార్మాట్లలో గత 167 ఇన్నింగ్స్‌లో ఆతడు కేవలం రెండు అర్ధసెంచరీలుమాత్రమేచేసాడని, ఈమాత్రం దానికి ఆతడికి వరుసగా ఛాన్స్‌లు ఇవ్వడం ఎందుకని సెలక్టర్లనుప్రశ్నిస్తున్నారు. గిల్‌ను తప్పిస్తేనే తుదిజట్టు కూర్పు సెట్ అవుతుందని రోహిత్‌కు జతగా ఇషాన్‌కిషన్‌ను ఓపెనర్‌గా పంపించవచ్చని సూచనలు చేస్తున్నారు. పాక్ మ్యాచ్‌లో గిల్ బ్యాటింగ్ లోపాలు స్పష్టంగా బయటపడ్డాయని పాక్‌పేసర్లను ఎదుర్కొనలేక నానా తంటాలు పడ్డాడని ధ్వజమెత్తారు. నసీమ్‌షాను ఎదుర్కొనడం గిల్‌కు ఎంతో కష్టం అయిందని, 32 బంతులకు కేవలం పది పరుగులే చేసి హ్యారిస్ రవూఫ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. పాక్ పేసర్లు సంధించిన బంతులు ఎదుర్కొనలేక చేతులెత్తేసాడు.


# స్టేడియంలో కోహ్లీ రవూఫ్‌ల చిట్‌చాట్

**పల్లెకేలె(శ్రీలంక):** భారత్ పాకిస్థాన్ జట్లమధ్య జరిగే ఆసియాకప్ మ్యాచ్ స్టేడియం మొత్తం అభిమానులతో నిండిపోయింది. రెండుదేశాల ఫ్యాన్స్‌తో ఆసక్తిగా మారుతున్న తరుణంలో క్రికెట్ రెండుదేశాలమధ్య స్నేహభావం పెంపొందిస్తుందన్న సంకేతాలు ఇరుజట్లు సభ్యులు ప్రదర్శించడం గమనార్హం. ప్రాక్టీస్ సందర్భంగా విరాట్‌కోహ్లీ పాక్ బౌలర్ హ్యారిస్ రవూఫ్‌ను విష్‌చేసి ఆలింగనం చేసుకుని ఆప్యాయంగా మాట్లాడిన తీరే ఇందుకు అద్దంపడుతుంది. మ్యాచ్ జరగనున్న క్యాండీ స్టేడియంకు చేరుకుని ముమ్మరసాధన చేస్తున్న తరుణంలో స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ, పాక్‌పేసర్ హ్యారిస్ రవూఫ్ కలుసుకుని ఒకరినొకరు నవ్వుతూ పలకరించుకుని ముచ్చటించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. షహీన్‌షా ఆఫ్రిది, షాదాబ్‌ఖాన్ వంటి ప్లేయర్లను సైతం విరాట్‌కోహ్లీ పలకరించాడు. రోహిత్‌శర్మ, మహ్మద్‌సిరాజ్‌లుసైతం పాక్‌ప్లేయర్లతో సంభాషించారు. కోహ్లీ, రవూఫ్ అంటే గుర్తొచ్చేది గత ఏడాది టి20 వరల్డ్‌కప్. ఈమ్యాచ్‌లో కోహ్లీ రవూఫ్‌కు చుక్కలుచూపించాడు. చివరి ఎనిమిది బంతుల్లో భారత్‌కు 28 పరుగులు అవసరం అయితే రెచ్చిపోయిన కోహ్లీ 19వ ఓవర్ ఐదు, ఆరు బంతులను స్టాండ్స్‌లోకి పంపించి మ్యాచ్‌స్వరూపమే మార్చేసాడు. రవూఫ్‌తలమీదుగా కోహ్లీకొట్టిన సిక్స్ భారత్ ఫ్యాన్స్‌కు ఇప్పటికీ కదలాడుతూనే ఉంది.

# 'ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధిస్తాం'



**న్యూఢిల్లీ:** ఫిడేఛాంపియన్‌లో రన్నరప్‌గా నిలిచిన చెస్‌తేజం ప్రజ్ఞానంద ఆసియాక్రీడల్లో భారత జట్టు స్వర్ణ పతకం గెలుస్తుందని నమ్మకం వ్యక్తంచేసాడు. రన్నరనప్‌గా నిలిచినప్రజ్ఞానంద న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్రమోడీ, క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్‌లను కలిసిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఠాకూర్ తన నివాసంలో ప్రజ్ఞానందను సత్కరించారు. కొన్నినెలలుగా బాగా రాణిస్తున్నానని, ఇది నాకెంతో ఆత్మవిశ్వాసాన్ని అందిస్తున్నదని, ఆసియా క్రీడల్లో భారత జట్టు బంగారుపతకం గెలుస్తుందని ధీమా వ్యక్తంచేసాడు. చాలా చిన్నవయసులోనే ప్రజ్ఞానంద పరిణతి సాధించాడని, మానసికంగా ఎంతో ధృఢంగా ఉన్నాడని, చెస్‌బోర్డుపై మానసికంగా శారీరకంగా ఆతడు సిద్ధంగా ఉన్న తీరుప్రశంసనీయమని కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ అభినందించారు.



ఆట

## ఆఫ్రిది స్వింగ్‌బౌలింగ్‌కు

# రోహిత్, కోహ్లీ ఔట్!

**పల్లెకేలె:(శ్రీలంక):** పాకిస్థాన్ సెన్సేషన్ షాహీన్‌షా ఆఫ్రిది ధాటికి టీమిండియా మరోసారి బెంబేలెత్తిపోయింది. ఆసియాకప్‌లో భాగంగా పాక్‌తో జరుగుతున్న హై ఓల్టేజి మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ 11, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలు నాలుగు పరుగులకే వరు ఓవర్లలో పెవిలియన్‌చేరారు. ఇద్దరూ కూడా ఆఫ్రిది స్వింగ్ బౌలింగ్‌కు చేతులెత్తేసారు. తొలుత రోహిత్‌శర్మ షాహీన్‌షా ఇన్‌స్వింగర్‌కుక్లీన్ బౌల్డ్ కాగా కోహ్లీ ఔట్ స్వింగర్ ఆడబోయి బంతిని వికెట్లమీదకు ఆడుకున్నాడు. ఇద్దరూ మరోసారి తమ స్వింగ్ బౌలింగ్ బలహీనతలు బయటపెట్టుకున్నారు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో వర్షం రావడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. మ్యాచ్‌పునఃప్రారంభం తర్వాత మూడు బంతుల్లోనే రోహిత్ వికెట్ నష్టపోయాడు. షాహీన్‌షా తెలివిగా బౌలింగ్‌చేసి వికెట్ సాధించాడు. తొలిరెండు బంతులు ఔట్‌స్వింగర్‌గా వేసి మరుసటి బంతిని ఇన్‌స్వింగర్‌గా వేసి రోహిత్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. బిత్తరపోయిన రోహిత్ పెవిలియన్‌చేరాడు. వెంటనే క్రీజులోకి వచ్చిన విరాట్‌కెఓహ్లీ నసీమ్‌షా బౌలింగ్‌లో బౌండరీ బాది మంచి టచ్‌లోకి వచ్చాడు. కానీ మరో ఓవర్ ఆఫ్రిదీ వేసిన మూడో బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీని కోహ్లీ ఆఫ్‌సైడ్ ప్రయత్నించి ఇన్‌సాడ్ ఎడ్జ్‌తీసుకోవడంతో బంతి వికెట్లను తాకింది. దీంతో ఒక్కసారిగా కోహ్లీ నోరెళ్లబెట్టాడు. భారత్ ఫ్యాన్స్ ఎంతో నిరాశచెందారు. ఆతర్వాత క్రీజులోకి శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్‌గిల్‌లు ప్రవేశించారు.

# పాక్‌పేసర్లను చూసి భయపడొద్దు

## భారత్ బ్యాటర్లకు గంభీర్ సలహా

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ టీమ్‌లో ఉన్న పేసర్లనుచూసి టీమిండియా భయపడకూడదని టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ సూచించాడు. కొత్త బంతితో పాక్‌పేసర్లు వేసే స్వింగ్‌ను ఎదుర్కోవడం సులువేమీ కాదని వాళ్లను ఎదుర్కొన్న ప్రతి ఒక్కరూ చెపుతారని, అయితే ఇది అసాధ్యమేమీ కాదని మాజీ లెజెండ్ గంగూలీ కూడా అన్నాడు. ఆఫ్రిదీ మంచి బౌలరేకానీ ఆతడిని ఫేస్‌చేసే బ్యాటర్లు టీమిండియాలోఉన్నారని గంగూలీ అన్నాడు.



తాజాగా ఇలాంటి అభిప్రాయమే మాజీ దిగ్గజం గౌతమ్ గంభీర్‌కూడా చెప్పాడు. పాక్‌పేసర్లనుచూసి భారత ఓపెనర్లుభయపడకూడదని, డిఫెన్సివ్‌గా ఆడబితే లాభంకన్నా నష్టమే ఎక్కువని గంభీర్ అన్నాడు. పాక్ బౌలర్లపై ఇండియా బ్యాటర్లు ఎదురుదాడిచేయాలని, ఎలాగోలా కొత్తబంతి సమస్యను తప్పించుకోవాలనిచూడకూడదని అన్నాడు. ఆఫ్రిదీ, నసీమ్‌షా పరంగా రోహిత్ గిల్‌ల వైఖరి క్లియర్‌గా ఉండాలన్నాడు. వాళ్లపై ఎదురుదాడిచేయాలేకానీ వెనుకంజ వేయకూడదని, పరుగులుచేస్తేనే మంచి ఫామ్‌లో ఉంటామని, ఫుట్‌వర్క్ కూడా మరింత శక్తివంతంగాఉంటుందని గంభీర్ అన్నాడు. నసీంషా, ఆఫ్రిదీ ఇద్దరూ పొట్టి ఫార్మాట్‌లో భారత బ్యాటర్లను ఇబ్బందిపెడతారనడం గతమని ఇపుడు ఆడుతున్నది టి20లు కాదని, వన్డేలు చాలా డిఫరెంట్‌గా ఉంటాయని, వన్డేల్లో బ్యాటర్లకు కుదురుకునే వీలుంటుందని, రెండుమూడుఓవర్లపాటు జాగ్రత్తగా ఆడే వీలుంటుందని లూజ్ డెలివరీలను బాదే పొజిషన్‌కు చేరుకునే ఛాన్స్ ఉంటుందని గంభీర్ అన్నాడు.

# వాణిజ్యం

# బిలియనీర్ ఆర్నాల్డ్‌తో అంబానీ టైఅప్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచ రెండో కుబేరుడు గ్లోబల్ లగ్జరీ ఫ్యాషన్ హౌస్ లూయిస్ విట్టన్ సిఇఒ బెర్నార్డ్ ఆర్నాల్ట్, ఆసియా కుబేరుడు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీకి చెందిన లగ్జరీ మాల్‌లో ఒక స్టోర్‌ను లీజుకు తీసుకున్నారు. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లోని జియో వరల్డ్ ప్లాజాలో తన కొత్త స్టోర్‌ను అద్దెకు తీసుకున్నారు. మొత్తం 7,365 చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగు యూనిట్లకు గాను నెలకు చెల్లిస్తున్న అద్దె ఏకంగా 40.50 లక్షలుగా ఉంది. ఫ్రెంచ్ ఫ్యాషన్ దిగ్గజం లూయిస్ విట్టన్ ముంబై లోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో ముఖేష్ అంబానీకి చెందిన రిటైల్ స్థలాన్ని దీర్ఘకాలిక లీజుకు ఒప్పందం కుదుర్చుకుంది. అంతేకాకుండా ప్రపంచ లగ్జరీ బ్రాండ్ అతిపెద్ద షోరూంగా ఇది నిలవడం విశేషం. కంపెనీ తొమ్మిదిన్నర ఏళ్ల పాటు లీజుకు తీసుకుంది. ఇరు సంస్థలు ఆగస్టు 21న కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం లూయిస్ విట్టన్ ఇండియా రిటైల్ రిలయన్స్‌కు నెలకు రూ.40.5 లక్షలు, లేదా మొత్తం లేదా నికర రాబడి వాటాలో 6శాతం, ఏది ఎక్కువ అయితే అది చెల్లిస్తుంది. 36 నెలల తర్వాత అద్దె 15శాతం పెరుగుతుది. ఇందుకోసం కంపెనీ రూ.2.43 కోట్ల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించింది. కామన్ ఏరియాకు రూ.24.30 లక్షలు, ఫిట్ అవుట్‌లకు రూ.29.46 లక్షలు కూడా చెల్లించారు. కాగా 1854లో పారిస్‌లో లూయిస్ విట్టన్‌చే దీన్ని స్థాపించారు. ప్రస్తుతం ఆర్నాల్ట్ దీనికి చైర్మన్ అండ్ సిఇఒగా ఉన్నారు. 2003లో న్యూఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో ఇండియాలో తొలి దుకాణాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం బెంగళూరు, ఢిల్లీ, ముంబై సహా దేశవ్యాప్తంగా మూడు స్టోర్‌లను కలిగి ఉంది. బెర్నార్డ్ ఆర్నాల్ట్ అతని నికర విలువ 208 బిలియన్ డాలర్లు. ముఖేష్ అంబానీ 94 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆసియాలోనే అత్యంత సంపన్నుడు.



# రూ.1.23 లక్షల కోట్లకు పీ-నోట్స్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** పార్టిసిపేటరీనోట్స్ (పీ-నోట్స్) ద్వారా దేశీయ కేపిటల్ మార్కెట్లలోకి వచ్చే పెట్టుబడులు వరుసగా అయిదో నెలా పెరిగాయి. జులై ఆఖరు నాటికి రూ.1.23 లక్షల కోట్లకు చేరాయి. తద్వారా ఆరేళ్ల గరిష్ట స్థాయికి పెరి గాయి. 2017 డిసెంబర్ తర్వాత ఇదే అత్యధిక స్థాయి. అప్పట్లో పీ-నోట్స్ ద్వారా పెట్టుబడులు రూ.1.25 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి గణాంకాల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ డేటా ప్రకారం జూన్ ఆఖరి నాటికి పీ-నోట్స్ పెట్టుబడులు రూ.1,13,291 కోట్లుగా ఉండగా, జులై ఆఖరునాటికి రూ.1,22,805కోట్లకు చేరాయి. ఇందులో రూ.1.13లక్షల కోట్లు ఈక్విటీల్లో, రూ.9,531 కోట్ల మొత్తం డెట్ సాధనాల్లో, రూ.299 కోట్లు హైబ్రిడ్ సెక్యూరిటీస్‌లోనూ ఉన్నాయి. భారత్‌లో నేరుగా నమోదు చేసుకోకుండా ఇక్కడి స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయదల్చుకునే విదేశీ ఇన్వెస్టర్లకు పీ-నోట్స్ ఉపయోగపడతాయి. రిజిస్టర్ చేసుకున్న విదేశీపోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు (ఎఫ్‌పిఐ) వీటిని జారీ చేస్తాయి. సాధారణంగా ఎఫ్‌పిఐల పెట్టుబడుల ధోరణులకు అనుగుణంగా పీ-నోట్స్ వృద్ధి మారుతుంటుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారతీయ ఎకానమీ స్థిరంగా ఉండడమనేది పీ-నోట్స్ పెట్టుబడులు పెరుగుదలకు కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# క్రూడ్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్ తగ్గింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశీయంగా క్రూడాయిల్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను భారీగా తగ్గించింది. అలాగే డీజిల్, ఎటిఎఫ్ ఎగుమతులకు చెక్ పెట్టేలా లేవీని కూడా పెంచింది. ముడి చమురు అమ్మకంపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని టన్నుకు 6,700 రూపాయలకి తగ్గించినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సెప్టెంబరు 2 నుంచి అమల్లో ఉంటుందని తెలిపింది. క్రూడాయిల్ పెట్రోలియంపై సాడ్ టన్నుకు 7100 రూపాయల నుంచి 6700 రూపాయలకి తగ్గుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆగస్టు 14న జరిగిన సమీక్షలో ప్రభుత్వం దేశీయంగా ఉత్పత్తి చేసే ముడి చమురుపై టన్నుకు 7,100 రూపాయలుగా విండ్ ఫాల్ ట్యాక్స్ విధించింది. మరోవైపు డీజిల్ ఎగుమతిపై సుంకం లీటరుకు 5.50 రూపాయల నుంచి ఆరు రూపాయలకి పెంచింది. జెట్ ఇంధనం లేదా ఎటిఎఫ్‌పై సుంకం లీటరుకు 2 రూపాయల నుంచి 4 రూపాయలకి రెట్టింపు అవుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. పెట్రోలియం ఎగుమతులపై సుంకం ఏమీ ఉండదని మంత్రిత్వ శాఖ పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్‌పై దాడి తర్వాత ఉత్పత్తి కంపెనీలు భారీ లాభాల నేపథ్యంలో జులై 1, 2022 నుంచి స్థానికంగా ఉత్పత్తి చేయబడిన ముడి చమురు అమ్మకాలపై కేంద్రం మొదట విండ్‌ఫాల్ పన్నులను విధించింది. అంతే కాకుండా దేశీయ మార్కెట్‌కు బదులుగా, ప్రైవేట్ రిఫైనర్లు మెరుగైన అంతర్జాతీయ ధరల మధ్య విదేశాల్లో ఎక్కువగా విక్రయిస్తున్నందున పెట్రోల్, డీజిల్, జెట్ ఇంధనాల ఎగుమతులపై అదనపు సుంకం విధించిన విషయం విదితమే.



# ఆసియాలో నంబర్ 2 గా మళ్లీ అదానీ..

**ముంబై, సెప్టెంబరు 2:** అదానీ ఆసియాలో రెండోఅత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు. శుక్రవారం మార్కెట్లు ముగిసే నాటికి అదానీ గ్రూప్‌లోని చాలా కంపెనీల షేర్లు లాభాల బాటపడడంతో ఆవిరైన సంపద తిరిగి జోడించబడింది. దీంతో ఆయన సంపద 969 మిలియన్ డాలర్ల మేర పెరిగింది. దీంతో మరోసరి చైనీస్ బిలియనీర్ జాగ్ షన్షాన్‌ను అధిగమించి ఆసియాలో రెండవ ధనవంతుడిగా నిలిచారు. అలాగే ప్రపంచ సంపన్నుల జాబితాలో టాప్-21వ స్థానంలో కొనసాగుతున్నారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.27శాతం, అదానీ పోర్ట్ 0.86శాతం, అదానీ పవర్ 3.33 శాతం మేర మార్కెట్లో లాభపడ్డాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ కూడా రెండు శాతానికిపైగా పెరుగుదలతో ముగిసింది. అదానీ గ్రీన్ సొల్యూషన్ కూడా 1.56 శాతం, ఎసిసి, అంబుజా సిమెంట్స్, ఎన్‌డిటివి కూడా గ్రీన్‌లో ప్రయాణాన్ని ముగించాయి. అయితే అదానీపోర్ట్స్ మాత్రం రెడ్‌మార్క్‌లో ఉంది. షేర్లలో ఈ పెరుగుదల కారణంగా అదానీ సంపద 62.8 బిలియన్ డాలర్లు పెరిగింది. ఇంతకుముందు బిలియనీర్ గౌతమ్ అదానీ ఒక్క రోజులో ఎన్నో ఒడుదుడుకులను చవి చూశాయి. అదానీ గ్రూప్ తన సొంత షేర్లను రహస్యంగా కొనేగోలు చేయడం ద్వారా స్టాక్ ఎక్చేంజీలో మిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టినట్లు వచ్చిన ఆరోపణలు మార్కెట్లను కుదిపేశాయి. దీంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో కంపెనీల షేర్లు భారీ పతకాన్ని చవి చూశాయి. ప్రస్తుతం ప్రపంచ బిలియనీర్ల జాబితాలో ఎలాన్ మస్క్ 226 బిలియన్ డాలర్ల సంపదతో అగ్రస్థానంలో ఉండగా, బెర్నార్డ్ ఆర్నాల్ట్ రెండో స్థానంలో 183 బిలియన్ డాలర్లను కలిగి ఉన్నారు. అలాగే జెఫ్ బెజోస్ 162 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో, 134 బిలియన్ డాలర్ల సంపదతో లారీ ఎల్లిసన్ నాలుగో స్థానంలో నిలిచారు. ఇక బిల్‌గేట్స్ ఆస్తులు 129 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో ఉన్నారు. తర్వాతి స్థానాల్లో లారీ పేజ్, వారెన్ బఫెట్, సెర్గీ బ్రిన్, స్టీవ్ బాల్మెర్, మార్క్ జుకర్‌బర్గ్ కొనసాగుతున్నారు.




# ఎండి, సిఇఒ పదవికి ఉదయ్ కోటక్ రాజీనామా

**ముంబై, సెప్టెంబరు 2:** దేశంలోని టాప్ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటిగా ఉన్న కోటక్ మహీంద్రా బ్యాంకు సిఇఒ, ఎండి పదవికి ఉదయ్ కోటక్ రాజీనామా చేశారు. రాజీనామాకు సంబంధించిన వివరాలను బ్యాంకు సెప్టెంబరు 2న ఎక్చేంజీలకు ఒక కమ్యూనికేషన్‌లో తెలి పింది. అయితే కోటక్ బ్యాంకు నాన్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్‌గా కొనసాగుతారని పేర్కొంది. ప్రతిపాదిత వారసుడి కోసం బ్యాంకు ఆర్‌బిఐ ఆమోదం కోసం వేచి ఉంది. మధ్యంతర ఏర్పాటుగా జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ గుప్తా డిసెంబర్ 31 వరకు ఆర్‌బిఐ, బ్యాంకు సభ్యుల ఆమోదానికి లోబడి ఎండి అండ్ సిఇఒల బాధ్యతలను నిర్వహిస్తారని పేర్కొంది. వ్యవస్థాపకుడిగా తాను కోటక్ బ్రాండ్‌తో చాలా అనుబంధాన్ని కలిగి ఉన్నారని ఉదయ్ కోటక్ తెలిపారు. సంస్థకు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ముఖ్యమైన వాటాదారుగా సేవను కొనసాగిస్తానని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మా వద్ద అత్యుత్తమ నిర్వహణ బృందం ఉందని తెలిపారు. వ్యవస్థాపకులు వెళ్లిపోయినా కానీ సంస్థ శాశ్వతంగా ముందుకు కొనసాగుతుందని పేర్కొన్నారు. దేశంలో జెపి మోర్గాన్, గోల్డ్‌మన్ సాక్స్ వంటి సంస్థలు ప్రపంచంలో ఆధిపత్యాన్ని చెలాయించడం చూశామన్నారు. దేశంలో గొప్ప ఆర్థిక సంస్థను సృష్టించాలనే కలతోనే తాను 38 సంవత్సరాల క్రితం కోటక్ మహీంద్రాను ముంబైలోని ఫోర్ట్‌లో 300 చదరపు అడుగుల కార్యాలయంలో కేవలం ముగ్గురు ఉద్యోగులతో ప్రారంభించానని ఉదయ్ కోటక్ గుర్తు చేసుకున్నారు.



# జెట్ ఎయిర్‌వేస్ నరేష్ గోయల్ అరెస్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేశారు. 538 కోట్ల కెనరా బ్యాంకును మోసం చేసిన కేసులో ఆయన్ను అరెస్టు చేసినట్లు తెలుస్తుంది. దీనిపై ఆయన్ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. గోయల్‌ను విచారణ కోసం సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎన్ఎఫ్‌ఐఒ)కి తరలించారు. కేంద్ర దర్యాప్తు సంస్థ గతంలో ఇచ్చిన రెండు సమన్లను ఆయన మిస్సయ్యారు. ఈ యేడాది మేలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ కేసు నమోదైంది. జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ మోసం, నేరపూరిత కుట్ర, నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, నేరపూరిత దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని గత యేడాది నవంబర్ 11న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సిబిఐ ఎఫ్ఐఆర్ పేర్కొంది. కెనరా బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ పి.సంతోష్ సంతకం చేసిన ఫిర్యాదులో అనితా నరేష్ గోయల్, గౌరంగ్ ఆనంద శెట్టి, తెలియని పబ్లిక్ సర్వెంట్లు, ఇతరుల గురించి కూడా ప్రస్తావించారు. దీనివల్ల బ్యాంకుకు రూ.538.62 కోట్ల తప్పుడు నష్టం వాటిల్లింది. జెట్ ఎయిర్‌వేస్ సుమారు 25 సంవత్సరాల పాటు విమానయానం చేసిన తర్వాత ఏప్రిల్ 2019లో కార్యకలాపాలను మూసివేసింది. విమానయాన సంస్థ నిరంతర కార్యకలాపాల కోసం నిధులను రూపొందించడంలో విఫలమైంది. దీంతో ఆ సంస్థ భారీ నష్టాలను చవిచూసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.